తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

20-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 320, పేజీలు : 10+4 వెల : 6.50

ఆదివారం
గత వారంరోజులపై విహంగ వీక్షణం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

హెచ్-1బి వీసా రెన్యువల్ ఇక అమెరికాలోనే.. 5లో

చైనా భూకంపంలో 6 వేలుపైగా ఇళ్లు ధ్వంసం

# మార్పులపై నేతల్లో టెన్షన్



రాష్ట్రంలో వేడెక్కిన రాజకీయం

పలువురు ఎమ్మెల్యేలకు స్థానచలనం

పార్టీ శాసనసభ్యులు, మంత్రులతో విడివిడిగా చర్చలు జరుపుతున్న సీఎం జగన్

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తాజా రాజకీయం వేడెక్కుతుంది. అధికార పార్టీలో ఎంఎల్ఏల సీట్లు మార్పులు ఆ పార్టీ వర్గాల్లో టెన్షన్ వాతావరణం సృష్టిస్తోంది. విడుపులు,చేర్పులు,మార్పులు విషయంలో సీఎం జగన్ ఎలా స్పందిస్తారనే సందిగ్ధత ఆ పార్టీ వర్గాల్లో ఉంది.ఇప్పటికే 11 మంది ఎంఎల్ఎలకు సీఎం జగన్ స్థానచలనం కలిగించారు.వారిలో మంత్రులు సైతం ఉన్నారు. మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీ తమ అదృష్టాన్ని పరిక్షించుకునేందుకు సన్నద్ధమయ్యారు.ఈ క్రమంలో సీఎం జగన్ పలు అంశాలకు సంబంధించి పలు నియోజక వర్గాల ఎంఎల్ఏలను తన కార్యాలయానికి పిలిపించుకుని వరుస మంతనాలు సాగిస్తున్నారు. మంగళవారం కూడా ఆయన పలువురు ఎంఎల్ఏలు, ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో చర్చలు జరిపారు. రాజమండ్రి గ్రామీణం, పిఠాపురం, పత్తిపాడు, జగ్గంపేట, పి,గన్నవరం, రామచంద్రాపురం, నరసాపురం, పోలవరం, ఉండి, ఉంగుటూరు, విజయవాడవెస్ట్, విజయవాడ సెంట్రల్, తిరువూరు, అవనిగడ్డ, పెడన, దర్శి, పొన్నూరు, పెనుగొండ, రాయదుర్గం, కల్యాణదుర్గంతో పాటు మొత్తంగా 35 నుంచి 42మంది ఎంఎల్ఏలను సీఎం జగన్ కార్యాలయం నుంచి వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పిలుపులు అందాయంటున్నారు. నేటి సమాచారాన్ని అనుసరించి కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు,పెనుగొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే కిలారు రోశయ్యలకు సీఎం కార్యాలయం నుంచి పిలుపు వచ్చిందంటున్నారు.వీరితో పలు అంశాలపై సీఎం విడివిడిగా విస్తృతంగానే చర్చించారు. ఆయా నియోజవర్గాల నుంచి తమకు అందిన నివేదికలను ప్రస్తావించి, పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆదేశించారు. అవస ≫2



మంగళవారం న్యూఢిల్లీలో పార్లమెంటు ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న విపక్ష ఎంపిలు

## మరో 49 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు

పార్లమెంటు వద్ద విపక్ష ఎంపీల ఆందోళన 2లో

## అప్రమత్తంగా ఉండండి

కరోనా వ్యాప్తిపై అధికారులను హెచ్చరించిన సీఎం జగన్

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** కొవిడ్ కొత్త సబ్ వేరియంట్ అంశానికి సంబంధించి కేంద్ర హెచ్చరికలను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యశాఖాధికార యంత్రాంగానికి సూచించారు. ముందస్తుగా కొవిడ్ నియంత్రణ చర్యల విషయంలో అప్రమత్తమై అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయి నుంచి వైద్యసహాయక చర్యలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కోవిడ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్రం రాష్ట్రానికి హెచ్చరికలు జారీ చేసింది.ఆ మేరకు రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి సుదాన్ష్ పంత్ లేఖ రాసారు.కేరళలో వెలుగు చూసిన కొవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇప్పటికే ఈ వైరస్ ప్రభావంతో 10మందికిపైగా మరణించినట్లు గుర్తించారు.ఈ క్రమంలో ఈ కొత్తవేరియంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని కేంద్రం రాష్ట్రాలను హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ వేరియంట్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తగిన వైద్యసహాయక చర్యలు తీసుకోవాలని సీఎంఆదేశించారు.ఇందుకు సంబంధించి మంగళవారం మరో పర్యాయం వైద్య,ఆరోగ్యశాఖ అధికార యంత్రాంగానికి కీలకాదేశాలు చేసారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా మనం పీవర్స్ సర్వేను నిర్వహిస్తున్నామన్నాం, ≫2

## 17మంది ఐఏఎస్‌ల బదలీ, పోస్టింగ్‌లు

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 17మంది ఐఏఎస్‌లకు బదిలీలు, పోస్టింగ్‌లను ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారంరాత్రి ఉత్తర్వులు జారీచేసింది. వీరిలో 9మందిని బదిలీ చేసింది.8మంది కొత్తవారికి పోస్టింగ్‌లు ఇచ్చింది.శ్యాప్ ఎండీగా హెచ్‌ఎం ధ్యానచంద్రను నియమించారు,గ్రామవార్డు సచివాలయలశాఖ డైరెక్టర్‌గా టీఎస్‌చేతన్, అదనపు డైరెక్టర్‌గా గీతాంజలి శర్మ, బీసీ వేల్ఫేర్‌శాఖ డైరెక్టర్‌గా జె,శివశ్రీనివాస్, తిరుపతి జాయింట్ కలెక్టరుగా శుభం బన్సల్, సత్యసాయిజిల్లా జాయింట్ కలెక్టర్‌గా అభిషేక్ కుమార్, అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టరుగా కొల్లాబత్తుల కార్తిక్, ఎంఎస్‌ఎంఈ కార్పొరేషన్ సీఈవోగా ≫2

## ఇది రాష్ట్ర భవిష్యత్తు మార్చే ఆయుధం

నేడు భోగాపురంలో 'యువగళం' ముగింపు సభకు భారీ ఏర్పాట్లు

చంద్రబాబు, బాలకృష్ణ, పవన్‌లు రాక



భోగాపురంలో యువగళం ముగింపు సభ ఏర్పాట్ల దృశ్యం

**విశాఖపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** పుడమి పులకరించేలా .చరిత్ర కొత్త అధ్యాయం లిఃంచేలా యువగళం పాదయాత్ర ముగింపుసభ విజయవంతం చేయడానికి టీడీపీ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. బుధవారం విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో మధ్యాహ్నం 3గంటలకు ముగింపు సభ ప్రారంభంకానున్నది. పెద్దఎతున్న ఇరు పార్టీ శ్రేణులు హాజరుకానున్న నేపథ్యం ≫2



జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం




మంగళవారం న్యూఢిల్లీలో సమావేశమైన ఇండియా కూటమి నేతలు

# సీట్ల షేరింగ్‌పై 'కూటమి' కమిటీ

## ఎంపీల సస్పెన్షపై 22న దేశవ్యాప్త ఆందోళనకు 'ఇండియా' పిలుపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్షాల కూటమి 'ఇండియా' నేతలు మరోసారి భేటీ అయ్యారు. ఢిల్లీలోని అశోక హోటల్ ఈ సమావేశానికి వేదికైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, శరద్ పవార్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ, రాహుల్ గాంధీ, ఉద్ధవ్‌ఠాక్రే ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఎదుర్కొనే వ్యూహాలు, ఉమ్మడి ప్రచారం, పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వంటి అంశాలే ప్రధాన అజెండాగా ఈ సమావేశంలో చర్చించనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తుల కోసం చర్చలు జరిపేందుకు కాంగ్రెస్ పార్టీ ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. 22న దేశవ్యాప్త ఆందోళనకు ఇండియా కూటమి పిలుపునిచ్చింది. ఎంపిల సస్పెన్షన్‌కు నిరసగా కూటమి దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించింది. జాతీయ కూటమి కమిటీ పేరుతో ఏర్పాటు చేసిన ఈ కమిటీ కన్వీనర్‌గా పార్టీ సీనియర్ నేత ముకుల్ వాస్నిక్‌ను నియమించింది. రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌ల మాజీ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాత్, భూపేష్ బఘేల్, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, సీనియర్ నేత మోహన్ ప్రకాశ్‌లు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఇది తక్షణమే అమలులోకి వస్తుందని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తులు ఏర్పరచుకునే విషయమై అన్ని అంశాలను ఈ కమిటీ పరిశీలిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా మల్లికార్జునఖర్గే పేరును ఈ సమావేశంలో పశ్చిమబెంగాల్ సిఎం, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ప్రతిపాదించారు. పిఎం రేసులో తన పేరును తెరపైకి తతీసుకురావడం పట్ల ఖర్గే విముఖత వ్యక్తం చేస్తూ సున్నితంగా తిరస్కరించారని విపక్ష కూటమి వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికల ముందు ఇండియా కూటమి ప్రధాని అభ్యంర్థిపై ఎలాంటి నిర్ణయం తీసుకోదని, ఎన్నికల అనంతరమే ప్రధాని ఎవరనేది ఖరారు చేస్తారని మమతా సోమవారం వెల్లడించగా మరుసటి రోజే ఈ విషయంలో ఆమె యూటర్న్ తీసుకున్నారు. ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ నిర్వహిస్తున్న ఈ నాలుగవ సమావేశంలో లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల షేరింగ్ అంశమే ఈ సారి సమావేశంలో కీలక ఎజెండాగా ఉందది. పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘన వ్యవహారంలో హోం మంత్రతి అమిత్ షా ప్రకటన చేయాలనే డిమాండ్‌పై విపక్షాలకు, బిజెపికి మధ్య రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇండియా కూటమి సమావేశం జరుగుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, లోక్‌సభలో సీట్ల షేరింగ్ కోసం ఐదుగురు సభ్యులతో కూడిన నేషనల్ అలయెన్స్ కమిటీని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. సీట్ల సర్దుబాటు వ్యవహారంపై కూటమి భాగస్వాములతో కమిటీలోని నలుగురు సీనియర్ నేతలు సంప్రదింపులు జరుపుతారు. ఈ కమిటీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మోహన్ ప్రకాష్ సారథ్యం వహిస్తారు. ఆయన కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

కమిటీ సభ్యులుగా మాజీ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్, భూపేష్ బఘెల్, కేంద్ర మాజీ మంత్రులు సల్మాన్ ఖుర్షీద్, ముకుల్ వాస్నిక్ ఉంటారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేషనల్ అలయెన్స్ కమిటీని ఏర్పాటు చేశారని, తక్షణం ఇది అమల్లోకి వస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రకటించారు.

# మార్పులపై నేతల్లో టెన్షన్

>> రాన్ని బట్టి అభ్యర్థులను మారుస్తామని, కొందరిని నియోజకవర్గంనుంచి పోటీకి ఆదేశి స్తామని సీఎం జగన్ వారికి చెప్పినట్లు సమాచారం.ఎవ్వరికైనా పార్టీ టిక్కెట్లు రాకపోతే,వారిని పార్టీ దూరం పెట్టిందని భావించవద్దని,ఆ స్థాయిలో వారికి సముచిత హోదాతో కూడిన పదవులు,గుర్తింపు ఇస్తామని సీఎం జగన్ తెలిపినట్లు సమాచారం.ప్రస్తుతం సీఎం జగన్ మంతనాలు జరిపిన కృష్ణా,గుంటూరు.తూర్పుగోదావరి జిల్లాల ఎంఎల్ఏలో అయిదుగురి తిరిగి వచ్చే ఎన్నికల్లో అవకాశం లేదంటున్నారు.సీఎం జగన్ మంత్రులు జోగి రమేష్,ఉషాచరణ్‌శ్రీ చరణ్ తదితరులతో సీఎం జగన్ వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోని పరిస్థితిపై సమీక్షించారు.తమ,తమ నియోజకవర్గాలపైనే దృష్టి పెట్టి పనిచేయాలని ఆదేశించారు.తనకు విదేయంగా ఉంటే సరిపోదని, ప్రజలకు అందుబాటులోను ఉండాలని సీఎం జగన్ వారితో ముక్కుసూటిగా చెప్పినట్లు సమాచారం.ఇద్దరు మంత్రుల నియోజకవర్గాలో పార్టీ పటిష్టంగా ఉందని,మరింత మందిని పార్టీ దిశకు ఆకర్షించే దిశలో చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.మద్దాలి గిరి,తిప్పల నాగిరెడ్డి,టిజెఆర సుధాకర్‌బాబులకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు లభించే అవకాశం లేదని ఇప్పటికే అధికార పార్టీ స్పష్టం చేసింది.వారి,వారి నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌చార్జిలను నియమించి,వారికే టిక్కెట్లు కేటాయిస్తున్నామని తెలిపింది.సీఎం జగన్ అభ్యర్థులను మార్పు చేస్తున్న నియోజకవర్గాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు అధికంగా ఉన్న నియోజకవర్గాలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులను మార్పులు చేస్తున్నారు.ఆయా నియోజకవర్గాలో బీసీ అభ్యర్థులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చే దిశలో సీఎం జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారంటున్నారు.ఈ పర్యాయం పలువురు ఎంపీలను ఎంఎల్ఏలుగా రంగంలోకి దింపే అవకాశం ఉందంటున్నారు.అభ్యర్థుల మార్పులు,చేర్పులు లేని చోట సిట్టింగ్ ఎంఎల్ఏలు,ఇన్‌చార్జిలు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రచారాన్ని సాగించాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం.ఆ నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను బలీష్టం చేసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.



మంగళవారం భోగాపురం వద్ద యువగళం ముగింపు సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న టిడిపి నేతలు

# ఇది రాష్ట్ర భవిష్యత్తు మార్చే ఆయుధం

>>లో 110 ఎకరాల విశాల ప్రాంగణంలో సభ ఏర్పాటు చేశారు. 8 అడుగుల ఎత్తు , 200 అడుగుల పొడువు, 100 అడుగల వెడల్పుతో వేదిక సిద్ధంచేశారు. వేదికపై 600 మంది ఆసీనులయే విధంగా ఏర్పాట్లు చేశారు. అయిదు కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించిన యువగళం. అరాచకపాలనపై సమరశంఖం పూరించిన యువగళం జైత్రయాత్ర. 226 రోజుల్లో 3132 కిలోమీటర్లు యువగళం పాదయాత్ర సాగిన విషయం పాఠకులకు తెలిసిందే.సోమవారం సాయంత్రంతో గాజువాక ,అగనంపూడి వద్ద యువగళం పాదయాత్ర పైలాన్ ఆవిష్కరించి ,పాదయాత్ర ముగిసింది. ఈ సందర్భంగా భారీఎత్తున యువగళం -నవశకం పేరుతో భారీ స్థాయిలో టీడీపీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఆరులక్షల మంది ప్రజలు, అభిమాన్లు, కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుతోపాటు సినీనటులు , ఎమెమ్మెల్యే బాలకృష్ణ, జనసేన అధినేత ,సినీనటుడు పవన్ కల్యాణ్‌లు హాజరవు తున్నారు.యువగళం -నవశకం బహిరంగసభ రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పనున్నాయని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇదీ ఇలా ఉండగా, ఈ సభకు రాష్ట్ర నలుమూలాల నుంచి అభిమాన్లు, కార్యకర్తలు, అభిమాన్లు హాజరుకావడానికి టీడీపీ సన్నాహాలు చేసింది.అయితే ప్రభుత్వం జనం రాకుండా చేసేందుకు పలు అడ్డంకులు సృష్టిం చిందని టీడీపీ ఆరోపించింది. రాష్ట్ర నలుమూ లలు నుంచి ప్రజలు , కార్యకర్తలు అందుబా టులో ఉన్న వాహనాలతో సభా ప్రాంగణానికి చేరుకునే విధంగా టీడీపీ చర్యలు చేపట్టింది. టీడీపీ ఐదు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. చంద్రబాబు, లోకేష్ , పవన్ కళ్యాణ్ ఒకే వేదికపై మాట్లాడటం ఇదే మొదటిసారి.ఈ సభ వీక్షించేందుకు కుర్చీలు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూల నుంచి సభకు వచ్చే ప్రజలు తరలించడానికి విశాఖ, విజయనగరం రైల్వే స్టేషన్ల వద్ద ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సుమారు మూడున్నర లక్షల మంది జనాలను, కార్యకర్తలను తరలించడానికి టీడీపీ ఏర్పాట్లు చేసింది. విశాఖ-విజయనగరం మధ్య కట్టిన కటౌట్లు, జెండాలతో ఆ ప్రాంతమంతా పసుపు జాతరను తలపిస్తోంది.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:19/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 126845
2nd Prize Rs.7000/- 04872
3rd Prize Rs.3500/-
13836 20385 28792 56292 56498
71423 83856 87543 89372 99698
4th Prize Rs.200/-
0906 1291 2147 2285 3319 4188 5096
6008 6300 9927
5th Prize Rs.100/-
1282 1883 2110 2601 6019 6602 8575
9028 9475 9477
6th Prize Rs.50/-
0022 1352 2590 4731 6585 7736 8890
0048 1491 2605 4909 6599 7794 8960
0172 1560 2927 5046 6672 7809 9066
0178 1574 3364 5188 6716 7886 9174
0266 1702 3478 5415 6740 7892 9327
0360 1842 3672 5511 6876 8210 9361
0473 1897 3843 5538 6907 8320 9421
0746 1946 3885 5587 6941 8408 9437
0794 1970 3891 5859 7005 8443 9518
0848 2031 4037 5968 7093 8586 9841
0948 2340 4146 6031 7214 8604
1203 2387 4239 6067 7230 8729
1220 2399 4307 6210 7231 8738
1233 2412 4339 6405 7301 8801
1236 2568 4547 6459 7321 8804

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 417284
2nd Prize Rs.7000/- 61924
3rd Prize Rs.3500/-
00842 09850 19908 38953 43529
47179 49662 79701 82744 99051
4th Prize Rs.200/-
0383 0704 3313 4696 5992 6328 7994
8114 8804 9638
5th Prize Rs.100/-
1073 2303 3421 3553 3802 4394 4856
7090 8309 9191
6th Prize Rs.50/-
0022 1348 2733 4398 6219 8085 9219
0025 1480 2734 4646 6240 8252 9534
0176 1581 2956 4759 6424 8323 9573
0219 1653 3188 4776 6735 8415 9664
0264 1712 3559 4920 6743 8486 9678
0354 1813 3586 4990 6746 8489 9688
0359 1903 3640 5002 6897 8552 9730
0361 2063 3645 5042 7005 8611 9780
0447 2064 3820 5242 7219 8708 9786
0490 2105 4038 5266 7332 8777 9960
0647 2213 4156 5497 7384 9003
0738 2384 4159 5823 7689 9062
0823 2528 4167 5951 7914 9108
1035 2538 4179 6116 7924 9143
1209 2708 4350 6206 7969 9171

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:19/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 174949
2nd Prize Rs.7000/- 94206
3rd Prize Rs.3500/-
03804 12146 38750 44113 57800
60773 64700 68915 83116 85602
4th Prize Rs.200/-
0708 1882 2421 2860 3664 5226 5571
6744 7565 9246
5th Prize Rs.100/-
0543 1993 2079 3654 5125 5172 7901
7932 8852 8901
6th Prize Rs.50/-
0011 1577 3214 4028 5706 7017 8550
0054 1623 3249 4155 5732 7047 8621
0422 1799 3261 4245 5942 7125 8988
0503 1948 3264 4311 5981 7137 9015
0587 2036 3306 4364 6103 7251 9080
0630 2296 3352 4551 6309 7307 9230
0646 2304 3476 4578 6415 7342 9308
0705 2360 3504 4741 6483 7430 9506
0706 2538 3584 4807 6487 7528 9707
0809 2595 3691 4827 6580 7594 9821
0930 2647 3710 4835 6582 7660
0952 2664 3740 5132 6692 7665
0994 3020 3887 5210 6747 8145
1339 3082 3923 5427 6759 8273
1529 3126 3942 5474 6818 8289

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 739303
2nd Prize Rs.7000/- 26719
3rd Prize Rs.3500/-
14126 26735 27714 38649 39666
47533 63727 70432 78308 91027
4th Prize Rs.200/-
1659 2355 4706 5594 5596 7655 7662
8652 8928 9243
5th Prize Rs.100/-
0418 0496 1889 2834 5147 5879 7217
8409 8476 8911
6th Prize Rs.50/-
0099 1342 3159 5514 6931 8142 9480
0114 1495 3277 5604 6953 8170 9504
0158 1674 3534 5770 7144 8179 9595
0495 1679 3711 5847 7317 8486 9607
0522 1864 4277 5891 7333 8765 9689
0586 2087 4417 5911 7504 8822 9762
0654 2103 4433 5976 7526 8887 9811
0748 2264 4531 6240 7597 8969 9823
0759 2354 4546 6470 7608 9103 9881
0823 2615 4673 6539 7623 9141 9939
0871 2619 4701 6576 7737 9296
1120 2650 5074 6602 7786 9319
1149 2705 5301 6619 7815 9385
1175 2910 5379 6733 8015 9407
1295 3104 5511 6859 8054 9425

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:19/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 252115
2nd Prize Rs.7000/- 61458
3rd Prize Rs.3500/-
00175 29104 30715 40546 50467
55977 66274 77920 80822 94476
4th Prize Rs.200/-
0037 1586 2013 3689 4392 5928 8637
8940 9942 9989
5th Prize Rs.100/-
1031 1951 2010 5803 6990 7441 8054
8176 8555 8933
6th Prize Rs.50/-
0056 1670 2800 4472 5893 7374 9010
0087 1751 3162 4500 5980 7451 9080
0095 1855 3301 4529 6020 7478 9109
0247 2017 3611 4734 6308 7498 9213
0356 2024 3645 4910 6353 7730 9235
0436 2077 3665 5094 6497 7811 9462
0588 2171 3680 5097 6549 8225 9540
0606 2179 3747 5104 6655 8303 9794
0824 2211 4031 5309 6659 8315 9828
0915 2316 4034 5345 6667 8459 9935
1075 2361 4129 5363 6918 8504
1109 2408 4251 5367 6921 8550
1163 2561 4277 5779 6954 8707
1227 2718 4301 5824 7121 8743
1274 2784 4368 5839 7308 8852

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 386891
2nd Prize Rs.7000/- 13003
3rd Prize Rs.3500/-
32845 56415 58096 74922 78214
82569 87627 88388 88755 90322
4th Prize Rs.200/-
0090 1679 1888 2388 3435 4794 5469
5644 6055 7047
5th Prize Rs.100/-
1491 1944 1960 3404 3483 5208 6442
7762 8042 8997
6th Prize Rs.50/-
0037 1167 2580 3782 6181 8229 9377
0114 1260 2660 4272 6393 8242 9484
0243 1419 2716 4314 6453 8298 9505
0255 1426 2906 4604 6589 8392 9513
0333 1477 2917 4891 6606 8448 9520
0377 1547 2970 5053 6724 8520 9726
0458 1749 3006 5178 6846 8650 9762
0495 1759 3019 5231 6871 8677 9803
0550 1822 3047 5289 7044 8737 9834
0696 1851 3122 5414 7108 8764 9892
0699 2263 3371 5588 7151 8850
0945 2342 3497 5605 7550 8923
1023 2437 3535 5706 7759 9115
1047 2444 3657 5740 7761 9204
1103 2556 3686 6166 7832 9298

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:19/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 292174
2nd Prize Rs.7000/- 80311
3rd Prize Rs.3500/-
05844 10001 21186 50572 54963
66355 66707 67303 77590 91598
4th Prize Rs.200/-
0352 0827 1306 2971 3853 4872 4917
5159 6508 6546
5th Prize Rs.100/-
1291 1663 1855 2846 3612 4314 5418
7158 7173 8455
6th Prize Rs.50/-
0189 2448 4173 5730 7187 8342 9517
0531 2458 4184 5750 7269 8357 9536
0752 2567 4346 5833 7294 8454 9623
0847 2810 4365 5960 7335 8524 9639
0939 2998 4433 6135 7357 8525 9670
0967 3055 4442 6419 7403 8580 9690
1073 3126 4510 6428 7551 8723 9693
1150 3165 4685 6544 7610 8829 9697
1382 3505 4712 6566 7840 8856 9915
1617 3618 4974 6625 7946 8870 9916
2022 3633 5219 6854 7988 8874
2164 3636 5355 6872 8015 8984
2233 4003 5413 6882 8025 9004
2309 4113 5628 7096 8204 9071
2360 4149 5700 7144 8279 9117

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 697492
2nd Prize Rs.7000/- 57359
3rd Prize Rs.3500/-
00434 14491 38730 38765 40880
55409 62733 73889 78839 87253
4th Prize Rs.200/-
0999 1946 4399 5102 6116 7347 7844
8498 8801 9507
5th Prize Rs.100/-
1637 3222 3986 6903 7227 8067 8311
8714 9652 9721
6th Prize Rs.50/-
0151 1304 2933 4089 5245 6746 9189
0260 1459 3014 4105 5304 7162 9413
0323 1554 3068 4391 5368 7175 9471
0396 1557 3088 4442 5406 7369 9500
0450 1797 3097 4489 5410 7402 9551
0551 1853 3276 4503 5473 7496 9587
0557 2027 3283 4816 5632 7650 9631
0615 2154 3330 5004 5777 7767 9837
0756 2178 3451 5019 5876 8264 9913
0774 2272 3489 5021 5883 8365 9944
1040 2318 3510 5039 6122 8485
1079 2632 3562 5040 6131 8657
1163 2641 3765 5135 6153 8918
1217 2687 3805 5197 6230 9099
1247 2832 3981 5232 6422 9166

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:19/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 425146
2nd Prize Rs.7000/- 36764
3rd Prize Rs.3500/-
07594 09389 11565 19441 32550
53741 58082 58379 61526 70421
4th Prize Rs.200/-
0597 0824 1086 3040 4626 6023 6078
7516 8430 9417
5th Prize Rs.100/-
0634 2395 2434 3434 4847 5534 6612
8288 8712 9031
6th Prize Rs.50/-
0001 1551 2826 4095 5777 7076 8793
0094 1612 2934 4135 5906 7081 8864
0203 1660 3042 4136 5943 7216 8985
0265 1715 3156 4229 5948 7269 9087
0343 1817 3206 4247 6019 7331 9563
0613 1853 3227 4366 6028 7420 9624
0620 1972 3315 4445 6121 7457 9684
0767 1974 3461 4600 6151 8012 9918
0860 2119 3464 4978 6726 8092 9950
0984 2125 3644 5058 6785 8127 9967
1059 2211 3713 5085 6836 8191
1190 2230 3860 5098 6895 8319
1200 2478 3975 5246 6905 8343
1239 2672 3990 5402 7039 8511
1248 2759 4027 5737 7052 8623

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 534241
2nd Prize Rs.7000/- 53347
3rd Prize Rs.3500/-
11149 35436 38921 55717 57569
67750 88438 90891 92953 97332
4th Prize Rs.200/-
1123 2268 2470 2573 3594 5938 6157
6395 7292 8076
5th Prize Rs.100/-
0390 1216 1279 5441 6370 6499 7417
7811 8323 9733
6th Prize Rs.50/-
0167 1256 2624 4954 6789 8197 9484
0207 1275 2644 4972 7019 8276 9515
0219 1302 2663 5024 7104 8295 9618
0258 1331 2734 5154 7295 8381 9643
0279 1355 2748 5166 7328 8578 9654
0317 1676 2787 5378 7411 8611 9719
0318 1743 3233 5399 7433 8721 9777
0574 1901 3290 5506 7584 8826 9814
0691 2038 3300 5521 7699 8853 9825
0779 2258 3441 6084 7769 8984 9919
0821 2337 3818 6312 7800 9120
1050 2346 3969 6352 7880 9299
1054 2517 4406 6447 7934 9412
1078 2568 4758 6656 8002 9434
1253 2616 4785 6753 8148 9437

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:19/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 843327
2nd Prize Rs.7000/- 54464
3rd Prize Rs.3500/-
19364 21622 32210 32759 43919
65448 76139 76900 87455 98637
4th Prize Rs.200/-
1898 2314 3246 6493 6853 7117 7576
8014 8450 9129
5th Prize Rs.100/-
0402 0622 0950 1381 3231 4320 4349
8256 8596 8792
6th Prize Rs.50/-
0002 0876 2257 3307 4744 5971 8182
0105 1017 2305 3430 4753 6029 8200
0126 1042 2309 3519 4774 6274 8606
0227 1062 2556 3563 4877 6585 8635
0277 1127 2674 3584 4998 6589 8854
0290 1200 2687 3626 5025 6795 8987
0341 1341 2761 3865 5030 6813 9504
0354 1434 2819 3899 5113 7012 9652
0445 1527 2853 3974 5134 7129 9747
0458 1551 2894 4019 5253 7342 9851
0612 1684 3030 4107 5344 7484
0679 1794 3047 4136 5385 7545
0698 1802 3084 4173 5465 7600
0711 1836 3232 4286 5611 7762
0803 1911 3263 4705 5885 8034

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 742977
2nd Prize Rs.7000/- 42146
3rd Prize Rs.3500/-
18137 29418 31626 39917 42212
53384 64986 75732 86244 97727
4th Prize Rs.200/-
0148 1511 4680 5006 5040 5936 6878
8197 8489 8932
5th Prize Rs.100/-
1270 1704 4511 5429 6186 6611 8831
9291 9296 9826
6th Prize Rs.50/-
0113 0984 2565 4969 6094 7113 8712
0209 1103 2970 5077 6099 7182 8897
0303 1456 3172 5163 6103 7314 9167
0311 1600 3216 5287 6130 7322 9262
0340 1734 3329 5289 6324 7387 9308
0377 1800 3388 5425 6385 7420 9399
0445 2002 3551 5467 6432 7646 9490
0471 2024 3654 5503 6514 7695 9692
0515 2152 3820 5561 6609 8073 9743
0643 2185 3845 5596 6681 8110 9964
0723 2245 4024 5699 6725 8247
0731 2257 4062 5749 7022 8313
0732 2267 4141 5776 7033 8324
0762 2429 4405 5993 7080 8332
0976 2522 4562 6068 7101 8705

# రాష్ట్ర ప్రభుత్వ ప్రజావిధానాల సలహాదారుగా నేమాని

**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ విధానాల సలహాదారులుగా సీనియర్ పాత్రికేయుడు నేమాని వివిఎస్ భాస్కరామం (భాస్కర్) నియమితులయ్యారు. కొద్ది కాలం నుంచి ఖాళీగా ఉన్న ఈ పదవిలో నేమాని నియమితులయ్యారు. విశాఖలో ఓ దినపత్రిక గాజువాక ప్రాంత కంట్రిబ్యూటర పనిచేసిన నేమాని అనంతర కాలంలో పాత్రికేయరంగంలో పలు బాధ్యతలను నిర్వహించారు.ప్రస్తుతం ఆయన ఓ టీవీ చానల్‌లో ఎడిటర్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.ఆయనను ప్రభుత్వ విధానాల సలహాదారుగా ప్రభుత్వం నియమించింది.



మంగళవారం తిరుమల ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న గవర్నర్ నజీర్

# స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి: గవర్నర్ జస్టిస్ నజీర్

**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించినట్లు రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ తెలిపారు. రెండురోజుల తిరుమల పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న గవర్నర్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్,డైరీలను అందజేశారు. ఆలయం వెలుపల భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు నడిచారు. గవర్నర్ వెంట తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్ ఉన్నారు.

# అప్రమత్తంగా ఉండండి

>> ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం,అదే తరహాలో వెంటనే కేంద్రం తాజా హెచ్చరికలు రీత్యా సర్వే నిర్వహించాలని, కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1 లక్షణాలు ఎవ్వరిలోనైనా గుర్తిస్తే వెంటనే ఆ దిశలో చర్యలు తీసుకోవాలన్నారు.కోవిడ్ సెకండ్ వేవ్ సమయంలోనే మనం ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. దీని వలన మనం చాలా వరకు కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదురో ్కన్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40వేలకుపైగా ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో వచ్చాయన్నారు. రోజుకు 60వేలపైగా కోవిడ్ పరీక్షలు నిర్వహించే సామర్థ్యానికి ఏపీ చేరుకుంది.

తాజా సమాచా రాన్ని అనుసరించి ఆక్సిజన్‌బెడ్డులు,కోవిడ్ గుర్తింపు పరీక్షల అంశంలో మరింత సమర్థవం తంగా వ్యవహరించాలన్నారు.విలేజీ క్లినిక్ నుంచి బోధనాస్పత్రి వరకు కుడా కోవిడ్ వైద్యసేవలు అందించే దిశలో చర్యలుండాల న్నారు. ఆక్సిజన్ ఉత్పత్తి యూనిట్లు, కాన్‌సెన్‌ట్రేటర్లు ఎక్కువ సంఖ్యలో అందు బాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో అవసరమై మందులు అందుబాటులో ఉంచాలన్నారు.మందుల విషయంలో ఎక్కడా రాజీ ఉండకూడదన్నారు. కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1పై ప్రజలకు విస్తృతంగా తెలిసి,వారిని ఏ విధంగా ఆ వ్యాధి శోకకుండా ఉండవచ్చో అనే విషయంలో అవగాహన కల్పించాలన్నారు. మాస్కులు, స్టేరిజైర్స్ విని యోగం దిశలో వారిని సిద్ధం చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ నూతన స్మార్ట్ కార్డుల పంపిణీ సందర్భంలోనే కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1పై గురించి ప్రయోజనదారులకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఈ అంశంపై అన్ని స్థాయిల వైద్యాధికారులతో సమీక్షించి,వారిని కార్యోన్ముఖులను చేసినట్లు ఏపీ వైద్య ఆరోగ్యశాఖాధికారి ముప్వా తిరుమల కృష్ణబాబు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.ఇది మంచి చర్యని సీఎం జగన్ అంటునే ప్రతి ఆస్పత్రిలో కోవిడ్ వార్డులు. చికిత్సగదులు ప్రత్యేకంగా ఉండాలన్నారు. ఆరోగ్యసిబ్బందికి చిక్సితా సమయంలో వారు వ్యక్తిగతంగా తీసుకోవాల్సిన చర్యలు గురించి అప్రమత్తం చేయాలన్నారు.ప్రతి ఆసుపత్రిలోను ప్రపంచ ఆరోగ్యసంస్థ స్టాండర్స్ అనుగుణంగా నాణ్యమైన మందులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఆస్పత్రిలో మందుల నాణ్యాతా ప్రమాణాలపై దృష్టి పెట్టాలన్నారు.

ఇదే సమయంలో ప్రజారోగ్య వ్యవస్థ కచ్చితమైన పనితీరుతో వ్యవహరించాలన్నారు. పారిశుద్ధ్య పరిస్థితులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు.ఆ అధికారి పరిధిలోని వివిధ స్థాయిల యం త్రాంగాన్ని కోవిడ్ నియంత్రణ పర్యవేక్షణ చర్యల్లో అప్రమత్తం చేయాలన్నారు, సాధ్యమైనంత వరకు ముందస్తు చర్యలతో కోవిడ్ కొత్త సబ్ వేరియంట్ జెఎన్-1 మన రాష్ట్రంలోకి విస్తరించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
అష్టమి మ.1.07, ఉత్తరాభాద్ర రా.11.10,
వ.ఉ.7.24-8.55, దు.ఉ.8.44-9.28,
2) రా.10.47-11.38
శుభసమయం లేదు, మూల కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

# 17మంది ఐఎఎస్‌ల బదలీ,పోస్టింగ్‌లు

>>సేతు మాధవన్, మధ్యాహ్న భోజనం పథకం ప్రత్యేకాధికారిగా ఎస్ఎస్ శోబిక,పాడేరు సబ్ కలెక్టర్‌గా పెద్దిటి ధాత్రిరెడ్డి,పెనుకొండ సబ్‌కలెక్టర్‌గా అపూర్వ భరత్,కొవ్వూరు సబ్ కలెక్టర్‌గా అశుతోష్ శ్రీవాస్తవ, కందుకూరు సబ్ కలెక్టర్‌గా జి,విద్యార్థి, తెనాలి సబ్‌కలెక్టర్‌గా ప్రభాకర్ జైన్, మార్కాపురం సబ్ కలెక్టర్‌గా రాహుల్‌మీనా, ఆదోని సబ్ కలెక్టర్‌గా శివనారాయణ శర్మ, రంపచోడవరం సబ్‌కలెక్టర్‌గా ఎస్.ప్రశాంత్‌కు మార్లు నియమితులయ్యారు.వీరిలో9మందిని బదలీ చేసింది.8మంది కొత్తవారికి పోస్టింగ్‌లు ఇచ్చింది.

## వార్తాఫలం

**మేషం :** గంటలు గంటలుగా ప్రతివిషయంలోనూ ఆలోచించే విధానాలకు స్వస్తి చెబుతారు.

**వృషభం :** పొరపాటు సమాచారాన్ని విని నిజమని నమ్ముతారు. పొదుపు పథకాలపైన దృష్టిని సారిస్తారు.

**మిథునం :** మీ ప్రణాళికలు ఆలోచనలు, పద్ధతులు నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకోగలుగుతాయి.

**కర్కాటకం :** ఆధునిక కాలానికి తగిన విధంగా వ్యవహార శైలిలో మార్పులను చేయాలని భావిస్తారు.

**సింహం :** అనుకూలమైన ఉత్తర్వులను అందుకుంటారు. చురుకుదనాన్ని కలిగి ఉంటారు.

**కన్య :** గృహం మార్పు చేయాలన్న ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ఓర్పు కలిగి ఉంటారు.

**తుల :** అధిక ధనవ్యయం ఉన్నప్పటికీ సర్దుబాట్లను చేయగలుగుతారు. ఆర్థిక స్థితి ప్రతికూలంగా ఉంటుంది.

**వృశ్చికం :** చాలా వరకు నేడు మీ అభిప్రాయాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడతాయి. ధనలాభం.

**ధనుస్సు :** వస్త్రధారణ, అలంకరణ పట్ల ఎక్కువ శ్రద్ధను కనబరుస్తారు. సమస్యలు తగ్గుముఖం పడతాయి.

**మకరం :** ఉన్నత విద్య, విధి నిర్వహణలో సంతృప్తిని వ్యక్తపరుస్తారు. వస్తు కొనుగోలు.

**కుంభం :** ఇంచుమించుగా ప్రతివిషయంలోనూ ఎంతోకొంత అనుకూలతను సాధిస్తారు.

**మీనం :** నిజమైన ప్రేమాభిమానాలను కనబరచే వారిని గుర్తించగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మరో 49 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు

## 141కి పెరిగిన బహిష్కృత సభ్యుల సంఖ్య

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** ఈ రోజు లోక్‌సభలో గందరగోళం సృష్టించిన 49 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. ఈ ఎంపిలు మొత్తం శీతాకాల సమావేశాల్లో పాల్గొనే అవకాశం లేకుండా పోయింది. ఈ చర్యతో ప్రస్తుత సెషన్‌లో సస్పెన్షన్‌కు గురైన ఎంపిల సంఖ్య 141కి చేరింది. సోమవారం 33 మంది లోక్‌సభ ఎంపిలు, 45 మంది రాజ్యసభ ఎంపిలు అంటే మొత్తం 78 మంది ఎంపిలు సస్పెన్షన్‌కు గురయ్యారు. సస్పెండ్ అయిన ఎంపిల్లో డానిష్ అలీ, ప్రతిభాసింగ్, దినేష్ చంద్ర యాదవ్, ఎస్టీ హసన్, శశిథరూర్, సుప్రియాసూలే, డింపుల్ యాదవ్, రవ్‌నీత్ సింగ్ బిట్టు ఉన్నారు. దీంతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి సుశీల్ కుమూర్ రింకూ, కాంగ్రెస్‌కు చెందిన మనీష్ తివారీ, చందేశ్వర్ ప్రసాద్, మాలారాయ్, కార్తీ చిదంబరం కూడా సస్పెండ్ అయ్యారు. ఎంపిల సస్పెన్షన్ ప్రతిపాదనపై పలువురు విపక్ష సభ్యులు నినాదాలు చేస్తూనే ఉన్నారు. ఎంపిని తిట్టినవాడు సభలో కూర్చుంటాడని, ప్రశ్నించిన వారిని సస్పెండ్ చేస్తున్నారని, ఇది ఏ ప్రజాస్వామ్యమని ఓ ఎంపి అన్నారు. నియంతృత్వానికి స్వస్తి పలకాలి. లోక్‌సభలో ప్లకార్డులతో నిరసన తెలిపి, హెచ్చరించిన తర్వాత కూడా రచ్చ కొనసాగించినందుకు ఈ ఎంపిలను సస్పెండ్ చేశారు. మహాబలిసింగ్, ఎం.దనుష్కమార్, ఎస్.సెంథిల్‌కుమార్, దినేశ్వర్ కామత్‌లను కూడా సస్పెండ్ చేశారు. కొత్త సభకు ఎవరూ ప్లకార్డులు తీసుకురాకూడదని ఇప్పటికే నిర్ణయించామని, అయినా అదే చేశారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రతి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఈ ఎంపిలందరినీ శీతాకాల సమావేశాల మొత్తానికి సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ తర్వాత, డింపుల్ యాదవ్ మాట్లాడుతూ, మేము మా అభిప్రాయాలను తెలియజేయాలను కుంటున్నాము కాబట్టి ఈ చర్యతీసుకున్నాము. పార్లమెంట్ భద్రత విషయంలో జరిగిన పొరపాట్లపై చర్చ జరగాలని, ప్రభుత్వం సమాధానం చెప్పాలని మాత్రమే కోరుతున్నామని అన్నారు. పోలీసులంతా అమిత్ షా ఉన్న తర్వాత ఇక్కడికి వచ్చి ఎందుకు మాట్లాడలేకపోయారని ఫరూక్ అబ్దుల్లా అన్నారు.

# జగన్‌రెడ్డికి అంగన్‌వాడీల ఆవేదన కనిపించడం లేదా?

- 8 రోజులైనా వారి సమస్యలు పరిష్కరించలేదు
- అంగన్‌వాడీల సమ్మెలో మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి అంగన్‌వాడీ మహిళల శాపం తగలక తప్పదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. గత ఎనిమిది రోజులుగా సమ్మె బాటలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు మంగళవారం, ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేస్తుండగా పరిటాల సునీత, కలిసి తన మద్దతు తెలిపారు. మీ పోరాటంలో చివరి వరకు తెలుగుదేశం పార్టీ కలిసి ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు అంగన్‌వాడీలకు కేవలం 4200 మాత్రమే వేతనం ఉండేదని, కానీ చంద్రబాబు ఏకంగా 10500కు ఆ వేతనాన్ని పెంచారని గుర్తు చేశారు. అలాగే ఆయాలకు 3వేలు ఉండగా 6వేలు పెంచారన్నారు. కానీ సీఎం జగన్ నాలుగున్నరేళ్లలో కేవలం 1000 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. ఎన్నికల ముందు తెలంగాణ కంటే 1000 రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పిన జగన్‌వారిని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇచ్చిన హామీలు అడుగుతుంటే అంగన్‌వాడీల సమ్మెను అణిచివేసే ప్రభుత్వం చేస్తున్నారన్నారు. 8 రోజులైనా వారితో చర్చలకు జరపకుండా సచివాలయ సిబ్బంది ఇతర ఉద్యోగులతో అంగన్‌వాడీ కేంద్రాలు తెరిపిస్తున్నారని మండిపడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఏవైనా వస్తువులు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ఆమె ప్రశ్నించారు. చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలపై ఆధారపడి ఎంతో మంది పిల్లలు పేదలు ఉ న్నారని, ప్రస్తుతం వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇవన్నీ జగన్ మోహన్‌రెడ్డి కళ్లకు కనిపించడం లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలను రేపు జరగనున్న యువగళం ముగింపు సభలో చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని పరిటాల సునీత హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ ఆయాలు పాల్గొన్నారు.

# జెమ్స్ హాస్పిటల్ కేంద్రంగా ముగ్గురు పేషెంట్ల అవయవదానం

**శ్రీకాకుళం, డిసెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి** శ్రీకాకుళంలోని జెమ్స్ హాస్పిటల్ అవయవ దానానికి కేంద్ర బిందువుగా నిలిచింది. గత ముప్పయి రోజుల వ్యవధిలో ముగ్గురు బ్రెయిన్ డెడ్ పేషెంట్ల కుటుంబీకులు తమ వారి అవయవాలు దానం చేసేందుకు ముందుకొచ్చారు. తాజాగా బ్రెయిన్ డెడ్ అయిన పేషెంట్ పి.రాజేశ్వరరావు అవయవదానానికి ఆయన కుటుంబ సభ్యులు సుముఖత వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం రావివలస గ్రామానికి చెందిన రాజేశ్వరరావు అనే వ్యక్తి మెదడులో రక్త నాళాలు చిట్లి చికిత్స కోసం ఈనెల 14వ తేదీన జెమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఆస్పత్రి వైద్యులు గత ఐదు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. అయితే, రాజేశ్వరరావు చికిత్సకు ఏమాత్రం స్పందించలేదు. దీంతో వైద్యులు అవయవదానంపై ఆయన కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన కుటుంబ సభ్యులు సుముఖత వ్యక్తం చేయడంతో రాజేశ్వరరావు గుండెను తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి, లివర్‌ను విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, కళ్ళను రెడ్‌క్రాస్‌కు శ్రీకాకుళం జెమ్స్ హాస్పిటల్ నుంచి విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు హెలీకాప్టర్ ద్వారా తరలించారు. అవయవదానం చేసిన రాజేశ్వరరావుకు జెమ్స్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు.

## భవానీ మాల దీక్ష విరమణలకు పనులు ప్రారంభం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 19, ప్రభాతువార్త' :** దుర్గమ్మభక్తులు ఏటా స్వీకరించే భవానీ మలల దీక్షల విరమణల పనులకు మంగళవారం నాంది పలికారు. ముందుగా ఆలయ పండితులు పూజాదికాలు నిర్వహించిన తదుపరి ఇఒ కెవిఎస్‌రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబులు పాల్గొని పనులు ప్రారంభించారు. అనంతరం ఇఒ దీక్ష విరమణలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆలయ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో దీక్ష విరమణలకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

# తిరుమల సమాచారం

## సంప్రదాయంతో వందల సంవత్సరాలుగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- ఉదయం 11గంటలకు సర్వదర్శనం ప్రారంభం



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం పురస్కరించుకుని వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు మంగళవారం వేడుకగా కోయిల్ ఆళ్వారు తిరుమంజనం నిర్వహించారు. తిరుమల ఆలయంలో వందలసంవత్సరాలుగా ఈ మహాయజ్ఞం కార్యక్రమం చేపడుతున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. గర్భాలయం, ఉప ఆలయాల గోడలకు ముప్పు వాటిల్లకుండా సుగంధ భరితమైన పరిమళ ద్రవ్యాలతో ప్రోక్షణం చేసినట్లు చెప్పారు. మంగళవారం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు నాలుగు గంటలపాటు దేవదేవుని ఆలయంలో కోయిల్ ఆళ్వారు తిరుమంజనం చేపట్టారు. మూల విరాట్టును పట్టుపరదాతో కప్పివేసి ఆనంద నిలయం నుండి బంగారువాకిలి, వెండివాకిలి, ధ్వజస్తంభం, ఆలయంలోని ఉప ఆలయాలు, ఆలయప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామాగ్రి వస్తువులను నీటితో శుభ్రంచేశారు. శుద్ధిపూర్తయిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు. పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. చివరగా స్వామివారికి కప్పిన పరదాను తొలగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యం నివేదించారు.
ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, అశ్వర్థనాయక్, నాగసత్యం, డాక్టర్ తిప్పేస్వామి, తిరుపతి నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి,
ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒ నందకిశోర్, ఆలయ పేష్కార్ శ్రీహరి తదితరులు పాల్గోన్నారు.

## వైకుంఠ ఏకాదశికి కలియుగవైకుంఠం ముస్తాబు

- ఆలయం ముందు పుష్పాలంకరణలతో భారీ సెట్టింగ్స్

**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవాలయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనంద నిలయంలోని వైకుంఠ ద్వారాలను తెరచే శుభముహూర్తాన భక్తులు భారీగా తరలిరానున్నారు. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం లోపల, పరిసరాలను పూర్తిగా విద్యుద్దీపాలంకరణలు, పుష్పాలంకరణలు పనులు మొదలుపెట్టారు. స్వామివారు దేవ వైకుంఠాన్ని తలపించేలా ఆలయం ముందుభారీ సెట్టింగ్స్ రూపుదిద్దుకుంటోంది. టిటిడి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. టోకెన్, టిక్కెట్ లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. ఈ నేపధ్యంలో ఇలాంటి భక్తులకు వైకుంఠద్వార దర్శనం చేసుకున్న అనుభూతి కల్పించేలా ఈ సెట్టింగ్స్, శ్రీమహావిష్ణువు, వైకుంఠద్వారం, వివిధ దేవతారూపాల సెట్టింగ్స్ చేస్తున్నారు.

# బహుముఖ ప్రతిభతోనే పోటీ ప్రపంచంలో రాణింపు

- సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి
- విజయవాడ వేదిక 26వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్



**విజయ వాడ, డిసెంబరు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో బహుముఖ ప్రతిభను కనబరిచినప్పుడే ఆశించిన లక్ష్యాలను సాధించగలుగుతామని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. కేవలం విద్యకే పరిమిత్త కాకుండా క్రీడా విభాగంలో సైతం విద్యార్ధులు తమదైన ప్రతిభను చూపాలన్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం 26వఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను కమీషనర్ ప్రారంభించారు. అతిధ్య జట్టు నుండి క్రీడా జ్యోతిని స్వీకరించిననాగరాణి, శాంతి కపోతాలను ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో క్రీడా సౌకర్యాల పెంపుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్రీడలతో విద్యార్ధులు మానసిక వత్తిడిని అధికమించి మరింతగా విద్యపై దృష్టి నిలపగలుగుతారిన చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలలో కృష్ణా రీజియన్‌కు చెందిన 19 పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన 508 మంది క్రీడాకారులు తమ సత్తా చాటేందుకుపోటీ పడుతున్నారు. మొత్తం 18 రకాల క్రీడాంశాలలో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్య, శిక్షణా మండలికార్యదర్శి కెవి రమణ బాబు, పంయిక్త కార్యదర్శి జానకిరామయ్య, ప్రాంతీయ సంయిక్త సంచాలకులు జెఎస్ఎన్ మూర్తి, ఉప సంచాలకులుకె విజయభాస్కర్, ఎంఎవి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయసారధి తదితరులు పాల్గొన్నారు.



వైద్యులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

# అనంత సూపర్ స్పెషాలిటీ మైలురాయి

- 100 యాంజియోప్లాస్టీ, 300 యాంజియోగ్రాం పూర్తి
- కార్డియాలజీ, న్యూరో వైద్య సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, డిసెంబర్ 19 ప్రభాతవార్త** అనంత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మైలురాయి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని సూపర్ స్పెషాలటీ ఆసుపత్రిలో దిగ్విజయంగా నూరు యాంజియోప్లాస్టీ, 300 యాంజియోగ్రామ్ శస్త్ర చికిత్సలు పూర్తి అయిన సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, కియా సిఇఒ డాంగిలిలు కేక్ కట్ చేసి వైద్యులను అభినందించారు. ఈ సందర్భంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలకు సంబంధించిన వెబ్ సైట్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెనుకబడిన అనంతపురం వంటి ప్రాంతంలో అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నానరు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 7 విభాగాలలో స్పెషలిస్ట్ వైద్యులతో సేవలు అందించడం జరుగుతోందన్నారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరో సర్జరీ విభాగాలు అందుబాటులోకి రావడం వల్ల పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గతంలో తాను ఎంపిగా ఉ న్న సమయంలో మెడికల్ కళాశాలకు అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు అయిందన్నారు.
కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో సూపర్ స్పెషాలిటీని అందుబాటులోకి తీసుకొచ్చి రోగులకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా కార్పోరేట్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమాల్లో భాగంగా కియా ఆర్డిటి వంటి సంస్థలు మ ఉందుకు వచ్చి సూపర్ స్పెషాలిటీకి అవసరమైన వైద్య పరికరాలు అందించడం అభినందనీయమన్నారు. రాయలసీమలోనే అనంతపురం సూపర్ స్పెషాలిటీ మైలురాయిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

# చెంగల్వరాయునికి కోటి దండాలు షణ్ముఖునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి



అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసినో షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# ట్రోలింగ్ చేసిన వారిపై దాఖలైన కేసుపై హైకోర్టు విచారణ

**ట్రోలింగ్‌కేసులపై విచారణ 4 వారాలు వాయిదా**

విజయవాడ, డిసెంబరు19, ప్రభాతవార్తప్రతినిధి: శాసనసభలో విపక్షనేత చంద్రబాబు అరెస్ట్ సందర్భంలో న్యాయమూర్తులపై సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ జరిగింది. వీటికి బాధ్యులపై క్రిమినల కంటెంప్ట్ కింద దాఖలైన పిటిషన్లపై మంగళవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను న్యాయస్థానం మరో నాలుగు వారాలు వాయిదా వేసింది. ఈ కేసులో గత విచారణ సందర్భంలో న్యాయస్థానం 26 మంది ప్రతివాదులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది. నేటి విచారణ సందర్భంగా అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ మాట్లాడుతూ కోర్టు ఆదేశించిన ప్రతివాదులో అయిదుగురికి నోటీసులు జారీ కాలేదని వెల్లడించారు. వారి ఆచూకీ గుర్తించటం కష్టంగా మారిందని కోర్టుకు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో నకిలీ అకౌంటుతో పోస్టింగ్‌లు పెట్టినట్లు ఆయన న్యాయస్థానం దృష్టిలో పెట్టారు. న్యాయమూర్తులను దూషిస్తూ పెట్టిన పోస్టుల్లో ఎక్కువ భాగం ఫేక్ అకౌంట్లు అని వివరించారు. వారికి నోటీసులు ఇవ్వటానికి సమయం కావాలని ఆయన న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో కౌంటరు దాఖలు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.
నాలుగు వారాల్లో తదుపరి విచారణ జరగనున్న దృష్ట్యా ఆ లోపు కౌంటరు దాఖలు చేయాలని సూచించింది. ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌ల చంద్రబాబు అరెస్ట్ తరువాత ఆయన పిటిషన్లు విచారించిన న్యాయమూర్తులు, వారికుటుంబ సభ్యులపైన, విజయవాడ ఏసీబీ కోర్టు మహిళా న్యాయమూర్తిపైన దూషణలతో,
అశ్లీలమైన రీతిలో పోస్టింగ్స్ పెట్టడంతో వాటిని ఏపీ ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళింది. న్యాయమూర్తులపై సామాజిక మాధ్యమాల వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది.


# ఎసిబికి చిక్కిన అవినీతి అధికారి

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సెబ్ ఉద్యోగి



**ఒంగోలు, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లాలో ఏసీబీ అధికారులు అవినీతి మరిగిన చేపలను పట్టుకోవడంలో కాస్త వేగం పెంచారు. వరుసగా అవినీతి అధికారులను కటకటాల వెనక్కు పంపుతున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం ఒంగోలు సెబ్ జాయింట్ డైరక్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు చేపట్టి లంచం తీసుకుంటున్న మహ్మద్ ఫరూక్ అనే అధికారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలుకు చెందిన స్వర్ణ మల్లిఖార్జునరావుకు చెందిన ఓ కారును టంగుటూరు మండలం జమ్ములపాలెంకు చెందిన డ్రైవర్ పట్టెల కుమార్ తీసుకుని ఇతర రాష్ట్రాల మద్యం తీసుకువచ్చి జిల్లాలో విక్రయాలను సాగిస్తుండేవారు. ఈ నేపథ్యంలో కుమార్‌ని పట్టుకున్న సెబ్ అధికారులు కారును స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. కారు యజమాని మల్లిఖార్జునరావు తన కారు కోసం సెబ్ ఉన్నతాధికారులకు అప్పీలు చేసుకోవడంతో రూ.60వేలు ఫైన్ విధించారు. అధికారులు విదించిన అపరాధ రుసుమును చెల్లించిన అనంతరం మల్లిఖార్జున అధికారులను సంప్రదించారు. అయితే ఫైన్ చెల్లించినా కారు రిలీజ్ ఆర్డర్ కోసం క్యాంప్ క్లర్క్ ఫరూక్ అహ్మద్ రూ.15వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ముందుగా రూ.8వేలు చెల్లించిన మల్లిఖార్జునరావు తాజాగా మరో రూ.7వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు ఫరూక్ అహ్మద్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# దేశవ్యాప్తంగా భావి ఇంజనీర్ల ప్రతిభ వెలికితీసేందుకే ఆదిత్యలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. భారతదేశం అంతటా 47 నోడల్ కేంద్రాల్లో ఏకకాలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుండగా న్యూఢిల్లీ లో ప్రారంభమైన కార్యక్రమానికి ఎఐసిటీఇ చైర్మన్ ప్రొ టి.జి.సీతారాం అధ్యక్షత వహించగా ఆదిత్య క్యాంపస్ నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఎఐసిటీఇ ప్రతినిధులు ముఖ్య అతిథిగా యుక్తి అంకుర సంస్థ వ్యవస్థాపకుడు ప్రణవ్ దీక్షిత్, గౌరవ అతిథి ఐ4 సి కంపెనీ మేనేజర్ సౌరభ్ ఉబాలే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువ ఇంజనీర్లు ఈ రోజు ఉదయం నుంచి రేపు రాత్రి వరకు నిర్విరామంగా విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలకు పదును పెడుతూ నూతన ఆవిష్కరణలు ప్రపంచం ముందుకు తీసుకు వస్తారని అవి ఫల ప్రథంగా విజయవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన ఆవిష్కరణలతో దేశ వ్యాప్తంగా ఉన్న భావి ఇంజనీర్ల ప్రతిభను వెలికి తీయడానికి గౌరవ ప్రధాని మోడీ ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వివరించారు. ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో దేశం నలుమూలల నుండి మొత్తం 27 టీంలు 189 మంది సభ్యులు
ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆలోచనలను ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లక్ష్మణరావు, డీన్ డాక్టర్ ఎస్. రమాశ్రీ , డీన్ జే.డి. వెంకటేష్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



భట్టివిక్రమార్కను శాలువా కప్పి అభినందిస్తున్న రుద్రరాజు

# తెలంగాణా డిప్యూటి సిఎంకు రుద్రరాజు అభినందనలు

**విజయవాడ, డిసెంబర్ 19, ప్రభాతువార్త' :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కను ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మంగళవారం అభినందించారు.
ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. హైదరాబాద్‌కు వెళ్ళిన రుద్రరాజు డిప్యూటి సిఎంను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురూ తెలుగు రాష్ట్రాల రాజకీయ అంశాలపై అంతర్గత చర్చలు జరిపారు.

# 2024లో నగరి నుండే పోటీ

- ఎవరికైనా టిక్కెట్ రాకుంటే అది వారిపొరబాటే - జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అందరూ కోరుకుంటున్నాం - మంత్రి రోజా



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం వల్ల స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవలందించే శక్తిని ఇస్తారని రాష్ట్రమంత్రి, నగరి ఎమ్మెల్యే ఆర్‌కె రోజా విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రప్రజలు బాగుండాలని, మళ్ళీ ముఖ్యమంత్రి జగన్ రావాలని ,ప్రజా సమస్యలు దూరమై అందరూ బాగుండాలని స్వామివారిని ప్రార్థించానన్నారు. వైసిపి కార్యక్రమాల్లో, మంత్రివర్గ సమావేశాల్లోనూ ముందువరుసలోనే నేనుంటానని, రెండుసార్లు నగరి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచానని, 2024లో కూడా తనకు టిక్కెట్ ఇస్తారని, రాదు అని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తూ శునకానందం పొందుతున్నారని రోజా మండిపడ్డారు.

# ఏడుగంగమ్మల ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన - రూ.39లక్షలతో కొత్త ఆలయం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త** కాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఏడు గంగమ్మల ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలసి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. మంగళవారం ఆయన పరిశీలించిన మీదట మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధ ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే జాతరలకు భిన్నంగా శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల జాతర నిర్వహించటం ఆనవాయితి అని వివరించారు. దేవస్థానం సారధ్యంలో నిర్వహించే జాతరకు సంబంధించి ముత్యాలమ్మగుడివీధిలో ఏడు గంగమ్మల ఆలయాన్ని నిర్మించారు. అయితే ఇది పురాతనమైన ఆలయం కావటంతో నూతన ఆలయాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించుటకు నిర్ణయించినట్లు శ్రీనివాసులు తెలిపారు. రూ.39లక్షలు నిధులు కేటాయించినట్లు తెలిపారు.

వార్త

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.

-లాంగ్‌ఫెలో

# సామాజిక న్యాయానికి కులగణన ఏకైక సాధనం!

*1931 వరకు జనగణనతో కలిసి కులగణన జరిగింది. కానీ 1951తర్వాత జాతీయ ఐక్యతపేరుతో కులగణన నిర్వహిం చడం నిలిపివేశారు. జనాభా గణనతోపాటు ఎస్సీ,ఎస్టీల వివరాలు సేకరించడం జరుగుతుంది. కానీ ఓబిసిలు, ఇతర కులాలకు సంబంధించిన వివరాలను జనగణనలో సేకరిం చడం లేదు.కులగణన చేయడం ద్వారా కులవ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక విభజనకు దారి తీస్తుంది అనే విమర్శలు ఉన్నప్పటికీ సామాజిక అసమానతలను రూపుమాపి వెనుకబడిన తరగతుల వారికి సమాన అవకాశాలు కల్పించడానికి సామాజిక న్యాయాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన ఒక బలమైన ఏకైక సాధనం.*

**జి. వెంకటేశ్వరరావు**

చారిత్రకంగా భారతదేశంలో సామాజిక ఆర్థిక అంశాలు కులం ఆధారంగా నిర్ణయించబడ్డాయి. అందువలన కులం ఆధారంగానే రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి. అయితే రిజర్వేషన్లు ఒక్కటే అసమానతలను రూపుమాపలేవని 75 వసంతాలు అమలు తర్వాత కూడా మనకళ్లకు కనబడుతున్న సత్యం. అంతేకాక 1990ల తర్వాత నూతన ఆర్థిక సంస్కరణలు అమలులో భాగంగా ప్రైవేటీకరణ పెరిగిన తర్వాత రిజర్వేషన్ల ఫలితాలు నానాటికి కుదించుకుపోతున్నాయి. మొత్తం ఉద్యోగాలలో కేవలం రెండు శాతం మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలున్నాయి.ప్రస్తుతం 90 మంది కేంద్ర ప్రభుత్వం కార్యదర్శిలో ముగ్గురు మాత్రమే ఒబిసిలు ఎందుకు ఉన్నారు అనిప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవసరమైన ఉన్నత విద్యలో 2020-21 ప్రకారం జిఇఆర్ బిసీలు 35.8శాతం, ఎస్సీలు 23.1శాతం,ఎస్టీలు 18.9శాతం ఉంది.ఇది పెరిగినా ఉన్నత విద్య ఆకాంక్షలకు అవకాశాలకు మధ్య అంతరాన్ని సూచిస్తుంది. ఉన్నతవిద్యలో ప్రభుత్వ పెట్టుబడి పూర్తిగా తగ్గించడం, ప్రైవేటీకరణ పెరగడం వంటి కారణాలు వెనుకబడిన వర్గాల వారు వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత విద్య అవకాశాలను పొందడానికి ఆటంకంగా మారాయి. ఎఐఎస్‌హెచ్‌ఇ ప్రకారం భారతదేశంలో 65.1శాతం కాలేజీలుప్రైవేట్ రంగంలో 21.4శాతం మాత్రమే ప్రభుత్వరంగంలో ఉన్నాయి.ప్రభుత్వ కాలేజీల్లో ప్రవేశాలు 35శాతం మాత్రమే. ఓబిసిలు కేంద్రప్రభుత్వం ఉద్యోగాలలో రిజర్వేషన్ కోటా కూడా చేరుకోలేకపోతున్నారు. కేంద్రబడ్జెట్ గణాంకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 2014లో 33.38 లక్షల నుండి 2022 నాటికి 31.69లక్షలకు, గ్రూప్ ఎ సర్వీసులలో ఈ సామాజిక తరగతులు కోటా కన్నా తక్కువగా ఉన్నారు. 2014 నుండి 2022 మధ్య ప్రభుత్వరంగ సంస్థలలో ఐదులక్షల ఉద్యోగాలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు 8.86 లక్షల (2012-13) నుండి 7.5 లక్షలకు తగ్గారు. ఈ గణాంకాలు వెనుకబడిన తరగతుల ఉద్యోగ అవకాశాలను ఎంత తీవ్రస్థాయిలో కుదించి వేస్తున్నాయో తెలియచేస్తున్నాయి. ఇటీవలకాలంలో బీహార్‌లో నిర్వహించిన కులగణనల్లో వాస్తవాలు వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ప్రభుత్వ జోక్యం చేసుకోవలసిన అవసరాన్ని తెలియచేస్తుంది. మొత్తం జనాభాలో అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతం, మధ్యస్థవెనుకబడిపోయినవారు 27.13 శాతం, మొత్తం వెనుకబడిన తరగతులు 63.13 ఉన్నారు. కానీ రాష్ట్రంలో 16శాతంతో మైనారిటీగా ఉన్న ఉన్నత కులాల వారి చేతుల్లో అత్యధిక శాతం భూమి, ఇతర వనరులున్నాయి. ప్రభుత్వరంగ సంస్థల ఆధిపతులలో కూడా వారే అధికంగా ఉన్నారు. అత్యధికంగా ఉన్న దిగువ తరగతులవారు అనగా బిసి,ఎస్సీ,ఎస్టీలు భూమిలేని పేదలుగా, పట్టణాలలో కార్మికులుగా మిగిలారు. ఈ నేపథ్యంలో మేమెంతో మాకు అంత అనే వాదన పెరగడం సహజమైన, న్యాయమైన విషయం. దాని కొరకు దేశవ్యా



ప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ వెనుకబడిన తరగతుల నుండి పెరిగింది. దీనికి దాదాపు మెజార్టీ రాజకీయ పక్షాలు మద్దతుగా నిలుస్తున్నాయి. కానీ కేంద్రంలో అధికార పార్టీ కులగణనను ఎస్సీ,ఎస్టీలకు మినహా మిగిలిన కులాల లెక్కలు సేకరించే ఉద్దేశ్యంలేదని పార్లమెంటు సాక్షిగా ప్రకటించారు. భారతదేశంలోని సమగ్రమైన సామాజిక విస్తృతిని తెలుసుకొనడానికి సామాజిక అసమానతలు రూపుమాపడానికి, వనరులను జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయడానికి, సామాజికంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి తగిన పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన మాత్రమే సమర్థవంతమైన సాధనం.రాజ్యాధికారంలో కూడా జనాభా అనుగుణంగా ప్రాతినిధ్యం ఉండాలి. ఎస్సీ,ఎస్టీలకు అసెంబ్లీ, లోక్‌సభ సీట్లలో రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జనగణన ఆధారంగానే కేటాయించడం జరుగుతుంది. అదేవిధంగా వెనుకబడిన తరగతుల కులగణన నిర్వహించి రాజకీయ రంగంలో కూడా రిజర్వేషన్లను కల్పించడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది.

భారత రాజ్యాంగం ఆర్టికల్ 340 ద్వారా సామాజికంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులు అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది.మొదటి వెనుకబడిన తరగతుల కమిషన్ను 1953లో కాక కలేల్కర్ ఆధ్వర్యంలో నియమించిన కమిషన్ నివేదికను 1955లో ఇచ్చారు.కానీ దీనిని కేంద్రప్రభుత్వం అమలు చేయలేదు. రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ను బి.పి. మండల్ చైర్మన్‌గా 1978లో నియమించిన మండల కమిషన్ నివేదికను 1980లో ఇచ్చారు. మండల కమిషన్ మొత్తం జనాభాలో 52శాతం మంది వెనుకబడిన వారు ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో 12.5 శాతం మాత్రమే ఉన్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆర్టికల్ 15(4), 16(4)లపై వ్యాఖ్యానిస్తూ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని అభిప్రాయపడింది. కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉన్నత కులాలలోని వారికి ఈడబ్ల్యూఎస్ పేరిట 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సూచించింది. దీనిని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం 1989లో అమలు చేసింది. దీనికి వ్యతిరేకంగా ఆనాటి బిజెపి పార్టీ ప్రచారం నిర్వహించింది. ఆనాడు మండల్ వర్సెస్ కమాండల్‌గా గుర్తింపు పొందింది. 102వ రాజ్యాంగ సవరణ ద్వారా వెనుకబడిన తరగతులను గుర్తించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆ అధికారం లేకుండా తొలగించారు. కానీ 127వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రస్థాయిలో వెనుకబడిన తరగతులు గుర్తించే అధికారం రాష్ట్రపతికి, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు వారి సొంత వెనుకబడిన తరగతుల జాబితాను తయారు చేసే అధికారాన్ని ఇచ్చింది. దీని ఆధారంగా బీహార్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రస్థాయిలో కులగణన చేపట్టింది. 1931 వరకు జనగణనతో కలిసి కులగణన జరిగింది. కానీ 1951తర్వాత జాతీయ ఐక్యతపేరుతో కులగణన నిర్వహించడం నిలిపివేశారు.జనాభా గణనతోపాటుఎస్సీ,ఎస్టీల వివరాలు సేకరించడం జరుగుతుంది. కానీ ఓబిసిలు, ఇతర కులాలకు సంబంధించిన వివరాలను జనగణనలో సేకరించడం లేదు.కులగణన చేయడం ద్వారా కులవ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక విభజనకు దారి తీస్తుంది అనే విమర్శలు ఉన్నప్పటికీ సామాజిక అసమానతలను రూపుమాపి వెనుకబడిన తరగతుల వారికి సమాన అవకాశాలు కల్పించడానికి సామాజిక న్యాయాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన ఒక బలమైన ఏకైక సాధనం. •

# వ్యవసాయరంగంలో సంస్కరణలు అవసరం

**మోటె చిరంజీవి**

దేశంలో వ్యవసాయ రంగం యేటేటా అతివృష్టి లేకపోతే అనావృష్టి కోరల్లో విలవిల్లాడుతుంది. అందువల్ల ఈ రంగంలోని కొన్ని అంశాలలో సంస్కరణలు చేపట్టవలసి ఉంది. దేశంలో ఆహార భద్రతకు ఢోకాలేని నేపథ్యంలో వ్యవసాయాభివృద్ధి మందకొడిగా ఉందని చెప్పవచ్చు.ఇది ప్రస్తుత వ్యవసాయరంగ ముఖచిత్రం.ఆహార భద్రత ఇప్పుడొక సమస్య కాకపోయినప్పటికీ వ్యవసాయరంగంలో ప్రపంచ దేశాలమధ్యపోటీలు పెరిగిన దృష్ట్యా, భారత ప్రభుత్వం ఈ రంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఏర్పడింది. నేటికీ ఆర్థిక రంగంలో వ్యవసాయం బలమైన శక్తి అని తక్కిన అన్ని రంగాలు దీని చుట్టూ పరిభ్రమిస్తాయనే విషయాన్ని విస్మరించారు. మరి ఈ వ్యవసాయం అభివృద్ధి సాధించాలంటే దానికి వెన్నుముఖ గ్రామ రైతు. గాంధీజీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం, గ్రామం నుండి మొదలవుతుంది అన్నట్లుగా దేశ ప్రగతికి పట్టుకొమ్మలు గ్రామాలని చెప్పవచ్చు. రోజురోజుకు వ్యవసాయం చేసే వారి సంఖ్య తగ్గిపోతుంది. మరి వ్యవసాయం తగ్గడానికి కారణాలు ఎన్నో ఉన్నాయి.అలాగే వాటికి అడ్డంకులు, సంస్కరణలు కూడా కచ్చితంగా అవసరమని చెప్పకనే చెప్పవచ్చు. దురదృష్టవశాత్తు ఆర్థిక రంగాన్ని పరిపుష్టం చేయడానికి వ్యవసాయం శక్తివంతమైన సాధనం అనే విషయాన్ని భాతర విధాన నిర్ణేతలెవరూ గ్రహించడం లేదు. ఆర్థిక సంస్కరణలు ఊపందుకున్న తర్వాత ఆర్థిక పెరుగుదలకు వాణిజ్య, పారిశ్రామిక రంగాలపైననే దృష్టిని కేంద్రీకరించారు. వ్యవసాయ రంగాన్ని కూడా పరిశ్రమగా గుర్తించే విషయంలో నేటివరకు చిత్తశుద్ధిగా ప్రయత్నం జరగలేదనే చెప్పాలి. వ్యవసాయాభివృద్ధి మందకొడిగా ఉండడం,లాభాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశాలలో ముఖ్యమైనవి.వ్యవసాయరంగంలో దినదినం లాభాలు చాలా తగ్గిపోతున్నాయి.ఈ పరిస్థితి నివారించడం నేటికీ జరగ లేదనే చెప్పాలి.ఇంతవరకు వ్యవసాయరంగంతో ప్రమేయం ఉన్న ప్రతిరంగం దేనికదే విడివిడిగా వ్యవహరించిందే తప్ప అవి పరస్పర సమన్వయంతో కుంటుపడ డానికి ఇది కూడా ముఖ్య కారణం. వ్యవసాయాభివృద్ధికి ఈ గందరగోళ పరిస్థితి నివారించాలన్నది అందరూ అంగీకరించిందే.అయితే లాభాల



కోసం వ్యవసాయాభివృద్ధికి వ్యవసాయోత్పత్తుల పెరుగుదలకు, ఇతర కీలకరంగాల సంస్కరణల ఫలితాలను ఒక్కతాటి మీదకి తీసుకురావాలన్న విషయం మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏదిఏమైనా వ్యవసాయం చేస్తున్న రైతు నలుదిక్కులా చూస్తున్నాడే తప్పఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నాడు. దీనికితోడు వాతావరణం కూడా సహకరించడం లేదు. వర్షాకాలంలో వర్షాలులేవు. చలికాలంలో చలిఉండదు.ఇలా ఏ కాలంలో అవిలేక పంట చేతికివచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతులు తమ పంట దిగు బడిని పొందలేకపోతున్నారు. ఎలాగో కష్టపడి పంటపండిస్తే మార్కెట్లోకి వచ్చాక పండించిన పంటకు సరైన గిట్టుబాటుధర లేక ఆ ధరలను దళారుల చేతిలో మోసపోతున్నారు. చాలా వరకు కొన్ని రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయంకోసం కొన్ని సబ్సిడీలను అందచేస్తున్నాయి. అందులో వ్యవసాయం విద్యు చ్ఛక్తి, ఎరువులు, రుణమాఫీ వంటి పథకాలతో రైతులకు కొంత చేరువైనప్పటికీ అవి పూర్తిగా ఫలప్రదం కావడంలేదనే చెప్పాలి.అలాగే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి కూడా సెక్యూరిటీగా ఇన్సూరెన్స్‌లను చేయించుకోవాలని,రైతు ఆత్మహత్యలు ఆగిపోతాయని, అప్పులనుండి రైతులు బయటపడే అవకాశం ఉందని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.అలాగే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని అభివృద్ధిపరచడంకోసం అనేక బృహత్తర కార్యక్రమాలు మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, నిరంతర విద్యుచ్ఛక్తి వంటివి ఇచ్చినా కాని ఇంకా వ్యవసాయం అనుకొన్న స్థాయిలో జరగడం లేదనే విషయం వాస్తవం.ఇంకా చెప్పాలంటే వ్యవసాయ కేంద్రంలో పనిచేసే శాస్త్రవేత్తలుఎంతో కష్టపడి కొత్త వంగడాలను సృష్టించి వాటిని రైతులకు అందచేయడంలోను, రైతులకు ఖరీఫ్,రబీ సీజన్లలో వాతావరణాలకు అనుకూలంగా రైతుల పంటలు పండించే భూమిలో ఏ విధమైన పంటలుపండుతాయో పరిశీలించిన తర్వాతనే పంటలు వేసుకుంటే రైతుకు లాభదాయకం. లేనట్లయితే పెట్టుబడికి తెచ్చిన డబ్బులు కూడా రాక ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఏదిఏమైనా ఊకే వేసిన పంటలే వేయకుండా పంటల మార్పు చేసుకోవాలి. అలాగే అంతర పంటలను ఆరుతడి పంటలను వాతావరణాలకు అనుకూలంగా వేసుకోవాలి.వ్యవసాయంఅంటే ఒక పంటలు పండించడమే కాకుండా పంటల హరితవిప్లవం, చేసిన శ్రమకుతగినంత ఫలితం ఉంటేనే గిట్టుబాటుధర ఉంటేనే రైతు పది కాలాల పాటు చల్లగా ఉంటాడు.యువతను సైతం వ్యవసాయ రంగంవైపు ఆకర్షించాలి. •

# ప్రాగ్ కోర్టులో మగ్గుతున్న నిఖిల్ గుప్తా కేసు!

**లక్కాకుల కృష్ణమోహన్**

అమెరికా పౌరుడు, ఖలిస్థాన్ వేర్పాటు వాది గురుపత్వంత్ సింగ్ పన్ను హత్యకు భారత ఉన్నతాధికారుల కుట్ర ఉందంటూ అమెరికా ఆరోపిస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు బెడిసికొట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికాలోని భారత రాయబారి కార్యాలయంలో ఉన్నతాధికారి నిఖిల్‌గుప్తా అమెరికాలో కిరాయి హంతకులతో మాట్లాడి పన్నును న్యూయార్క్‌లో కానీ, లేదా కాలిఫోర్నియాలో చంపాలని లక్ష డాలర్లకు బేరం కదుర్చుకున్నట్లు అమెరికా అధికారులు ఆరోపిస్తున్నారు. తీరా గుప్తా మాట్లాడుకున్న కిరాయి ముఠా సభ్యుడు అమెరికాకు సీక్రెట్ ఏజెంట్ కావడంతో సీన్ రివర్స్‌అయింది. గత కొన్ని నెలల నుంచి అమెరికా ఇదే విషయంపై భారత్‌పై ఒత్తిడి పెంచుతోంది. ఇటీవల అమెరికా ఉన్నతాధికారులు కూడా ఇండియాకు వచ్చి విదేశాంగమంత్రి జైశంకర్‌ను కలిసి ఈ విషయంపై చర్చించి వెళ్లారు. ఇక నిఖిల్ గుప్తా విషయానికి వస్తే ఆయన ఈ యేడాది జూన్‌లో ఓ శుక్రవారం నాడు ప్రాగ్‌లోని వాక్లావ్ హావెల్ విమానాశ్రయం నుంచి బయటికి వెళ్లే సందర్భంలో అమెరికాకు చెందిన సీక్రెట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గుప్తాను ఓ నల్లటి ఎస్‌యూవీలో తోసేసి సుమారుమూడు గంటల పాటు ఆయనను ప్రాగ్ నగరంలో తిప్పి పన్ను హత్యకు సంబంధించి విచారించారు. ఆయన మొబైల్ ఫోన్‌ను లాక్కున్నారు. అటు తర్వాత గుప్తాను చెక్ పోలీసులకు అప్పగించారు. తమ అనుమతి లేకుండా ఆయనను విడుదల చేయరాదని హుకుం జారీ చేసి వెళ్లిపోయారు. గత ఐదు నెలల నుంచి ఆయన ప్రాగ్ జైలులో మగ్గుతున్నారు. ఈ ఐదునెలల తర్వాత అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్ 15 పేజీల నేరారోపణ పత్రాన్ని భారతీయ పౌరుడైన నిఖిల్ గుప్తాకు వ్యతిరేకంగా విడుదల చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురపత్వంత్ సింగ్ పన్నును హత్య చేయడానికి గుప్తా కిరాయికి మనుషులను మాట్లాడుకున్నాడని నేరారోపణ పత్రంలో వివరించింది. కాగా పన్ను విషయానికి వస్తే ఆయన అమెరికాతో పాటు కెనడాకు చెందిన పౌరుడు ద్వంద పౌరసత్వం కలిగి ఉన్నాడు. ఇదిలా ఉండగా గత శుక్రవారం నిఖిల్ గుప్తా కుటుంబం ఇండియాలోని సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది. ఈపిటిషన్‌లో భారత ప్రభుత్వం చొరవ తీసుకొని ఆయనను సురక్షితంగా భారత్‌కు రప్పించాలని కోరారు.ఇక పిటిషన్ విషయానికి వస్తే మిస్టర్ ఎక్స్‌వర్సెస్ ది యూనియన్ ఆఫ్ ఇండియా టైటిల్‌గా పేర్కొన్నారు. పిటిషన్‌లో అమెరికాతో పాటు చెక్ అధికారులపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. గుప్తాను చెక్ జైల్లో చిత్ర హింసలు పెట్టారని, అమెరికా అధికారులు గుప్తాను విచారించిన విషయాన్ని బహిరంగ పర్చలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా గుప్తా కుటుంబం రిట్ పిటిషన్‌లో యూఎస్ సదరన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ జూన్ 13వ తేదీన సేల్ వేసిన నేరారోపణ కాపీతోపాటు,యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్‌జస్టిస్ ఈ యేడాది ఆగస్టులో చెక్ ప్రభుత్వానికి నిఖిల్ గుప్తాను అమెరికాకు అప్పగించాలని విజ్ఞప్తి చేసిన లేఖను జతపర్చింది. కాగా యూఎస్ డిపార్ట్‌మెంట్ నిఖిల్‌గుప్తా పన్నును హత్య చేయడానికి గల సాక్ష్యాలను కూడా జత చేసింది. వాటిలో అసిస్టెంట్ యూఎస్ అటార్నీ ఆఫ్ సదరన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ ఆష్లే సీ నికోలస్, డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ (డీఈఎ) స్పెషల్ ఏజెంట్ మార్క్ జెఫ్రాంక్స్ వీరంతా గుప్తాకు వ్యతిరేకంగా సాక్ష్యాలు సమర్పించారు.దీంతో యూఎస్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ 15పేజీల నేరారోపణ పత్రాన్ని గత నెల బహిరంగపర్చింది. అయితే గత శుక్రవారం నాడు సుప్రీంకోర్టు గుప్తా తరపున వేసిన పిటిషన్‌దారుడి పేరు మాత్రం బహిరంగపర్చలేదు.బదులుగా మిస్టర్ ఎక్స్ అని మాత్రం ప్రస్తావించారు. అనుబంధ పత్రాల్లో రెండు చోట్ల తప్పించి మిగిలిన చోట్ల గుప్తా పేరు ప్రస్తావించకుండా జాగ్రత్త పడ్డారు. అయితే ఈ యేడాది జూన్ 13వ తేదీన ఆయనపై మోపిన చార్జీల్లో అధికారికంగా గుప్తాను అమెరికాకు అప్పగించాలని కానీ, ఇండియన్ గవర్నమెంట్ ఏజెంట్ ప్రమేయం ఉన్నట్లు ఎక్కడా ప్రస్తావించలేదు. అయితే ఇటీవల విడుదల చేసిన నేరారోపణ పత్రంలో మాత్రం గుప్తా పేరును ప్రముఖంగా ప్రస్తావించారు. తాజాగా గుప్తాపై వచ్చిన ఆరోపణల విషయానికి వస్తే కీలక సమాచారాన్ని నేరారోపణ పత్రంలో వెల్లడించింది. ఈ యేడాది ఆగస్టులో యూఎస్ ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ గుప్తాకు వ్యతిరేకంగా నేరారోపణ చేసింది. గుప్తా డబ్బు ఇచ్చిన నాలుగు రోజుల తర్వాతఅంటే జూన్ 13న సౌథరన్ డిస్ట్రిక్ ఆఫ్‌న్యూయార్క్ కౌంట్ క్లర్క్ గుప్తా పేరుపై అరెస్టు వారెంట్ జారీ చేశాడు. ఇక గుప్తా విషయానికి వస్తే అమెరికా ఏజెంట్లు మాత్రం ఆయనపై తీవ్రమైన ఆరోపణలు చేశారు.ఆయన డ్రగ్స్‌తో పాటు ఆయుధాలు స్మగ్లర్ అని 2016నుంచి ఆయన ఫోన్ సంభాషణలు విన్నట్లు తెలిపారు. కొలంబియాకు చెందిన కొకైన్ సప్లయర్స్‌తో సంబంధాలున్నాయని కూడా చెబుతున్నారు.ఈ యేడాది జూన్ 9వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు మధ్యవర్తి ద్వారా 15వేలడాలర్లను ఇచ్చి గుప్తాను చంపాలని బేరం కుదుర్చుకున్నారు. ప్రస్తుత ఈ డబ్బే కీలక సాక్ష్యంగా అమెరికా అధికారులకు లభించింది. ఇదిలా ఉండగా సుప్రీంకోర్టులో గుప్తా కుటుంబం వేసిన పిటిషన్‌లో చెక్ రిపబ్లిక్ జైలులో నిఖిల్‌గుప్తా పట్ల మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపించారు. ఆయనకు సరైన ఆహారం సమకూర్చడం లేదని, శాఖాహారి అయిన గుప్తాకు బీర్, పోర్క్ పెడుతున్నారని, వెజిటేరియన్ ఫుడ్ ఇవ్వమన్నా ఇవ్వకుండా వేధించారని చెబుతున్నారు. అదీకాకుండా జైల్లో ఏకాంతంగా విసిరేసినట్లు ఒక్కడిని ఉంచడంతో ఆయన మానసికంగా కుంగిపోతారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక ప్రాగ్‌లోని భారత రాయబారి కార్యాలయ అధికారులు కూడా గుప్తాను అరెస్టు చేసిన 20 రోజుల తర్వాత మాత్రమే కలిశారు. అటు తర్వాతి నుంచి వారు ముఖం చాటేశారు.కుటుంబసభ్యులతో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదని గుప్తా ఆరోపిస్తున్నారు. కాగాగుప్తా కుమారుడు ఈ యేడాది అక్టోబర్ 10న విదేశాంగమంత్రి జైయశంకర్‌కు ఈ-మెయిల్‌లో తన తండ్రి పట్ల ప్రాగ్ జైల్లో జరుగుతున్న దారుణాల గురించి ప్రస్తావించారు.మొత్తానికి గత శుక్రవారం నాడు గుప్తా కుటుంబం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణను జనవరి 4కు వాయిదా వేసింది. •

# కలవరపెడుతున్న కరోనా?


కరోనా రక్కసి మళ్లీ విస్తరిస్తున్నదన్న వార్తలు సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. పూర్తిగా కనుమరుగైపోయిందని భావిస్తున్న ఈపిశాచి మళ్లీ దేశంలో బుసలుకొట్టేందుకు ప్రయత్నిస్తున్నదనే సమాచారంతో అధికారవర్గాలు అప్రమత్తమయ్యాయి. వాతావరణంలో వచ్చిన మార్పులో, ఇతర కారణాలో ఏమోకానీ ప్రపంచం మొత్తాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి శాంతించడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అస్తవ్యస్తమైన ప్రజాజీవితంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రయాణ సౌకర్యాలు, బస్సులు, రైళ్లు, విమానాలతోపాటు, హోటళ్లు, వాణిజ్యసముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు గత యేడాదిగా యథావిధిగా నడుస్తున్నాయి. ట్రాఫిక్ పరిస్థితి మామూలుస్థాయి కంటే పెరిగిపోయింది.కరోనాకాలంలో వచ్చిన నష్టాన్ని పూడ్చుకునేందుకు కొందరు వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పతాకస్థాయికి చేరింది. పాలకులు కూడా ఆదాయం పెరుగుతున్నదని సంతోషపడ్డారు. మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రచారాలు ఉధృతంగానే నిర్వహించుకున్నారు. కరోనా విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదనే చెప్పొచ్చు. దాదాపు కరోనా అంతర్థానమైందనే అనుకుంటున్న సమయంలో మళ్లీ ఆ మహమ్మారి దేశంలోకి ప్రవేశించింది. కొవిడ్ కేసులు పెరుగుతున్నాయని, గత 24 గంటల వ్యవధిలో కొత్తగా 260 కేసులు నమోదు కాగా ఐదుగురు మృతి చెందినట్లు సోమవారం కేంద్ర, ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేరళలో నలుగురు మరణించగా, ఉత్తరప్రదేశ్‌లో మరొకరు పరలోకానికి పయనం కట్టారు. కేరళలో ఈ కరోనా కొత్తరూపంలో జెఎన్-1 బయటపడినట్లు కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా అరవై ఏళ్లపైబడిన వారు ఇతర అనారోగ్య సమస్యలున్నవారు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సోమవారం లేఖ రాసింది. జిల్లాల్లో అవసరం మేరకు కొవిడ్ పరీక్షలు జరిగేలా చూడాలని, ఆర్టీపిసిఆర్ టెస్టులను పెంచాల్సిందిగా సూచించింది.ముఖ్యంగా రాబోయే పండుగల సందర్భంగా వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్రం సూచించింది. జెఎన్-1 ఇన్ఫెక్షన్ ఇతర వేరియంట్ల కంటే భిన్నంగా వ్యాధి లక్షణాలను కలుగచేస్తుందా? అనే అంశంపై ఇంకా స్పష్టతలేదని కేంద్రం పేర్కొంది. పొరుగునున్న సింగపూర్‌లో భారీగా కేసులు నమోదవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే లాక్‌డౌన్ దిశగా ఆ దేశం అడుగులు వేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. మలేషియాలో కూడా కొత్త కేసులు వెలుగుచూస్తున్నాయి. డిసెంబరు రెండోవారంలోనే ఇరవైవేల కేసులకుపైగా నమోదయ్యాయి. జెఎన్-1 వేరియంట్ సోకిన వారికి జలుబు, సాధారణ జ్వరం, దగ్గు,ముక్కుకారడం,తలనొప్పి,ఒంటినొప్పులతోపాటు సాధారణ వైరల్ ఫీవర్ లక్షణాలు ఉండొచ్చని డాక్టర్లు చెబుతున్నారు. ఏదిఏమైనా పొరుగు రాష్ట్రాల్లో, దేశాల్లో వైరస్ పెరుగుతుండడంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇది ఏ రూపంలో ఎలా ఎవరికి సోకుతుందో ఇప్పటికీ శాస్త్రజ్ఞుల అంచనాలకు అందడం లేదు. డాక్టర్లకే అంతుబట్టడం లేదు. అసలు ఈ కరోనా సూక్ష్మక్రిములు ఆయా దేశాల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కొత్త కొత్త రూపాలతో,గుణాలతో విస్తరిస్తుందనేది మరొకవాదన. అయితే ఈ వ్యాధి సోకిన తర్వాత ప్రజల ప్రాణాలు కాపాడుతారనే నమ్మకం ప్రజల్లో రాను రాను సన్నగిల్లుతుందనే చెప్పొచ్చు.అందుకు కారణాలు ఎన్నోఉన్నాయి.అవసరమైన డాక్టర్లు కిందిస్థాయి సిబ్బంది లేకపోవడం అటుంచి మందుల కొరత కూడా తీవ్రంగానే ఉంది. మొదటిదశ, రెండోదశ కరోనా రక్కసివిజృంభణ తరుణంలో మనదేశ వైద్యఆరోగ్యవ్యవస్థ డొల్లతనం బయటపెట్టింది. ప్రాణవాయువు లాంటి కనీస అవసరాలు తీర్చలేకపోవడంతో ఎందరోప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది పాలకులనే. పొరపాట్లు,తప్పులు చేయడం మానవ సహజం. ఎండకు ఎండని,వానకు తడవని మనుషులు ఎలాఉండరో తప్పులు,పొరపాట్లు చేయని మానవులు ఉండరు.కానీ పొరపాట్లు, తప్పులు జరిగినప్పుడు అవే తప్పులు పొరపాట్లు మళ్లీమళ్లీ జరగకుండా తమను తామే సంస్కరించుకోవాల్సిన గురుతర బాధ్యత విజ్ఞుల లక్షణం. కరోనా మొదటి దశ ప్రారంభమైనప్పుడు దాని కదలికలో చేసే నష్టాల గూర్చి అంతగా తెలియకపోవచ్చు. కొన్ని నెలలసమయం మొదటి దశలో ఉన్నా ఆ ప్రయత్నం చేయలేదు.చప్పట్లు, దీపాలు లాంటి కార్యక్రమాలతో కాలం గడిపారే తప్ప పటిష్టమైన చర్యలు చేపట్టలేదు.ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అలాంటివి ఉపయోగపడి ఉండొచ్చు.చివరకు లాక్‌డౌన్‌వరకు వెళ్లాల్సివచ్చింది.లాక్‌డౌన్ వల్ల దేశంఎంత నష్టపోయిందో వేరేచెప్పక్కర్లేదు. కోట్లాదిమంది కార్మికులు పడిన కష్టాలు వర్ణనాతీతం.ఒకరకంగా చెప్పాలంటే ప్రజాజీవితమే స్తంభించిపోయింది.ఆర్థికనష్టాన్ని అంచనా వేయలేం. ఇన్ని అనుభవాలు, ఇంతటి అపార నష్టం వాటిల్లిన తర్వాత కూడా రెండోదశగూర్చి అంచనా వేయలేకపోవడం పాలకులకు ముందుచూపు లేకపోవడమే.రెండో దశలో కూడా అవే తప్పులు, అవే పొరపాట్లతో భారీ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది.ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడే అసలువిషయం బయటపడుతుంది. ఇప్పుడు మళ్లీకరోనా కదలికలు కన్పిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు ప్రజారోగ్యంపై దృష్టిపెట్టాలి. అవసరం మేరకు నిధులు కేటాయించాలి. మొత్తం వైద్యరంగానికే చికిత్స చేయాలి.

> మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్యౌషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

> మహాత్ములు సంపద కలిగినప్పుడు వికసించిన తామర పువ్వులా ఉంటారు. ఆపదలను ఎదుర్కొనేటప్పుడు పెద్ద గండ శిలవలె ధైర్యం చెదక ఉందురు.



భర్తృహరి

## ప్రజావాక్కు



### స.హ కమిషన్‌లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిది.పాలనలో పారదర్శకత పెంచి అవినీతిని నిర్మూలనకు బీజం వేసి, జవాబుదారీతనం పెంచే ఈ చట్టం అమలులోకి వచ్చి సుమారు 18 సంవత్సరాలు అవుతూ ఉన్నది. కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలి. గత ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం అయింది. ఈచట్టంప్రకారం ప్రతిప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన ప్రజా సమా చారఅధికారి,సహాయ ప్రజా సమాచార అధికారి అందు బాటులో ఉంటారు.సమాచార బోర్డులు ఉండాలి. ప్రజలు వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తు చేస్తే నెల రోజులలోపు సమాచారం ఇవ్వాల్సి ఉన్నా ఏదో ఒక వంక చెబుతున్నారు.ఎన్ని అప్పీలు చేసినా కమిషన్ లేకపోవడం వల్ల చట్టం పూర్తిగా నీరుగారిపోయింది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### బోగస్ ఓట్లు తొలగించండి

రాష్ట్రంలో బోగస్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి.దీనివల్ల మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం లేకుండా పోతుంది. మరణించినవారి ఓట్లను తొలగించాలి. ఒకే వ్యక్తికి రెండు చోట్ల అంటే స్వగ్రామంలో, వలసవెళ్లి పనిచేసే చోట ఓటు హక్కు కలిగి ఉంటున్నారు.అలాగే మహిళలు పెళ్లిఅయిన తరువాత ఇటు అత్తవారిఊరిలో, అటు కన్నవారిఊరిలో ఓటు హక్కు కలిగి ఉంటున్నారు. వీటిని తొలగించాలి. ప్రలోభాలకు ఆశపడి రెండు చోట్ల ఓటు హక్కుకలిగి ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఓటర్ ఐడికి కచ్చితంగా ఆధార్ నంబర్ లింక్ చేయబడితేనే ఓటు వేసే అవకాశం ఇవ్వాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ఉపాధి కల్పించాలి

అర్హులైన నిరుద్యోగులకు వారిప్రతిభను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి.కూర్చుండితింటే గుట్టలు కూడా కరిగిపోతాయి. పైగాప్రభుత్వం అత్తగారిచ్చే కానుకగా భావించి వారు బద్ధకస్తులుగా తయారయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయి.ఆర్థికంగాకుంటుపడిన వ్యవస్థనుగాడిలో పెట్టుటకు కొత్త ప్రభుత్వం జీవనోపాధి కల్పిస్తే వారి కాళ్లపై వారేనిలబడతారు. నిరుద్యోగులకు ఊపిరి పోసినట్లే.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### సమస్యలు పరిష్కరించాలి

అంగన్‌వాడీ ఉపాధ్యాయులు,ఆయాలు రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు 12వ తేదీ నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను ఉపసంహరింపచేయకుండా అంగన్‌వాడీ పిల్లలను ప్రభుత్వపాఠశాలకు అటాచ్ చేసి మిడ్ డే మీల్ పెట్టమని చెప్పడాన్ని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య వ్యతిరేకించడం జరిగింది. కానీ నంద్యాల జిల్లా కలెక్టర్ అంగన్‌వాడీ ఉపాధ్యాయుల విధులు ప్రభుత్వ ఉపాధ్యాయులకు కేటాయించారు. దీన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ ఉపాధ్యాయుల మీద పని ఒత్తిడి అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అంగన్ వాడీ విధులు కూడా ఉపాధ్యాయులకు చేర్చడం వల్ల ఉపాధ్యాయుల బోధనా విధులకు ఆటంకం కలుగుతుంది.కావున ప్రభుత్వం వెంటనేఅంగన్‌వాడీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఉచిత ప్రయాణం ఎందుకు?

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది. ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం అవుతుంది. పూర్వపరాలు అన్ని పరిశీలించి అర్హులకు మాత్రమే పథకం అందించేలా చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేట జిల్లా

### ధర్నాచౌక్‌ని ఏర్పాటు చేయాలి

తెలంగాణ ప్రభుత్వం మరో సముచితమైన నిర్ణయం తీసుకున్నది.ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉన్నదని వారి ప్రాథమిక హక్కులలో అది కూడా అంతర్భాగం అని రాజ్యాంగంలో ఉన్నదని గుర్తించి ధర్నాచౌక్‌ను నిరసన స్థలంగా గుర్తించడమే దాని పరమార్థం.ఆర్టికల్ 19ఎప్రకారం తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే ఉందని 19 బి ప్రకారం సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉందని 19సి ప్రకారం సంఘాలు స్థాపించే హక్కు ఉందని మనకు తెలుసు. స్వయంగా పోలీసు కమిషనరే ధర్నాచౌక్‌ని పరిశీలించాలి.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఇజ్రాయెల్‌కు షాక్..‘ఐరన్ డ్రోమ్’పై హిజ్బుల్లా దాడులు



**జెరూసలెం, డిసెంబరు 19:** హమాస్ నెట్‌వర్క్‌ను అంతం చేయడమే లక్ష్యంగా గాజాపై విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్‌కు ఎదురుదెబ్బలు తగులు తున్నాయి. హమాస్‌కు మద్దతుగా లెబనాన్‌లోని మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లా ఇజ్రాయెల్‌పై ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా అత్యంత దుర్భేధ్యమైన ఐరన్ డోమ్ గగనతల రక్షణ వ్యవస్థపై ఈ సంస్థ దాడి చేసింది. ఈ దాడిలో ఇజ్రాయెల్‌కు గణనీయంగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఉత్తర ఇజ్రాయెల్‌లోని కబ్రి ప్రాంతంలో రెండు ఐరన్ డోమ్ వ్యవస్థలపై దాడి చేసినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. దీంతో రెండు లాంచింగ్ ప్లాట్‌ఫామ్‌లు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపింది. అయితే హెచ్‌బొల్లా ప్రకటనపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించలేదు. మరోవైపు ఈ మిలిటెంట్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని దక్షిణ లెబనాన్‌పై ఇజ్రయెల్ క్షిపణి దాడులు చేసినట్లు కొన్ని కథనాలు వచ్చాయి. ఈ దాడుల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగనట్లు తెలుస్తోంది. దీంతో ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత నుంచి గాజాపై ఇజ్రాయెల్ సైన్యం విరుచుకుపడుతున్న విషయం విదితమే. దీంతో హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా రంగంలోకి దిగి పలుమార్లు రాకెట్లు, మోర్టార్ షెల్స్‌ను ప్రయోగిస్తోంది. వాటిని ఐడిఎఫ్ తిప్పికొట్టింది. హెజ్‌బొల్లా ఇలాగే దాడులు కొనసాగిస్తే, లెబనాన్‌ను మరో గాజా వలే మార్చేస్తామని ఇప్పటికే ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఐరన్ డోమ్‌ను హెజ్‌బొల్లా దాడి చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసినట్లయింది. ఐరన్ డోమ్ అనేది ప్రపంచంలోనే అత్యుత్తమ గగనతల రక్షణ వ్యవస్థల్లో ఒకటి. ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ సంస్థ దీన్ని అభివృద్ధి చేసింది. దీనికి అమెరికా తోడ్పాటు అందించింది. దీన్ని ఇజ్రాయెల్‌లో పలు చోట్ల మోహరించారు. శత్రువులు ప్రయోగించే రాకెట్లను ఐరన్ డోమ్‌లోని డిటెక్షన్ అండ్ ట్రాకింగ్ రాడార్ పసిగట్టి, దాని గమనానికి సంబంధించిన సమాచారాన్ని ఆయుధ నియంత్రణ వ్యవస్థకు చేరవేస్తుంది. ఆ వ్యవస్థ రాకెట్ దిశగా క్షిపణిని ప్రయోగించి ప్రత్యర్థి అస్త్రాన్ని గాల్లోనే ధ్వంసం చేస్తుంది. 2006లో జరిగిన లెబనాన్ ఘర్షణల సమయంలో హెజ్‌బొల్లా ఇజ్రాయెల్‌పై వేల రాకెట్లతో విరుచుకు పడింది. అనేక మంది పౌరులు అప్పట్లో ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి దాడులను తిప్పికొట్టడానికి గగనతలం రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఇజ్రాయెల్ నిర్ణయించింది. దీంతో 2011లో ఐరన్ డోమ్‌ను వినియోగంలోకి తీసుకొచ్చింది.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం..

### ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో

### 24 గంటల్లో 110 మంది దుర్మరణం

**జబాలియా (గాజాస్ట్రిప్), డిసెంబరు 19:** హమాస్ మెరుపుదాడి తర్వాత నిరంతరాయంగా కొనసాగిస్తున్న భీకర దాడులను ఇజ్రాయెల్ మరింత



పెంచింది. ఉత్తర గాజాలోని జబాలియా పట్టణంలో గత 24 గంటల్లో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 110 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. డజన్లకొద్ది మంది గాయాలపాలయ్యారు. ‘శిథిలాల కింద ఇంకా చాలా మంది చిక్కుకున్నారు. నా బంధువుల పిల్లలు ముగ్గురు ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. 110మంది మృతదేహాలను దగ్గర్లోని అల్- ఫలూజా శ్మశానవాటికకు తరలించలేని పరిస్థితి. అక్కడ ఆగకుండా బాంబుల వర్షం కురుస్తోంది. దిక్కులేక దగ్గర్లోని నిరుపయోగంగా ఉన్న పాత శ్మశాన వాటికలో పూడ్చిపెట్టాం’ అని గాజా ప్రాంత ఆరోగ్య విభాగ డైరెక్టర్ జనరల్ మునీర్ చెప్పారు.

# చైనా భూకంపంలో 6వేలకుపైగా ఇళ్లు ధ్వంసం



**చైనా, డిసెంబరు 19:** చైనాలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రతతో పలు భవనాలు నేలమట్టం కాగా, సుమారు 116 మందికిపైగా మృతి చెందారు. 400 మందికిపైగానే గాయపడినట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చైనాలోని వాయువ్య గన్సు, కింగ్‌హై ప్రావిన్స్‌ల్లో భూకంపం సంభవించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.2గా నమోదైంది. అక్కడి కాలమానం ప్రకారం సోమవారం అర్థరాత్రి దాటాక భూకంపం సంభవించినట్లు వెల్లడైంది. ప్రస్తుత విపత్తు నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ రంగంలోకి దిగారు. అధికారులను అప్రమత్తం చేశారు. రాత్రి సమయంలో ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనతో రోడ్లపై పరుగులు తీశారు. భూకంపం ధాటికి ఇప్పటి వరకు 6,381 ఇళ్లు నేలమట్టం అయినట్లు తెలుస్తోంది. చాలా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రోడ్లు ధ్వంసమయ్యాయి. ఎల్లో రివర్‌పై వంతెన బీటలువారింది. సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. నేలకూలిన భవనాలకు సంబంధించిన ఫోటోలు, విడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కింగ్‌హై ప్రావిన్స్, టిబెట్‌కు సమీపంలో ఉంటుంది. ఆ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. కింగ్‌హై పక్కన ఉండే గ్జిన్జియాంగ్ ఉయ్‌గుర్‌లో మంగళవారం మరోసారి భూమి కంపించింది. భూకంపం కారణంగా ప్రాణనష్టాన్నితగ్గించేందుకు పూర్తిస్థాయి సహాయక చర్యలు చేపట్టాలని అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారులను ఆదేశించారు. తక్షణ సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, గాయపడినవారికి తక్షణమే చికిత్స అందించాలని అధికారులకు స్పష్టంచేశారు. భూకంపం ప్రభావంతో సంభవించే మార్పుల వల్ల పరిస్థితులు మరింత దిగజారకుండా చూడాలన్నారు.

# హెచ్1బి వీసా రెన్యూవల్ ఇక అమెరికాలోనే..

## జనవరి నుంచే అమలు




**వాషింగ్టన్, డిసెంబరు 19:** అగ్రరాజ్యం అమెరికాలో హెచ్1బి వీసాతో ఉద్యోగం చేస్తున్న భారత సంతతి పౌరులకు భారీ ఊరట లభించనుంది. ఇకపై హెచ్1బి వీసా రెన్యూవల్ కోసం ఇండియాకు రావాల్సిన అవసరం లేకుండా అమెరికా చర్యలు చేపట్టింది. వీసా నిబంధనలలో మార్పులు చేసింది. అమెరికాలోనే ఈ వీసాలను రెన్యూవల్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. పైలట్ ప్రాజెక్టుగా 20వేల హెచ్1బి వీసాలను రెన్యూవల్ చేసే ప్రక్రియకు అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చే యేడాది జనవరిలో ఈ ప్రక్రియను అమల్లోకి తీసుకువచ్చేందుకు అక్కడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అమెరికాలోని భారత సంతతి ఉద్యోగులకు ఊరట లభించనుంది. ఈ వీసా రెన్యూవల్‌కు సంబంధించి విధివిధానాలపై ప్రస్తుతానికి స్పష్టత లేదని, ఎవరు అర్హులనే విషయం ఫెడరల్ రిజిస్టర్ నోటీసు విడుదలయ్యాకే తెలుస్తుందని బ్లూమ్ బర్గ్‌లా వెల్లడించింది. ఈ ప్రాసెస్‌కు సంబంధించి వైట్ హౌస్ యంత్రాంగం ఈ నెల 15న చర్చించి ఆమోదం తెలిపింది. హెచ్1బి వీసా రెన్యూవల్ కోసం వీసా హోల్డర్లు ఒక్క మెయిల్ చేస్తే సరిపోతుందని అధికారులు తెలిపారు. గతంలో వీసా రెన్యూవల్ కోసం హెచ్1బిహోల్డర్లు అమెరికా దాటి వెళ్లాల్సి వచ్చేది. పక్క దేశాలకు లేదా మాతృదేశానికి వెళ్లి అక్కడి నుంచి రెన్యూవల్ దరఖాస్తు చేసుకునేవారు. గత జూన్‌నెలలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించినప్పుడు ఈ వీసా రెన్యూవల్ కష్టాలను తప్పించేందుకు డొమెస్టిక్ రెన్యూవల్ పద్ధతిని తీసుకొస్తామని అమెరికా ప్రకటించింది.



# ఐస్‌లాండ్‌లో పేలిన అగ్నిపర్వతం

## ఉబికివస్తున్న లావా

**ఐస్‌లాండ్, డిసెంబరు 19:** ఐస్‌లాండ్ దేశంలో నైరుతి భాగంలో సోమవారం రాత్రి అగ్నిపర్వతం పేలుడు సంభవించింది. ఆ అగ్నిపర్వతం నుంచి పెద్ద ఎత్తున లావా ఉబికివస్తున్నది. దాంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఐస్‌లాండ్ వాతావరణ విభాగం అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. అగ్నిపర్వతానికి సమీపంలోని పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూమి కింది శిలలు ద్రవంగా మారడంతో ఐస్‌లాండ్‌లో కొన్ని వారాల క్రితం పలు భూకంపాలు సంభవించాయి. వాటి ప్రభావతంతో ఇప్పుడు రెయిక్‌జాన్స్ ద్వీపకల్పంలో అగ్నిపర్వతంలో పేలుడు సంభవించింది. అగ్నిపర్వతం పేలుతుందన్న అంచనాల నేపథ్యంలో నాలుగువేల మందిని ఖాళీ చేయించారు. ఐస్‌లాండ్ రాజధానికి దక్షిణంగా హగాఫెల్‌కు దగ్గరలో ఉన్న అగ్నిపర్వతం పేలిందని ఐస్‌లాండ్ అధికారులు తెలిపారు. కాగా, అగ్నిపర్వతం విస్ఫోటనం పరిమాణం, కచ్చితమైన ప్రదేశాన్ని నిర్ధారించడానికి కోస్ట్‌గార్డ్ హెలికాప్టర్ బయలుదేరింది. ఇదిలా ఉంటే ఐస్‌లాండ్ దేశంలో మొత్తం 33 అగ్నిపర్వతాలు ఉన్నాయి. ఇవి తరచుగా పేలుతుండటంతో ఐస్‌లాండ్ ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు.

# శబరిమలలో భారీ రద్దీ, తొక్కిసలాట, లాఠీఛార్జి

**తిరువనంతపురం, డిసెంబర్ 19:** శబరిమలలో అయ్యప్ప భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. అయ్యప్ప భక్తుల రద్దీతో శబరిగిరులు కిక్కిరిసి పోతున్నాయి. పంబ నుంచి శబరిమల వరకు అయ్యప్ప భక్తులతో భారీ క్యూలైన్ ఏర్పడింది. దీంతో అధికారులు అయ్యప్ప భక్తుల్ని మధ్యలో నిలిపివేస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఇలా చేస్తున్నామని వారు చెబుతున్నారు. ఇక, భక్తులల్ని నియంత్రించే క్రమంలో పోలీసులు వారిపై ఇప్పటికే పలుసార్లు లాఠీచార్జ్ చేశారు. దీంతో కేరళ ప్రభుత్వంపై పోలీసులపై అయ్యప్ప భక్తులు మండిపడుతున్నారు. అయితే, అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చిన భక్తులతో కంపార్ట్‌మెంట్ అన్ని కిక్కిరిసిపోయాయి. స్వామి దర్శనంకోసం దాదాపు 16 గంటలకుపైగా సమయం పడుతుంది. శబరిమల మార్గమధ్యంలోనే భక్తుల్ని గంటల తరబడి పోలీసులు నిలిపివేస్తున్నారు. దీంతో ఆలయ ట్రస్ట్ బోర్డు ట్రావెన్స్‌కోర్ తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి నిల్చుని ఉండటంతో ఇబ్బంది పడుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. దాదాపు 10గంటలకు పైగా భక్తులు మార్గమధ్యంలోనే నిలుచుని ఉండాల్సిన పరిస్థితి ఉంది. దాదాపు 2కిలో మీటర్లకు పైగా క్యూలో వేచి ఉన్న అయ్యప్పభక్తులు నిలుచున్నారు. భారీ క్యూ కారణంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు.తొక్కిసలాట తర్వాతకూడా మారని కేరళ ప్రభుత్వం, ట్రావెన్స్‌కోర్‌తీరు, అధి కారులు పోలీసుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితిఏర్పడిందని భక్తులు అంటున్నారు.

# ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ స్పీకర్‌గా రమణ్‌సింగ్ ప్రమాణం

## గతంలో మూడుసార్లు సిఎంగా ఉన్న రమణ్‌సింగ్



**రాయ్‌పూర్, డిసెంబరు 19:** మూడు రాష్ట్రాల్లో విజయకేతనం తర్వాత బిజెపి అనూహ్య నిర్ణయాల పరంపర కొనసాగుతోంది. ఈ మూడు రాష్ట్రాలకు కొత్త ముఖ్యమంత్రులను నియమించి రాజకీయ పండితులను ఆశ్చర్యానికి గురిచేసింది. చత్తీస్‌గఢ్‌కు మూడుసార్లు సిఎంగా విధుల నిర్వర్తించిన రమణ్‌సింగ్‌ను ఈసారి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా ఎంపిక చేసింది. ఆయన మంగళవారం సరికొత్త బాధ్యతలు చేపట్టారు. రమణ్‌సింగ్ స్పీకర్ పదవికి ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం ప్రతిపక్ష నేత చరణ్‌దాస్ మహంత్, మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, బిజెపి సభ్యులు రమణ్‌సింగ్ పేరును ప్రతిపాదించారు. దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. రమణ్‌సింగ్ మొత్తం ఏడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాజ్‌నంద్‌గావ్ నియోజకవర్గం నుంచి ఆయన నాలుగుసార్లు (2008, 2013, 2018, 2023) గెలిచారు. స్పీకర్‌గా ప్రమాణస్వీకారం సందర్భంగా రమణ్‌సింగ్ మాట్లాడుతూ తాను సాధారణ బిజెపి కార్యకర్తనని చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్ ఆయనను అభినందించారు.

**అనూహ్యంగా మిత్రుడికి పీఠం అప్పగించి..**

ఈసారి చత్తీస్‌గఢ్ ఎన్నికల్లో బిజెపి 54 ఎమ్మెల్యే స్థానాలు సాధించి అధికారం చేజిక్కించుకొంది. దీంతో ముఖ్యమంత్రి పీఠం కోసం మాజీ సిఎం రమణ్‌సింగ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్ సావో, ప్రతిపక్ష నేత ధరంలాల్ కౌషిక్, మాజీ ఐఎఎస్ అధికారి ఒపి చౌదరి తీవ్రంగా పోటీపడ్డారు. కానీ, చివరికి అధిష్ఠానం వీరందరినీ కాదని కేంద్ర మాజీ మంత్రి విష్ణుదేశ్‌సాయ్ వైపు మొగ్గు చూపింది. సాయ్ పేరును రమణ్‌సింగే ప్రతిపాదించారు. వారిద్దరూ సన్నిహితులుగా పార్టీలో పేరుంది. ఇప్పుడు తాజాగా స్పీకర్ హోదాలో తన మిత్రుడితో కలిసి రమణ్‌సింగ్ పనిచేయనున్నారు. సాధారణంగా రాజకీయాల్లో ముఖ్యమంత్రి స్థాయి పదవిలో ఒక్కసారి పని చేసినా.. రాష్ట్ర స్థాయిలో మరో పదవి చేయడానికి నేతలు ఇష్టపడరు. కానీ మూడుసార్లు ముఖ్య మంత్రిగా చేసిన రమణ్‌సింగ్ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టడం విశేషం.

# బిజెపి ప్రభుత్వాన్ని కూలదోయడమే ‘ఇండియా కూటమి’ లక్ష్యం: మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** దేశానికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. కానీ కేంద్రంలోని తమ ప్రభుత్వాన్ని కూలదోయడాన్నే ఇండియా కూటమి లక్ష్యంగా పెట్టుకుందని ఆయన విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల వ్యవహారశైలిని ఆయన తప్పుపట్టారు. పార్లమెంటులో జరిగిన భద్రతా ఉల్లంఘనను ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఖండించాలి. కానీ ప్రతిపక్షాలు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. ఇలాంటి ప్రవర్తన కారణంగా 2024 సార్వత్రిక ఎన్నికల్ల వారి సీట్ల సంఖ్య మరింత తగ్గి, బిజెపి అధిక స్థానాల్లో విజయం సాధిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రతిపక్షం తీవ్ర నిరాశకు గురైంది. అందుకే పార్లమెంట్ నిర్వహణకు అడ్డుపడుతోంది. దేశానికి ఉజ్వల భవిష్యత్తు అందించాలని బిజెపి లక్ష్యంగా పెట్టుంటే, కేంద్ర ప్రభుత్వాన్ని కూలదోయాలని ‘ఇండియా కూటమి’ లక్ష్యంగా పెట్టుకుంది అని ప్రధాని నరేంద్ర మోడీ ఎంపీలతో వ్యాఖ్యానించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియాకు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి బిజెపి ఎంపిలకు ప్రధాని కీలక సూచనలు చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు, విమర్శలకు మర్యాదపూర్వకంగా స్పందించాలని, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచాలని ఆయన ఎంపీలకు సూచించారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఎంపీలు సరిహద్దు గ్రామాల్లో పర్యటిచాలని ప్రధాని కోరినట్లు ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఇండియా కూటమి నేతలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో మంగళవారం భేటీ అయ్యారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇండియా కూటమి తొలి సమావేశం ఢిల్లీలో జరగనుంది.

# విపక్ష ఎంపిల సస్పెన్షన్ వేళ లోక్‌సభలో ‘క్రిమినల్ లా బిల్లుల’పై చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** బ్రిటిష్ హయాం నుంచి అమల్లో ఉన్న భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, సాక్ష్యాధార చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చేందుకు రూపొందిన మూడు నేర శిక్షాస్మృతి బిల్లుల పై లోక్‌సభ చర్చ చేపట్టింది. లోక్‌సభలో 2,3 వంతుల మంది విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేటు అనంతరం ఈ బిల్లులపై దిగువ సభలో చర్చ జరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మూడు చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య పేరుతో మూడు కొత్త బిల్లులను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ యేడాది ఆగస్టులో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో తొలిసారి ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. అయితే వీటిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో తాజా శీతాకాల సమావేశాల్లో వీటిని కేంద్రం వెనక్కు తీసుకుంది. ఆ తర్వాత వీటిల్లో కొన్ని మార్పులు చేసి, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య బిల్లు 2023 పేరుతో మళ్లీ కొత్తగా బిల్లులను ప్రవేశపెట్టారు. వీటిపై మంగళవారం లోక్‌సభ చర్చ చేపట్టింది.




శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లులను ఆమోదించుకోవాలని కేంద్రం ఆశిస్తోంది. అయితే విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేళ ఈ బిల్లులపై లోక్‌సభలో చర్చ జరుగుతుండటం గమనార్హం. పార్లమెంట్‌లో ఇటీవల చోటు చేసుకున్న భద్రతా వైఫల్యం ఘటనపై చర్చకు పట్టుబట్టి నిరసన వ్యక్తం చేసిన విపక్ష సభ్యులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభలో 95, రాజ్యసభలో 46 మందిని సభల నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్షాల సంఖ్య మూడో వంతుకు పడిపోయింది. ఈ మూకుమ్మడి సస్పెన్షన్‌పై విపక్షాలు భగ్గుమన్నాయి.

కొన్ని కీలకమైన చట్టాలను ఏకపక్షంగా పార్లమెంట్‌లో ఆమోదించుకునేందుకే తమను సస్పెండ్ చేశారంటూ ప్రతిపక్ష ఎంపిలు కేంద్రంపై మండిపడ్డారు.

# కర్ణాటకకు కరవు సాయంగా 18177కోట్లు మంజూరు చేయాలి

## ప్రధానిని కోరిన సిఎం సిద్ధరామయ్య




మంగళవారం ఢిల్లీ పార్లమెంట్ అనుబంధ సభా ప్రాంగణంలో ప్రధాని మోడీను కలిసిన సిఎం సిద్దరామయ్య,రెవెన్యూశాఖ మంత్రి కృష్ణ బైరేగౌడ

**బెంగళూరు,డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటకలో కరవు వలన 223 తాలూకాల్లో జరిగిన పంటనష్టం నుంచిరైతులకు పరిహారం ఇచ్చి ఆదుకునేందుకు కేంద్రప్రభుత్వం వెంటనే 18177 కోట్లు మంజూరు చేయాలని సిఎం సిద్దరామ య్య ప్రధాని మోడీకి మనవి చేశారు.ఆయన మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ పార్లమెంట్ అనుబంధ సభాంగణంలో ప్రధాని మోదీ ను భేటీచేసి కర్ణాటక కరవు పరిస్థితుల గురించి వివరించారు.ఈ ఏడాది జూన్ నుంచి రాష్ట్రంలో వానలు కురవకపోవటంతో 223 తాలూకాల్లో భీకరమైన కరవు పరిస్థితి నెలకొందని ప్రధానికి తెలిపారు.48లక్షల హెక్టార్లలో సాగుచేసిన పంటలు నీరు లేక ఎండిపోవటంతో రైతులు అప్పుల బాధలో మునిగిపోయారని చెప్పారు.రైతులను ఆదుకునేందుకు కేంద్ర సర్కారు వెంటనే 12577కోట్లు ఎమర్జన్సీ పరిహారం,4663కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ, 566కోట్లు తాగునీరు సరఫరాకు మరియు పశువుల సంరక్షణ కోసం363కోట్లు మంజూరు చేయాలని మనవి చేశారు.కరవు పరిస్థితుల గురించి సెంట్రల్ టీం అధికారులు కర్ణాటకలో పర్యటించి మూడునెలలు దాటిందని ఈమేరకు కేంద్ర అధికారుల బృందం కేంద్రానికి మనవి పత్రం సమర్పించిందని చెప్పారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సాయంగా4633 కోట్లు విడుదల చేయాల్సిందిగా ప్రధాని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ను ఆదేశించాలని కోరారు. వానలు జాడలేక ఉద్యానవన పంటలు,ఖరీఫ్,రబీ పంటలు పూర్తిగా ఎండిపోయాయని చెప్పారు. కేంద్ర సాయం విడుదల చేస్తే 83లక్షలమంది రైతులకు ఉపయోగం ఉంటుందని పరిహారం దొరుకుతుందని చెప్పారు.రైతులు మళ్లీ స్వల్ప కాలిక పంటలను సాగు చేసుకునేందుకు ఇన్‌ఫుట్ సబ్సిడీ కూడా ఇవ్వాలని మనవి చేశారు.సిఎం మనవికి స్పందించిన ప్రధాని మోదీ తాను అమిత్‌షాతో మాట్లాడి కర్ణాటక పరిహారం గురించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సిఎం తెలియ జేశారు. సిఎం వెంట రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి కృష్ణ బైరేగౌడ ఉన్నారు.

# ఎర్రసముద్రంలో ఏకకాలంలో రెండు నౌకలపై దాడి


**సన, డిసెంబరు 19:** ఎర్ర సముద్రంలో హూతీ తిరుగుబాటుదారులు వాణిజ్య నౌకలే లక్ష్యంగా దాడులను మరింత తీవ్రం చేశారు. ‘స్వాన్ అట్లాంటిక్’ అనే వాణిజ్య నౌకపైకి యెమెన్‌లోని తమ ఆధీనంలో ఉన్న భూభాగం నుంచి ఓ డ్రోన్, యాంటీషిప్ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించారు. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. సరిగ్గా స్వాన్ అట్లాంటిక్‌పై దాడి జరిగే సమయంలోనే మరో బల్క్ కార్గో షిప్ ఎం/వి క్లారాకు అత్యంత సమీపంలో భారీ పేలుడు జరిగింది. ఈ రెండు దాడుల్లో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు తమకు సమాచారం లేదని యుఎస్ సెంట్రల్ కమాండ్ చెప్పింది. మరోవైపు హూతీ వర్గాలు మాత్రం ఈ నౌకలకు ఇజ్రాయెల్‌తో సంబంధాలు ఉండడంతోనే దాడి చేశామని వెల్లడించాయి. తాము చేసే కాల్స్‌కు నౌకలోని సిబ్బంది స్పందించకపోవడంతో బలప్రయోగానికి దిగినట్లు వెల్లడించాయి. కాగా స్వాన్ అట్లాంటిక్ నౌక నార్వేకు చెందినదిగా తెలుస్తోంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై చర్చించేందుకు అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్, టెల్ అవీవ్‌లో ఉన్న వేళ ఈ దాడి జరగడం విశేషం. దీనిపై ఆస్టిన్ స్పందిస్తూ, ఎర్ర సముద్రంలో నౌకలపై జరుగుతున్న దాడులపై చర్చించేందుకు పశ్చిమాసియాలోని రక్షణ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. నౌకల రక్షణ కోసం తాము ‘ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్’ను ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ బహుళపక్ష భద్రతా కార్యక్రమంలో వివిధ దేశాలతో సంయుక్త సముద్ర బలగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి ఎర్ర సముద్రంలో కార్యకలాపాలు పర్యవేక్షించే ‘టాస్క్ ఫోర్స్ 153’ నాయకత్వం వహిస్తుందని చెప్పారు. ఎర్ర సముద్రంలో ప్రయాణిస్తున్న వివిధ దేశాల నౌకలపై జరుగుతున్న క్షిపణి, డ్రోన్ దాడులను ఎదుర్కొనేందుకు, అంతర్జాతీయ చట్టాల ప్రకారం ప్రాంతీయ శక్తులు సమష్టిగా పోరాడాలని పేర్కొన్నారు. యెమెన్ నుంచి హౌతీ తిరుగుబాటుదారులు నిర్లక్ష్యంగా చేస్తున్న దాడులు వాణిజ్యానికి, నౌకల్లోని అమాయక సిబ్బందికి, అంతర్జాతీయ చట్టాలకు ప్రమాదకరంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ప్రారంభించిన




కార్యక్రమంలో బ్రిటన్, బహ్రెయిన్, కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్, నార్వే, సీషెల్స్, స్పెయిన్ భాగస్వాములు కానున్నాయి.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# రేలంగిలో సుబ్బారాయుడు షష్ఠి







అత్తిలి – డిసెంబర్ 19( ప్రభాత వార్త ): ఇరగవరం మండలం రేలంగి గ్రామం లో గల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వంశపారంపర్య ధర్మ కర్తలు బలిజేపల్లి వంశీయుల ఆధ్వర్యంలో కల్యాణోత్సవాలను నిర్వహిస్తున్నారు . పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవాలలో పాల్గొన్నారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం జరిపారు. .

## నిడదవోలు మండలంలో భగవద్గీత ప్రచారం



నిడదవోలు డిసెంబర్ 19 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం విజ్జేశ్వరంలో మార్గశిర ధనుర్మాసం సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి భగవద్గీత మరియు అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పవిత్రమైన మార్గశిర మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో దైవభక్తితో గ్రంథ పఠనం నిర్వహించి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ధ్యానంలో ఉండాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రైత్ర సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ అధ్యక్షుడు సభ్యులు శేఖర్ బాబు, పిఎస్ఎన్ మూర్తి, లోహిత, భరత్, రాణి, సంధ్యారాణి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

భీమవరం డిసెంబర్ 19 ప్రభాతవార్త : ఏసుక్రీస్తు ప్రేమ, దయ, గుణాలు ప్రజలందరి జీవితాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు – హైటీ కార్యక్రమం మంగళవారం స్థానిక విష్ణు కాలేజీ మిని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత విద్యార్థులు యేసయ్యను స్తుతిస్తూ పాడిన ప్రార్థన గీతాలు, నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాస్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి క్రిస్మస్ కేకును కట్ చేశారు. పాస్టర్లు, జిల్లా కలెక్టర్ పరస్పరం కేకును అందిపుచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాటాడుతూ ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, అనురాగాలు, ప్రజల మునగడ, జీవన శైలిని మార్చేశాయని చెప్పారు. క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. ప్రజల కొరకు ఆయన ప్రాణత్యాగం చేశారని, ప్రపంచ దేశాలన్నీ ఆయనను అనుకరిస్తున్నాయన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మానవుల





అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా తోడ్పాటు నందించాలన్నారు. ఆయన మార్గంలో క్రైస్తవ సంస్థలు ఎన్నో ఉచితంగా విద్యా, వైద్య, సామాజిక సేవలు అందిస్తున్నాయని వివరించారు. కుల, వర్గ భేదాలు లేకుండా క్రైస్తవులు మెలగడం సంతోషదాయకమన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రపంచమంతా జరుపుకుంటాయని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, త్యాగాలకు ప్రతీకగా ఏసుక్రీస్తు నిలిచారని భీమవరం ఆర్డిఓ కె.శ్రీనివాసులు రాజు అన్నారు. ఆయన బోధనలుఅనుసరణీయమన్నారు. అందరిలో శాంతి సమాధానం నెలకొల్పేందుకు ఏసుక్రీస్తు భూమిపై అవతరించారని పాస్టర్ రెవరెండ్ ప్రతాప్ అన్నారు. తదుపరి క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఎన్.కృపావరం, భీమవరం ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు, మునిసిపల్ కమీషనర్, 15 పాయింట్స్ మెంబర్ వి.ఎస్.వర ప్రసాద్, క్రిష్టియన్ కార్పోరేషన్ మెంబర్ పి.అనిత, రెవరెండ్ ప్రతాప్, రెవరెండ్ ఎ.డేవిడ్ రాజు, నళిని, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## మండల సరిహద్దుల్లో యదేచ్ఛగా పేకాట , కోడి పందాలు. 1.చోద్యం చూస్తున్న పోలీసులు.




ముదినేపల్లి డిసెంబర్ 19( ప్రభాతవార్త). తెలుగు రాష్ట్రాలలో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుని అట్టహాసంగా జరుపుకుని పండగలలో పెద్ద పండుగ చెప్పుకునే సంక్రాంతి పండుగ రాకముందే పేకాట, కోడి పందాల రాయుళ్లు మండల సరిహద్దులను టార్గెట్ గా చేసుకొని నిదేచ్ఛగా అడ్డు అదుపు లేకుండా పేకాట కోడిపందాలు నిర్వహిస్తున్నారు. మండలంలోని శివారు పెదపాలపర్రు, గుడివాడ సరిహద్దులలో అధికార పార్టీ నాయకులు అండదండలతో చెరువుగట్లపైనే లక్షల రూపాయలు పేకాటలు ఆడిస్తున్నారు అన్న సమాచారం మండలాల సరిహద్దులు కావడంతో పోలీసులకు వ్యవహారం పెద్ద తలనొప్పిగా మారుతుంది చివరికి లక్షల రూపాయలు పేకాట ఆడిస్తున్న వారు ముదినేపల్లి మండలం కు చెందిన వ్యక్తులేదని ఆరోపణలు అదేవిధంగా చెవురుపాలెం శివారు పెడన సరిహద్దులను టార్గెట్గా చేసుకొని ముదినేపల్లి మండలానికి చెందిన కొంతమంది పందెం రాయుళ్లు నిత్యం పందాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా వైవాక శివారు బంటుమిల్లి, ముదినేపల్లి సరిహద్దుల మధ్య నిత్యం కోడి పందాలు జరుగుతూనే ఉన్నాయి. పండుగ సమీపిస్తున్న తరుణంలో కత్తులు కట్టేవాళు ళ్ళ ఇప్పటికే పక్క మండలాల నుంచి కోడి కత్తులు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటికైనా పోలీసులు ఈ పేకాట శిబిరాల స్థావరాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉరివేసుకుని ట్రాన్స్ జెండర్ మృతి

అత్తిలి – డిసెంబర్ 19( ప్రభాత వార్త ): అత్తిలి మండలం తిరుపతి పురం రొయ్యల కంపెనీ లో పని చేస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ట్రాన్స్ జండర్ జానకి బెహ్రా ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు అత్తిలి ఏ ఎస్ ఐ కె . వెంకట్రావు తెలిపారు బెహ్రా తండ్రి చనిపోవటంతో తన ఇరువురు చెల్లెళ్లకు వివాహాలు చేసి అప్పుల పాలైందని తెలిపారు. 3 నెలల క్రితం తిరుపతి పురం వచ్చి రొయ్యల కంపెనీలో 2 నెలలు పని చేసి ఒరిస్సా వెళ్లిందన్నారు. 16 న తిరుపతిపురం వచ్చి అనారోగ్యం గా ఉందని 2 రోజులుగా పనిలోకి వెళ్లలేదన్నారు. 18 న కంపెనీ వాచ్మెన్ కుర్చీ కోసం వెతుకుతూ తూర్పువైపున గలామొదటి గది వద్దకు వెళ్లగా గడియ పెట్టి ఉందన్నారు. రంధ్రంలోనుండి చూడగా బెహ్రా ఉరివేసుకుని ఉన్నట్లు గుర్తించారు. పక్కనున్న కిటికీ తలుపులు తెరచి లోపలకు వెళ్లి చూడగా మృతి చెందినట్లు గుర్తించారు . బెహ్రా మేనమామ సప్రా బెహ్రా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు

## 1800 లేఅవుట్లు 60 ఇళ్లే నిర్మాణం



చాట్రాయి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : జగనన్న కాలనీల పేరుతో చాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీలు గాను1800 లేఅవుట్లు వేయగా కేవలం 60 మంది లబ్ధిదారులు మాత్రమే ఇల్లు నిర్మాణం చేపట్టారు. నిరుపేదలందరికీ ఇళ్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ఇళ్లస్థలాలను కేటాయించి ఇల్లు మంజూరు చేసినప్పటికీ కట్టేందుకు మాత్రం లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. కొన్ని గ్రామాలలో ప్రభుత్వ భూములను కేటాయించగా మరికొన్ని గ్రామాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మరీ ఇళ్ల స్థలాలను కేటాయించారు. ఇళ్ల స్థలాలు కోసం వందలాది మంది దరఖాస్తులు చేసుకోగా అసలైన అర్హులైన వారికి మాత్రమే ఇళ్లస్థలాలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అర్హులకు కేటాయింపు చేస్తే ఎందుకు ఇల్లు ఎందుకు కట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అవసరం లేని వారు కూడా ఇళ్ల స్థలాలను కేటాయించటం వల్లే ఇళ్ల నిర్మాణం జరగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు స్థలాలు కేటాయింపు చేస్తున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ వాస్తవ రూపంలో దానికి భిన్నంగా జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందువల్లే అన్ని గ్రామాలలో లేఅవుట్లు నిరుపయోగంగా మారాయని ప్రజలు అంటున్నారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ చాట్రాయి మండలంలో మాత్రం ఏ కాలనీలో సౌకర్యాలు కాన వచ్చిన దాఖలాలు లేవు. కొందరు అర్హులు కూడా ఇల్లు కట్టుకోవాలంటే ముఖ్యంగా నీరు, కరెంటు సౌకర్యం లేదనిఅందువల్లే వెనుకాడుతున్నట్లు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ఇల్లు ఇళ్ల స్థలాల కార్యక్రమం వాస్తవ రూపంలో ఆ స్థాయిలో కనబడటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఊరికి దూరంగా ఉన్నప్పటికీ ఇల్లు కట్టుకుందామని ఆలోచన ఉన్నా కరెంటు నీరు లేకుండా ఏ విధంగా నిర్మాణం చేసుకోవాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. జగనన్న కాలనీలో బోరు వెయ్యాలన్నా, పైపులైన్లు వేయాలన్నా కాంట్రాక్టర్లు ముందుకు రావటం లేదని తెలుస్తోంది. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కేటాయించిన ఇళ్ల స్థలాలు నిరుపయోగంగా మారేయని దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకుండా పనులు మొదలు పెట్టడం వల్లే కాంట్రాక్టర్లు ముందుకు రావటం లేదని గతంలో టెండర్లు వేస్తే టెండర్ దక్కించుకునేందుకు ఎగబడే వారిని నేడు పనులు గురించి ఆలోచించే కాంట్రాక్టర్లే లేకుండా పోయారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇక కరెంట్ విషయానికొస్తే ట్రాన్స్ కో అధికారులు అంచనాలు తయారు చేసి పైకం కట్టాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించినప్పటికీ పైసా కట్టకపోవడంతో ఒక స్తంభం కూడా వెయ్యని పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాలకులు స్పందించి పేదలు ఇల్లు కట్టుకునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఇల్లు ఉండి స్థలం పొందిన వారి వివరాలు సేకరించి వారి పట్టాలను రద్దుచేసి నిజమైన అర్హులకు అందజేయాలని ప్రజలు కోరుతున్నారు.

# భద్రత లేని చట్టాన్ని బలవంతంగా రుద్దొద్దు

## న్యాయవాదుల పోరాటం



నరసాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు మంగళవారం కూడా కొనసాగాయి.. ప్రజల ఆస్తులకు భద్రత లేని ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ నరసాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు...అనంతరం ప్రదర్శన గా వెళ్ళి స్థానిక అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు... ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కు చెందిన సీనియర్ మహిళా న్యాయవాదులు ఓసూరి జ్యోతిమాంగళ్య, రాయసం రాధారాణి,కొప్పిసెట్టి చిట్టిపద్మజ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల తీసుకు వచ్చిన భూహక్కు చట్టం ప్రజా వ్యతిరేకమైనదని తెలిపారు. అతి సంక్లిష్టమైన, సున్నితమైన భూ సమస్యల పరిష్కారం ప్రభుత్వం ఏర్పాటు చేసే ట్రిబ్యునళ్ళ వల్ల సాధ్యం కాదన్నారు.. ఈ చట్టం వల్ల అనవసరమైన వివాదాలు సృష్టించబడతాయన్నారు. అంతేకాకుండా నిజమైన భూ హక్కు దారులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని వారు తెలిపారు.. భూ హక్కు వివాదాలను సివిల్ కోర్టుల పరిధినుండి తప్పించినట్లయితే రాజకీయ పలుకుబడి వల్ల ప్రజలు సరైన న్యాయాన్ని పొందలేరని వారు వివరించారు.. అందువల్ల తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొప్పర్తి శిరీష, కురెళ్ళ అనూష,అడబాల సుజాత, కంభాల స్వర్ణ,ఆర్.రజని, అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, కార్యదర్శి ఆర్ జి కుమార్ కానూరి స్వామి నాయుడు తంగెళ్ళ వెంకటేశ్వరరావు, సరిపల్లి రామ సత్తెయ్య, ఎం.ఎస్.ఎస్.వి.రమణ,పోలిశెట్టి రఘురామారావు,






పోలిశెట్టి సూరిబాబు, పోలిశెట్టి బాబ్జీ, పు రెళ్ళ శ్రీనివాస్ జె.సైమన్ విజయ్ కుమార్, , నారిన శ్రీనివాస్, దొంగ నరసింహరాజు, ఉల్లంపర్తి సత్యనారాయణ, కురెళ్ళ సోమశేఖర్, గోడి సత్యనారాయణ, కొత్తపల్లి రమేష్, బళ్ళ శ్రీహరి, బసవా నమఃశివాయ,చెన్నూరి వెంకటేశ్వరరావు, నెక్కంటి క్రాంతి కుమార్, ఇ.జె.దాసు,కోటిపల్లి శ్రీనివాస మూర్తి, కొప్పర్తి వెంకట్, రంపా పుల్లాజీ, దొంగ సుభాష్, చేగొండి గణేశ్వరావు,పిట్టా సుందరబాబు,అందే రాజా,కటికల ఏసుబాబు, కొమ్మూరి నారాయణ మూర్తి, కె.అమరేశ్వరరావు, వేడపాటి గంగాధర రెడ్డి, ముత్యాల వెంకట సుబ్బారావు,మల్లాడి నాగరాజు,కొల్లి సుందర మాణిక్యాలరావు, సోడదాసి శ్రీధర్ న్యాయవాది గుమస్తాల సంఘ నాయకులు కురెళ్ళ పాండు రంగారావు, చిందాడి నిరీక్షణ రావు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా వుండాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం డిసెంబర్ 19 ప్రభాతవార్త సార్వత్రిక ఎన్నికలకు సర్వ సన్నద్ధంగా ఉండాలని నోడల్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి.మంగళవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి సంయుక్తంగా ఎన్నికల విధులకు నియమించిన 22 మంది జిల్లా నోడల్ అధికారులతో రానున్న ఎన్నికలలో చేపట్టవలసిన పనులపై క్షుణ్ణంగా అంశాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో పొరపాట్లకు తావులేని విధంగా అధికారులు అప్రమత్తతతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పొరపాటు అనే పదానికి తావు ఉండదని, చర్యలు తప్పకుండా ఉంటాయనే విషయం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. విధి నిర్వహణలో సందేహాలను, సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. చివరి వరకు వేచివుండే ధోరణి ఎన్నికలలో చర్యలకు దారితీస్తుందనే విషయాన్ని గుర్తించుకోవాలని హెచ్చరించారు. ఎన్నికలలో స్వీప్ యాక్టివిటీ ఎంతో కీలకమైనదని, అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత నోడల్ అధికారి కే సిహెచ్ అప్పారావును ఆదేశించారు. లా అండ్ ఆర్డర్, మ్యాన్ పవర్, ఈవీఎం, ట్రాన్స్పోర్ట్, ట్రైనింగ్, మెటీరియల్ మేనేజ్మెంట్లు, ఎంసిసి, ఎం ఎం సి టీంలు ఏర్పాటు, ఎన్నికల వ్యయం మానిటరింగ్, బ్యాలెట్ పేపర్, డమ్మీ బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్ లైన్ అండ్ కంప్లైంట్స్, కమ్యూనికేషన్ ప్లాన్, పోలింగ్ పర్సనల్ వెల్ఫేర్, పిడబ్ల్యుడి ఓటర్స్, వెబ్ కాస్టింగ్, అబ్జర్వర్లు, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, ఈ– రోల్ అండ్ గ్రీవెన్స్, రిపోర్ట్స్ అండ్ సర్క్యులర్స్, తదితర పనుల నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులకు వారు నిర్వహించాల్సిన విధులపై కలెక్టర్ విపులంగా వివరించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారుల నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులు బి. శ్రీమన్నారాయణ రెడ్డి, కెసిహెచ్ అప్పారావు,



ఆర్ వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, ఉమామహేశ్వరరావు, కే సిహెచ్ రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, టి.నాగేశ్వరరావు, జెడ్.వెంకటేశ్వరరావు, టి.శివరామ ప్రసాద్, ఏన్.సరోజ, లోకేశ్వరరావు, వైసిహెచ్ అప్పారావు, ఎన్నికల తహసిల్దార్ వై దుర్గా కిషోర్, డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల హరే రామ్ కు సతివియోగం



పెనుమంట్ర–ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ సతీమణి, సిపిఎం సానుభూతి పరురాలు ఆకుల నాగకుమారి (62) సోమవారం అర్ధరాత్రి పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువు గ్రామంలో ఆమె ఇంటి వద్ద గుండెపోటుతో మృతి చెందారు. ఈమెకు కుమార్తె, కుమారుడు కలరు. ఈమె అకాల మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈమె భౌతికకాయాన్ని కి మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈమె మృతి పట్ల సిపిఎం సీనియర్ నాయకులు రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ ఎస్), రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారామ్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి కృష్ణయ్య, ప్రభాకర్ రెడ్డి, సీనియర్ రైతు సంఘం నాయకులు కేశవరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి బి బలరాం, ఏలూరు జిల్లా కార్యదర్శి, ఏ రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, చింతకాయల బాబూరావు, సిఐటియు జిల్లా నాయకులు కే రాజా రామ్మోహన్ రాయ్, కేతా గోపాలన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తుగ నరసింహమూర్తి, ఏలూరు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఏ అజయ్ కుమారి, కే పద్మజ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు, నేతలు నాగేశ్వరరావు, గారా రంగారావు, పుల్లారెడ్డి, సుర్నీడి వెంకటేశ్వరరావు, కే సుబ్బరాజు, లక్ష్మీ కుమారి, నాగశెట్టి గంగారావు, కుడిపూడి నాగేశ్వరరావు, చింతపల్లి అప్పారావు, చిన్న వీరభద్రం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్, రైస్ మిల్లు సంఘం నాయకులు, సిపిఎం నాయకులు, సివిల్ సప్లైస్ కార్మికులు తదితరులు సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

## ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచే దిశగా ప్రత్యేక చర్యలు : హౌసింగ్ పిడి రవికుమార్




ప్రభాతవార్త–ఏలూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ శాతం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా స్వీప్ నోడల్ అధికారి, హౌసింగ్ పీడీ కె.రవి కుమార్ చెప్పారు. ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్ కె.ఖజావలి అధ్యక్షతన మంగళవారం ఉంగుటూరు మండలం నారాయణపురం శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో, విద్యార్థులచే "ఎలక్టరల్ లిటరసీ క్లబ్" నిర్వహణ నిమిత్తం వారికి అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్వీప్ నోడల్ అధికారి, హౌసింగ్ పీడీ కె.రవి కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందడమే కాకుండా ఓటు వినియోగానికి 'క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ స్వీప్)'లో భాగంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్ కె.ఖజావలి మాట్లాడుతూ యువ ఓటర్లు ఓటు హక్కు పొందడమే కాకుండా ఓటు హక్కు వినియోగంచుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇవియం తదితర ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవాలో విద్యార్థులకు వివరించారు. ఓటర్ల చైతన్య కార్యక్రమం పై చైతన్యం నిమిత్తము స్వీప్ కు సంబంధించిన ముగ్గులు చేబ్రోలు విఆర్ఏ సుబ్బలక్ష్మి వేశారు. తహశీల్దార్ కెవి.రమణారావు, డిగ్రీ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, ఎన్నికల డిటి, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్, నారాయణపురం పంచాయతీ కార్యదర్శి, విఆర్ఏలు, బిఎల్వోలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరవాలి



వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబరు 18 : అంగన్వాడీల నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో భిక్షాటన చేసి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ప్రయాణికులు, వ్యాపార షాపులు వద్దకు వెళ్లి ప్రభుత్వం మమ్మల్ని రోడ్డుమీద నిలబెట్టింది, మాకు సాయం చేస్తూ మా ఉద్యమానికి మద్దతునివ్వండి అంటూ అంగన్వాడీలు బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ అక్కచెల్లెమ్మల సంక్షేమమే నా ధ్యేయం అని చెప్పిన ముఖ్యమంత్రి గారు అంగన్వాడీలను ఈ స్థితికి తీసుకురావడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చిలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిల్లి ప్రసాద్, అంగన్వాడి నాయకులు పి నాగరత్నం, సత్యవతి, వై వెంకటలక్ష్మి, నిర్మల, శాంతి కుమారి తదితరులు నాయకత్వం పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే గెలుపు.

ముదినేపల్లి డిసెంబర్ 19( ప్రభాతవార్త). నియోజకవర్గం లోని ,కలిదిండి మండలం ,వెంకటాపురం గ్రామంలో జగనన్న శారద చారిటబుల్ ట్రస్టు ద్వారా చీరలు పంపిణీలో భాగంగా ఈరోజు కలిదిండి మండలంలో వెంకటాపురం గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరువీధుల శారద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు ,సీనియర్ నాయకురాలు తిరువీధుల శారద చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల మత పార్టీలకు అతీతంగా పేద మరియు వృద్ధ మహిళలకు సుమారుగా 250 చీరలను పంచడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గుడిపాటి శివరామకృష్ణ ,, గుడిపాటి మురళీకృష్ణ , ఆళ్ల సాయిబాబు, గంట వెంకయ్య, నందూరి పాము ,నాగబాబు తదితర పెద్దలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జగనన్న శారద ఫౌండేషన్ చేసే మంచి కార్యక్రమాలు జగనన్న ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు మరొకసారి గుర్తు చేస్తూసీఎం జగన్మోహన్ రెడ్డి గారిని సీఎంని చేయాలని కోరుకుంటూ ఆమె అందరికీ సందేశాన్ని ఇచ్చుకున్నారు.

## మక్కా యాత్రలో అల్లా అనుగ్రహంతో తిరిగి రావాలి : పెదబాబు



ప్రభాతవార్త–ఏలూరు :మక్కా యాత్రకు వెళ్తున్న ఒకే కుటుంబానికి చెందిన 6 గురు సభ్యులు అల్లా అనుగ్రహాన్ని పొంది తిరిగి రావాలని నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. నగరానికి చెందిన అబుభాయ్ కుటుంబ సభ్యులు 6 గురు మంగళవారం మక్కా, మదీనా, ఉమ్రా యాత్రలకు బయలుదేరుతున్న సందర్భంగా ఏలూరు అహేల్ సున్నతువాల్ జమాత్ ఆధ్వర్యంలో గొలుసుల పంజా దర్గాలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు హాజరై యాత్రలకు బయలుదేరిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇలియాస్ పాషా, సబ్బన శ్రీనివాస రావు,ప్రెసిడెంట్ సాబీర్ హుస్సేన్,ప్రచార కార్యదర్శి ఎండి ఇక్బాల్, సహాయ ప్రచార కార్యదర్శి ఎండి గాలబ్, పలువురు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు యంత్రాంగం సన్నద్ధం కావాలి : కలెక్టర్ వెంకటేష్

### -పాత నేరస్తుల సమగ్ర సమాచారాన్ని సేకరించండి : ఎస్పీ ప్రశాంతి
### -వృద్ధులు, వికలాంగులు ఇంటి వద్దనే ఓటు వినియోగించుకునే అవకాశం




ప్రభాతవార్త–ఏలూరు : సార్వత్రిక ఎన్నికలకు యంత్రాంగం పూర్తిగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ వే.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. అదేవిధంగా పాత నేరస్తుల కదలికలపై పూర్తిగా ఉంచడంతోపాటు వారి సమగ్ర సమాచారం సేకరించాలని జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి పోలీస్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఏలూరులోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు మరియు పోలవరం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశానికి కలెక్టర్ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్నికలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు అధికార యంత్రాంగం సంసిద్ధం కావాలని, గతంలో ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాలు, అతి సమస్యత్మక గ్రామాలలో గతంలో జరిగినటు వంటి కేసులలో ఎవరెవరు ముద్దాయిలుగా ఉన్నారు, వారిపై తీసుకున్నటువంటి చర్యలను గురించి ముందుగా సమాచారాన్ని సేకరించాలని ప్రతి ఒక్కరిపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి ఒక్కరు ఎన్నికల సందర్భంలో నిష్పక్షపాతంగా ఉద్యోగ నిర్వహణ చేయాలని చెప్పారు. రానున్న ఎన్నికలలో ఎలక్షన్ కమిషన్ వృద్ధులు, వికలాంగులు కోసం ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే లాగా సరికొత్త విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్లు వివరించారు. వృద్ధులు, వికలాంగులు కోసం వారి ఇంటి వద్ద పోలింగ్ స్టేషన్లో జరిగే విషయాలను ఏ విధంగా నిర్వహిస్తారో వారి ఇంటి వద్ద కూడా అదే విధంగా నిర్వహిస్తారని అట్టి సమయంలో పోలీసుల బాధ్యత మరింత ఎక్కువ ఉంటుందని అన్నారు. ఎన్నికలకు సమాయత్వం అయ్యే సందర్భంలో మద్యం, డబ్బు, మాదకద్రవ్యాల రవాణా జరిగే ప్రదేశాలను ముందుగా గుర్తించి ఒక మ్యాపింగ్ తయారు చేయాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన కేసులలో ఎక్కడెక్కడ జరిగింది అనే విషయాలపై ప్రత్యేకమైన కార్యాచరణను రూపొందించుకొని మ్యాపింగ్ తయారు చేయాలన్నారు. టర్న్ ఓవర్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ ద్వారా అధికార యంత్రాంగం ఆయా ప్రదేశాలలో ఓటును 50% కంటే దిగువ స్థాయికి నమోదైన విషయాలలో ఎందుకు ఓటింగ్ తక్కువ స్థాయిలో నమోదు అయిందనే దానిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైనటువంటి పోలీస్ బందోబస్తు కోసం ముందుగా పోలీస్ యంత్రాంగం ఎవరెవరిని ఎక్కడెక్కడ ఉపయోగించాలనే దానిపై ప్రత్యేకమైన కార్యాచరణలను రూపొందించుకోవాలని చెప్పారు. ఏలూరు జిల్లాలో ఎక్కడా రీపోలింగ్ కి ఆస్కారం ఇవ్వకుండా పటిష్టమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలు అతి త్వరలో జరిగే అవకాశాలు ఉన్న కారణంగా ప్రతి ఒక్కరు అతి జాగ్రత్తతో విధి నిర్వహణ చేయాలని ఏ చిన్న పొరపాటు జరిగిన అది సంచలనంగా మారే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఆధునిక ప్రపంచంలో జరిగే విషయాలను క్షణకాలంలో సోషల్ మీడియా ద్వారా ఎక్కువగా ప్రాచర్యం పొందుతున్నాయని ఇటువంటి వాటిల్లో అసత్య ప్రచారాలు ఎక్కువగా జరుగుతూ ఉన్నాయని వివరించారు. సోషల్ మీడియా మాధ్యమలలో వచ్చే విషయాలలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అసత్య ప్రచారాలను గురించి తెలుసుకొని మీడియా మాధ్యమాల ద్వారా తెలియజేయాలని కలెక్టర్ వెంకటేష్, ఎస్పి ప్రశాంతిలు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరు బాధ్యతతో ప్రమాదాల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని, ఒక్క మరణాన్ని తగ్గించగలిగినా ఒక కుటుంబానికి సహాయం చేసిన వారవుతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు ధరించడం వలన కలిగే లాభాలను గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ నేర సమీక్ష సమావేశం నకు అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి. భాస్కర రావు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్. సూర్య చంద్ర రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ బి.అది ప్రసాద్, ఏలూరు డీఎస్పీ శ్రీనివాసరావు, నూజివీడు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, ఎస్సి,ఎస్టీ డిఎస్పీ ఉమా మహేశ్వర రావు, ఎస్ఐబి డిఎస్పీ ఎం.రమేష్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బా రావు, దుర్గా ప్రసాద్, ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ సిసియస్, ఇన్స్పెక్టర్ లు, భీమడోలు, కైకలూరు రూరల్, పోలవరం, కుక్కునూరు, జీలుగుమిల్లి, సిఐలు మరియు ఎస్సైలు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.
పశ్చిమ గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577

## దువ్వలో శ్రీనివాసుని కళ్యాణం



అత్తిలి – డిసెంబర్ 19( ప్రభాత వార్త ): తణుకు మండలం దువ్వ గ్రామం లో హిందూ ధార్మిక పరిషత్ అద్వర్యం లో తిరుమల తిరుపతి దేవస్థానం వారు శ్రీనివాసుని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కల్యాణోత్సవాన్ని తిలకించారు.

## 462 వ రోజుకు చేరిన అన్న కాంటీన్ .



అత్తిలి – డిసెంబర్ 19 ( ప్రభాత వార్త ):అత్తిలి అన్నాక్యాంటేన్ 462 రోజు కు చేరుకుంది. అత్తిలి మాజీ చైర్మన్ పోలిశెట్టి.చంటి ,లక్ష్మి దంపతుల కుమారుడు గోపి , శిరీష ల 2 వ కుమార్తె తనిష్క దేవి పుట్టినరోజు సందర్బంగా పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మండల తెలుగుదేశం అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , బోడపాటి సూర్యచంద్రరావు , పోలిశెట్టి రంగారావు , చేకూరి రవి వర్రి శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్లు 6000 వికలాంగుల పెన్షన్లు 10000 పెంచాలి...



చింతలపూడి ప్రభాకర్ వార్త డిసెంబర్ 19.... సామ జిక పెన్షన్లు 6000 కు పెంచాలని వికలాంగులకు 10000 పెంచాలని సిపిఐ చింతలపూడి మండల కమిటీ ఆధ్వర్యంలో రేచర్ల గ్రామంలో సంతకాల సేకరణ చేసి అనంతరం సచివాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈరోజు పెరిగిన ధర వరల రీత్యా సామాజిక పెన్షన్లు 6వేలకు వికలాంగుల పెన్షన్ 10000 పెంచాలని అన్ని రాజకీయ పార్టీలు తమ తమ మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చాలని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు దంతా కృష్ణ శాఖ కార్యదర్శి విస్తరాకుల వెంకటేశ్వరరావు ఎస్ కే బడేషా కలగొట్ల వెంకటేశ్వరరావు జోన బోయిన పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి సమగ్ర శిక్ష ఉద్యోగ సిబ్బంది సమ్మె బాట

పెనుమంట్ర, డిసెంబర్–19, ప్రభాతవార్త: : పెనుమంట్ర మండలం సమగ్ర శిక్ష ఉద్యోగ సిబ్బంది ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు తమ న్యాయమైన కోరికల సాధనకు నాలుగు రోజుల నుండి పెన్డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 20వ తారీకు నుండి సమ్మెబాట కు సిద్ధమవుతున్నారు. ఈ సమ్మెకు యుటిఎఫ్, ఏపీటీఎఫ్, పి ఆర్ టి యు, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ సంపూర్ణ మద్దతును సమగ్ర శిక్ష ఉద్యోగుల కు తెలియజేసారు అదే విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయబద్ధమైన 15 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈనెల 20వ తేదీ నుండి పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రంలో జరగబోవు సమ్మెకు అన్ని మండలాల సమగ్ర శిక్షా సిబ్బంది హాజరు కాబోతున్నారు. పెనుమంట్ర మండల అన్ని విభాగాల సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొ%శీ%టున్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగ సిబ్బంది మాట్లాడుతూ సమగ్ర శిక్షా లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు అందరికి హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. గౌరవ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. అందరికి మినియం ఆఫ్ టైం స్కేల్, హెచ్ ఆర్ ఏ, డి ఎ అమలు చేసి, వేతనాలు పెంచాలన్నారు. ప్రస్తుతం ఉన్న పార్ట్ టైం విధానాన్ని రద్దు చేసి, ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేసి వేతనాలు పెంచాలన్నారు. ఔట్సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలోని మార్చి మినియం ఆఫ్ టైం స్కేల్ అమలు చేసి, వేతనాలు పెంచాలన్నారు. రూ.10 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాట్యుడి కల్పించాలన్నా తదితర డిమాండ్లు పరిష్కరించాలన్నారు.

## ఇరగవరం లో అంగన్వాడీల భిక్షాటన




అత్తిలి – డిసెంబర్ 19( ప్రభాత వార్త ):ఇరగవరం మండలంలో అంగన్వాడీల నిరాహార దీక్ష 8వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇరగవరం మండల కేంద్రంలో ప్రతి షాపు , ప్రతి ఇంటి దగ్గర ,రోడ్డు పైన వెళ్లే ప్రజానీకం దగ్గర అంగన్వాడిలు బిక్షాటన చేశారు. తమను ఆదుకుంటానన్నా ముఖ్యమంత్రి రోడ్లపైన అడుక్కునే విధంగా చేశారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఏ అజయ్ కుమారి ప్రభుత్వాన్ని విమర్శించారు. అధికారుల వైపు నుండి అనేక వత్తుడులు వచ్చినప్పటికీ అంగన్వాడి సెంటర్లను తాళాలు బద్దలు కొట్టినప్పటికీ సమస్యల పరిష్కరించుకునే వరకు పోరాటం ఆగేది లేదని మీ అక్క చెల్లెమ్మలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల లీడర్లు శ్యామల, ప్రభావతి, నాగమణి ,రూపవతి ,ముసలమ్మ, అనసూయ నాగలక్ష్మి అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్బారాయుడు గ్రామోత్సవం







అత్తిలి – డిసెంబర్ 19( ప్రభాత వార్త ):అత్తిలి లో గల సుబ్బరాయడు ఉత్సవాలు సందర్భంగా గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించిన వాహనంలో ఊరేగించారు. కోయ డాన్సులు , భేతాళ నృత్యాలు , తుమ్మెదల డాన్సులు , శక్తి వేషాలు , కోరాగేదెల విన్యాసాలతో ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ ఉత్సవాన్ని తిలకించారు.

## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి : పితాని



పోడూరు, డిసెంబర్ 19, ప్రభాత వార్త : వైస్సార్సీపీ ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలం లోని తాసిల్దార్ కార్యాలయ సమీపంలో ఏడు రోజులుగా అంగన్వాడీలు చేస్తున్నా నిరాహార దీక్షకు ఆయన మద్దతు తెలియజేశారు. అంగన్వాడీలకు జిల్లా అధ్యక్షులు రాజా రాంమోహన్ రాయ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ అక్రమంగా అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి, సచివాలయ సిబ్బందితో కేంద్రాలను తెలుస్తున్న వారిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వం దిగివచ్చి హామీలను నెరవేర్చే వరకు టిడిపి జనసేన మద్దతు అంగన్వాడీలకు ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే గ్రామాల్లో అంగన్వాడీలు బిక్షాటన చేసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, అంగన్వాడి అధ్యక్షులు రాజమణి, జీ ఉమాదేవి ఆర్. కుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# 8వ రోజు అంగన్వాడీల సమ్మె . బిక్షాటన....



చింతలపూడి ప్రభాత వార్త డిసెంబర్ 19 : ఎనిమిదవ రోజు అంగన్వాడీల సమ్మె చింతలపూడి మండల కేంద్రంలో ఉధృతంగా సాగింది. ఈరోజు అంగన్వాడీలందరూ ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫైర్ స్టేషన్ సెంటర్లో బిక్షాటన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల యడల కక్ష సాధింపు చర్యలు పడుతుందని, అంగన్వాడి సెంటర్ల తాళాలు రాత్రుల సమయంలో చట్ట విరుద్ధంగా సెంటర్ల తాళాలు బద్దలు కొట్టి అక్రమ మార్గంలో సెంటర్లలో ప్రవేశిస్తున్నారని రాబోయే కాలంలో దొంగలకు ఇది ఒక ఆదర్శవంతంగా ఉంటుందని అంగన్వాడి ప్రాజెక్టు యూనియన్ నాయకులు సరోజిని, మాణిక్యం, అంజమ్మ అన్నారు. ఈరోజు ఫైర్ స్టేషన్ సెంటర్లో అంగన్వాడిల ఎడల ప్రభుత్వ తీరుకు నిరసనగా బిక్షాటన కార్యక్రమం చేపట్టారు.ఈరోజు కార్యక్రమానికి శ్యామల, వెంకమ్మ, అంజలి, పాపారత్నం, విజయలక్ష్మి తది త్వరలో నాయకత్వం వహించారు. ఈరోజు శిబిరాన్ని మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలగా రవికుమార్ సందర్శించి అంగన్వాడీలకు మద్దతు తెలియజేశారు.

## మొండి గోడలతో దర్శనమిస్తున్న సచివాలయ భవనాలు
### - ఏళ్లు గడిచిన అడుగు ముందుకు పడని వైనం



చాట్రాయి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన సచివాలయాల భవన నిర్మాణాలు మొండి గోడలతో దర్శనమిస్తున్నాయి. చాట్రాయి మండలంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో సచివాలయాలు భవన నిర్మాణాలు ప్రారంభించగా కేవలం ఏడు గ్రామాల్లోని సచివాలయ భవనాలు పూర్తయ్యాయి. అట్టహాసంగా శంకుస్థాపన చేసినప్పటికీ మొండి గోడలతో దర్శనమిస్తున్నాయి. సచివాలయ భవనాలు నిర్మాణం ప్రారంభించి నేటికీ నాలుగేళ్లు కావస్తోంది. ఒక్కొక్క సచివాలయ భవన నిర్మాణానికి 45 లక్షలు మంజూరు చేసినప్పటికీ సగం బిల్లు కూడా రాకపోవడంతో చాలా గ్రామాల్లో మొండి గోడలతోనే ఉన్నాయి. అంతేకాకుండా రైతు భరోసా కేంద్రాలు కూడా అటహాసంగా కట్టడాలు మొదలుపెట్టినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందాన దర్శనమిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో గ్రామస్తులు భూములు దానంగా ఇచ్చినప్పటికీ నిర్మాణాలు పూర్తి చేయకపోవడంతో దాతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ తల్లిదండ్రుల పేరుతో భూములు ఇచ్చామని భవనాలు నిర్మాణాలు పూర్తిచేస్తే స్థల దాతలుగా మా తల్లిదండ్రుల పేర్లు ఉంటాయని ఆశించమని పలువురు అంటున్నారు. కొన్ని గ్రామాల్లో సచివాలయం భవనాలు ముందు గొడవలతో ఉండటంతో సంచార జీవులకు నివాసంగా మారాయి. సచివాలయ వ్యవస్థ గురించి ప్రభుత్వం ఎంతగానో ప్రచారం చేసుకున్నప్పటికీ ఆచరణలో దానికి భిన్నంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నంత అధికారులు స్పందించి భవన నిర్మాణాలు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

## అవమానాలు ఎదుర్కొంటున్న జనసైనికులు....వైసీపీలో చేరండి... తగిన గౌరవిస్తాం..



భీమవరం డిసెంబర్ 19 ప్రభాతవార్త : జనసైనికులను పవన్ కళ్యాణ్ మోసం చేశారని,చంద్రబాబు మర్డర్ చేసినా ఆ వయసులో ఆయన కాబట్టి మర్డర్ చేయగలిగారని, అంతేగాని ఆయన హత్య చేయడం తప్పు అని మాత్రం పవన్ కళ్యాణ్ చెప్పలేరని రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ వైఖరి పై మండిపడ్డారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉచిత వైద్యాన్ని 10 లక్షలు నుండి 25 లక్షలకు పెంచిన నేపథ్యంలో లబ్ధిదారులకు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో స్మార్ట్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్, చేగువేరా, మదర్ థెరిసా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహనీయుల ఫొటోలతో పవన్ కళ్యాణ్ జన సైనికులను ఆకర్షించారని, తీరా చూస్తే నేడు ఆ మహనీయుల చిత్రపటాల్లో చంద్రబాబును చూస్తూ జన సైనికులను పవన్ కళ్యాణ్ అవమాన పరుస్తున్నారని వ్యాఖ్యానించారు. చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ చేస్తున్న రాజకీయ తప్పిదాన్ని జన సైనికులు ప్రశ్నిస్తుంటే, ఆ తప్పులను సరి చేసుకోకుండా సొంత పార్టీ నాయకులను, కార్యకర్తలను వైసిపి కోవర్టుల్లా చూస్తూ జనసేన వదిలి వైసీపీలో చేరాలని ఆయన మాట్లాడటం చూస్తుంటే పవన్ కళ్యాణ్ జనసైనికులను వదులుకుంటాడు తప్ప చంద్రబాబును మాత్రం వదులుకోరని జన సైనికులు తెలుసుకోవాలని అన్నారు. జనసేన పార్టీలో ఉంటూ అవమానాలు ఎదుర్కొంటున్న జనసైనికులు, నాయకులు వైసీపీలో చేరాలని వారికి తగిన గౌరవిస్తామని, జన సైనికులకు వైసీపీ పార్టీ స్వాగతం పలుకుందన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని గత నాలుగున్నర ఏళ్ల కాలంలో కులాన్ని, మతాన్ని, రాజకీయాలను చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ఫలాలను అందించారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఒక హామీ ఇచ్చారు అంటే దానిని కచ్చితంగా నెరవేరుస్తారు అనేది జనసైనికులకు కూడా తెలుసునని, కాబట్టి ప్రజా సేవ చేయాలనుకునే జనసైనికులు తమ పార్టీలో చేరాలని, స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు.

## మీచౌంతుఫాన్ దెబ్బతిన్న పంటల వివరాలుసేకరించండి



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 19.... లింగపాలెం మండలంలో ని బోగోలు గ్రామంలో మీచౌంగు తుఫాన్ కు దెబ్బతిన్న పంటలన్నిటిని నమోదు ప్రక్రియ పూర్తిచేసి ప్రతి ఒక్క ఆర్ బి కే లో సోషల్ ఆడిట్ కొరకు లిస్టులన్నింటినీ ఈరోజు రేపు రైతులందరికీ అందుబాటులో ఉంచి వీరి నుండి అభ్యంతరాలు స్వీకరించడం జరుగును కావున రైతులందరూ వారి యొక్క పేర్లు మరియు మరియు బ్యాంక్ ఎకౌంట్లు విస్తీర్ణం ఆధార్ నెంబర్ అన్ని కూడా క్షుణ్ణంగా పరీక్షించుకొని ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకోవలసిందిగా కోరుచున్నాము మొత్తం దెబ్బతిన్న పంటలు విస్తీర్ణం హెక్టార్లలో 866. 87 హెచ్ క్యూ మొత్తం రైతుల సంఖ్య 1426ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం అధ్యక్షులు ఇనుకంటి రంగారావు వ్యవసాయ అధికారి కోటగిరి మురళీకృష్ణ కార్యదర్శి మహాలక్ష్మి రైతులు పాల్గొన్నారు

## మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు 108 ప్రదక్షిణలు చేసి, మొక్కుబడులు తీర్చుకున్నారు. అలాగే, తమలపాకులతో అష్టోత్తర పూజలు, వాహన పూజలను ఆలయ అర్చకులు జరిపించారు. కాగా, ఆలయానికి మధ్యాహ్నం 1 గంట వరకు వివిధ సేవల రూపేణా ఒక లక్షా నాలుగు వేల 100 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఆలయ ప్రకార మండపంలో సువర్చలా సమేత హనుమత్ కళ్యాణం నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు కార్యక్రమాలను పర్యవేక్షించారని ఆలయ ఈవో కొండలరావు తెలిపారు.

## డిమాండ్లు పరిశించే వరకు దీక్షలు తగ్గేదేలే.



ఉండి. డిసెంబర్19. ప్రభాత వార్త : అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారానికి 8 రోజుకు చేరుకున్నాయి. అంగన్వాడి పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని, సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని, వేతనం 26000 ఇవ్వాలని అంగన్వాడీలు పెద్ద ఎత్తున నిందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఎం చైతన్య సిహెచ్ కుసుమ ఝాన్సీ మేరీ మాట్లాడుతూ తమ న్యాయమే డిమాండ్లు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమ రూపంలో నిరసన దీక్షలు తగ్గేదేలే అని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో అంగన్వాడీల సత్తా ఏమిటో ఈ ప్రభుత్వానికి చూపెడతామని హెచ్చరించారు. తమ కోర్కెలు గొంతెమో కోర్కెలు కాదని విన్నవించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయమంటున్నామని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జగన్ ప్రభుత్వం అంగన్వాడీలను మోసం చేసిందని విమర్శించారు ఈ కార్యక్రమంలో ఎం. ఝాన్సీ, బి. సుబ్బలక్ష్మి, ఎం, మేరీ, మరియమ్మ, రాణి ,సత్తివేణి, గోవిందకుమారి, ఎలీషా, రాణి, సిట్టి మరియమ్మ, స్వర్ణకుమారి, దుర్గా, దేవి, హేమ, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీ టీచర్స్



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 19... కార్యకర్తల తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని నిరసన ఎనిమిదో రోజుకు చేరుకుంది తాసిల్దార్ మురళీకృష్ణ సిబ్బంది పోలీసు సిబ్బంది వచ్చి అంగన్వాడి సెంటర్ తాళాని పగలగొట్టే ప్రయత్నం చేశారు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ సమస్యలు పరిష్కరించే వరకు తలలు పగల గొట్టే పరిస్థితి లేదని అంగన్వాడి టీచర్స్ అడ్డుకున్నారు అధికారులు ఎంత ప్రయత్నించినా టీచర్స్ మాత్రం ఒప్పుకునేది లేదని నినాదాలు చేశారు సుమారు రెండు మూడు గంటలు అనంతరం తాసిల్దార్ తన సిబ్బందితో వచ్చి అంగన్వాడి సెంటర్ తాళాలు పగలగొట్టి స్వాధీనం చేసుకున్నారు

## ల్యాండ్ టైటిలింగ్‌ను రద్దు చేయాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రిలే నినరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షల్లో న్యాయవాదుఉల పీఎస్ఆర్‌కే.లక్ష్మణరావు, పాములపాటి వెంకట కృష్ణారెడ్డి, పిల్లి పెద్దిరాజు, కాకి జెన్నీ పాల్గొన్నారు. న్యాయవాదుల దీక్షలకు జనసేన సభ్యులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు తల్లాడి అశోక్‌కుమార్, కార్యదర్శి ఏవీవీ.భువనేశ్వరి, మానికల సూరిబాబు, టీఎస్ఎన్.మూర్తి, ఎన్‌వీబీఎల్.ఆచారి, ముళ్ళపూడి శ్రీనివాసరావు, జీవీవీఆర్.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు భీమవరం తెదేపా మద్దతు



భీమవరం డిసెంబర్ 19 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలో అంగన్వాడి ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మెకు భీమవరం తెలుగుదేశంపార్టీ నాయకులు సంఘీభావంగా మద్దతు తెలియజేశారు. అంగన్వాడి ఉద్యోగుల నిరసన ప్రాంగణం వద్ద టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ గత ఏడు రోజులుగా అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించమని రాష్ట్ర ప్రభుత్వంపై సమ్మె చేస్తున్న అంగన్వాడీల పోరాటాన్ని అణిచివేస్తూ వారి డిమాండ్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్ కి తగిన గుణపాఠం రానున్న ఎన్నికలలో చెప్పనున్నారని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లను సమస్యలను పరిష్కరించకపోగా వారి కార్యాలయాల తాళాలను పగలగొట్టడం జగన్ అరాచక పాలనకు నిదర్శనమని తెలుపుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి మాజీ కౌన్సిలర్లు ఎద్దు ఏసుపాదం ఎండి నౌషాద్ మైలాభత్తుల ఐజాక్ బాబు టిడిపి నాయకులు నేదునూరి గంగాధర్ తిలక్ దొంగ వెంకటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాల వద్ద పంట నష్టం అంచనాలు ప్రదర్శన

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలంలో పంట నష్టం సర్వే చేసి, నష్టపోయిన పంట వివరాల జాబితాలు ఆర్‌బీకేలు, సచివాలయాల వద్ద ప్రదర్శించినట్లు మండల వ్యవసాయాధికారి పోశారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 19, 20, 21వ తేది మూడ్రోజుల పాటు ఈ జాబితా ప్రదర్శించనున్నట్టు తెలిపారు. పంట నష్టం వాటిల్లి పేరు లేని రైతులు సమీపంలోని వీఏఏ, ఆర్‌బీకేలను సంప్రదించాలని సూచించారు.

## ఎనిమిదవ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె




నిడమర్రు, డిసెంబరు 19, ప్రభాతవార్త : మండల కేంద్రమైన నిడమర్రులో మంగళవారం ఎనిమిదవ రోజు అంగన్‌వాడీల సమ్మె కొనసాగింది. తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉంగుటూరు అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారికి మద్దతుగా ఉంటామన్నారు. అనంతరం కొంగు పట్టి బిక్షాటన చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కే.జయమ్మ, ఎన్.పార్వతి, సుభాషిణి, సత్యవేణి, ఈశ్వరి, రసూల, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ కొదమ జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అభివృద్ధి విషయాలపై సభ్యులు చర్చించారు. పంగిడిగూడెం గ్రామంలోని సమస్యలపై సర్పంచ్ వెంకటేష్ సమావేశంలో ప్రస్తావించారు. ఎమ్పీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యకు పరిష్కారం.

### - కృషి చేసిన గ్రామ సర్పంచ్ మద్దిపాటి నాగమణి



ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 19 :గత పది సంవత్సరముల నుండి ఉంటున్నటువంటి విద్యుత్ సమస్య కు పరిష్కారం దిశగా సరా వేగంగా జరుగుతున్న విద్యుత్ పనులను మంగళవారం అచ్యుతాపురం సర్పంచ్ మద్దిపాటి నాగమణి పరిశీలించారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అచ్యుతాపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీరంగపట్నం, త్రినాథపురం ,గ్రామాలలో వ్యవసాయ ,మంచినీటి వంటే ,పనులకు చుట్టుప్రక్కల ఉన్న బోడిగూడెం, జగన్నాధపురం ,ఉపా విద్యుత్ కేంద్రాల నుంచి పి దర్లు ద్వారా విద్యుత్ సరఫరా అయ్యేదనే వర్షాకాలంలో వచ్చిందంటే తుఫాను అల్పపీడనం వంటి విపత్తులు వచ్చినప్పుడు విద్యుత్తు సమస్య అధికంగా ఉండేదని అన్నారు .కనీసం గృహ విద్యుత్ కొయ్యలగూడెం సబ్‌స్టేషన్ నుంచే సరఫరా అయ్యే కరెంట్ రెండు రోజులకోసారి ఉండేదని, పిల్లలు ,వృద్ధులు ,అనేక ఇబ్బందులకు గురయ్యేవారని సర్పంచ్ మద్దిపాటి నాగమణి ఎంపిటిసి మందపాటి కుమారి ,ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దృష్టికి ,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డి ఈ ఏఈ వంటి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళగా ఎమ్మెల్యే ఉన్నతాధికారుల కు సమస్యను పరిష్కరిం చే దిశగా ఆదేశాలు ఇవ్వడంతో తో 24 గంటల కరెంటు సరపర పనులు జరుగుతున్నాయని అన్నారు .మూడు గ్రామాల ప్రజలు సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలందరు వార్డు మెంబర్లు కృతజ్ఞతలు తెలియజేశారు .

## అంగన్వాడీలు న్యాయమైన కోరికల కోసం భిక్షాటన



పెనుమంట్ర, డిసెంబర్–19, ప్రభాతవార్త: అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా అంగన్వాడీలు బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. శిబిరం వద్దకు వచ్చిన సిఐటియు పెనుగొండ మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారవు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా పెనుమంట్ర సీడీపీఓ కారుపై వచ్చి సెంటర్ల లో స్టాకు దింపాలని తాళాలు ఇవ్వాలని పెనుగొండ మండల అంగన్వాడీ లను ఫోన్లలో వేధిస్తున్నారని అన్నారు. అంగన్వాడి సెంటర్ల వద్దకు వెళ్లి తాళం పగలగొట్టే సందర్భంలో లబ్ధిదారులు అడ్డుకుంటున్నారని వాపోతున్నారని అన్నారు. రాని తాళాన్ని రంపపు బ్లేడుతో వాలంటీర్ల సహకారంతో కోయించి వేసి సెంటర్లు స్వాధీన పరుచుకుంటున్నారని అన్నారు. డ్వాక్రా మహిళలతో, మధ్యాహ్న భోజన పథక కార్మికులతో వంటలు చేసి లబ్ధిదారులకు వండి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం విచ్చిన్నం చేయాలని చూస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. అంగన్వాడీల న్యాయమైన కోరికలను ప్రభుత్వం తక్షణం నెరవేర్చాలని, చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిలు తో పాటు ఎస్ .వెంకటేశ్వరరావు మాదాసు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పంపిణీ



వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 19: మండలంలోని రాయకుదురు, కొణితివాడ ఉన్నత పాఠశాలల్లో బ్రహ్మర్షి పితామహ పత్రీజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రెండు లక్షల మొక్కలు నాటాలనే సంకల్పంతో బృందావనం ప్రేమికులు మరియు పిరమిడ్ స్పిరిచ్యువల్ సోసైటీ ఆధ్వర్యంలో పిల్లలందరికి మొక్కలు పంపిణీ చేసారు. ఈసందర్భంగా విద్యార్దినీ విద్యార్థులకు పర్యావరణం–మొక్కల పెంపకం అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాసరావు, మండా రామకృష్ణలు మాట్లాడుతూ మొక్కలను శ్రద్ధగా పెంచి భావి తరాలకు మనం ఆదర్శంగా నిలవాలని, ప్రతి విద్యార్థి ధ్యానం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ప.గో.జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ కో ఆర్డినేటర్ కె.వి.డి.ప్రసాద్, చివటం నాగేంద్ర, కె.మోహన్, ఎన్ సుబ్బరాజు, పి.బాబి, అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



పెనుమంట్ర, డిసెంబర్–19, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుగొండ భాష్యం పాఠశాలలో మంగళవారం విద్యార్థులంతా క్రిస్మస్ వేడుకలను ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులంతా జీసస్ పుట్టుకను తెలియజేసే పశువుల పాకను నిర్మించి, ప్రార్థనలు నిర్వహించి,ఆలాపనలు చేశారు. జీసస్ పుట్టుకని తెలుపు కథనాలతో ఆడి–పాడి అలరించారు. శాంతాక్లాజ్ వేషధారణలోని చిన్నారులు భాష్యం వారి క్రిస్మస్ చిరుకానుకను విద్యార్థులందరికీ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకట అప్పారావు మాట్లాడుతూ జీసస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, శాంతియుతంగా పరోపకార తత్వాన్ని కలిగి ఉండాలని అన్నారు. హాని కలిగించిన వారిని సైతం గుండెలకు హత్తుకునే ఉన్నతుడిగా జీసస్ చరిత్ర నిలిచిందని అన్నారు. ప్రపంచంలోని ప్రజలలో శాంతి, సౌభ్రాతృత్వం పెంచడమే ఈ క్రిస్మస్ పండుగ అంతరార్థమని అన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశం–ఒక మతాన్ని ఇంకొకరు గౌరవించుకుంటూ, అన్నదమ్ముల వలె మెలగాలని కోరారు. ఏ మతమైనా పరోపకారమే పరమధర్మం అని బోధిస్తుందని గుర్తు చేశారు. ప్రతి మనిషిలోను భగవంతుడు ఉంటాడని,మనం చేసే గొప్పపనులే మనల్ని దేవున్ని చేస్తాయని అన్నారు. అనంతరం అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ ఏ.శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ, ఉపాధ్యాయ–ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల బిక్షాటన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జంగారెడ్డిగూడెంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర కమిటి సభ్యులు సరియం రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన సభలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బుచ్చిబాబు, జనసేన నాయకులు మేకా ఈశ్వరయ్య, సీపీఎం నాయకులు చల్లారి మాణిక్యాలరావులు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వెట్టి సుబ్బన్న, కారం రాఘవ, నాయకులు వలవల తాతాజీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పేదలకు గొప్పవరం

### - జడ్పిటిసి గుంటూరి పెద్ది రాజు



పోడూరు డిసెంబర్ 19, ప్రభాత వార్త : బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరోగ్యం కొరకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా మరింత మేలు చేస్తుందని జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు అన్నారు. మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అధ్యక్షతన, సర్వసభ్య సమావేశం నిర్వహించారు .ఈ సమావేశమునకు మండల స్థాయి అధికారులు పాల్గొని తమ శాఖలపై జరుగుతున్న జరగబోయే పనులను గురించిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ వైద్యం ఖర్చును 25 లక్షల వరకు పెంచడం చాలా గొప్ప విషయమని అన్నారు. అలాగే రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా పంటను విక్రయించవచ్చని, రాబోయే దాల్వా పంటకు ప్రతి ఎకరాకు నీరు అందించే బాధ్యత శ్రీరంగనాథరాజు తీసుకున్నారని అన్నారు. అనంతరం ఎంపీడీవో డి సుహాసిని ఆధ్వర్యంలో జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు చేతుల మీదుగా క్రిస్మస్ కేకును కట్ చేయించి,ముందుగానే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థులకు పతాకాలు



భీమవరం డిసెంబర్ 19 ప్రభాతవార్త భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజయవాడ విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జేఎన్టీయూకే సెంట్రల్ జోన్ ఫెన్సింగ్ పోటీల్లో పలు పథకాల సొంతం చేసుకున్నారు. ఈసీఈ ఫైనలియర్ విద్యార్థి ఎం వెంకటేష్ ఫాయిల్ విభాగంలో బంగారు పతకం మెకానికల్ ఇంజనీరింగ్ మూడో సంవత్సరం విద్యార్థి ఏం లీలా కృష్ణ సాబిరి విభాగంలో సిల్వర్ మెడల్, సాధించారు. బంగారు పతకం సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను ఈనెల 25 నుండి మహారాష్ట్ర ఔరంగాబాద్ లో జరిగే సౌత్ వెస్ట్ జోన్ పోటీలకు జే ఎన్ టి యు కె టీం తరఫున ఆడనున్నారు. మూడో సంవత్సరం ఈసీఈ విద్యార్థి సుభాష్ చంద్ర కుమార్ ఎప్పి విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. అదేవిధంగా మెకానికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి జాన్ డేవిడ్ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ చెన్నైలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో జేఎన్టీకే తరఫున పాల్గొనే టీంలో ఎంపిక చేశారు. జేఎన్టీయూకే సెంట్రల్ జోన్ పోటీల్లో విజయం సాధించడమే కాకుండా జేఎన్టీయూకే తరఫున సౌత్ జోన్ కు ఎంపికైన క్రీడాకారులను కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాద్ రాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ, కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు రామరాజు, ఎస్వి రంగరాజు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ సత్యనారాయణ రాజు, డాక్టర్ కే హరి మోహన్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

## జెడ్పీహెచ్‌లో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఎనిమిది, తొమ్మిది తరగతులకు చెందిన 46మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు హాజరయ్యారు.

# స్వశక్తితో ఎదిగిన వ్యాపార సామ్రాజ్యులు


గజల్

ఆంత్రప్రెన్యూర్‌షిప్.. అంటే వ్యాపారం మొదలు పెట్టడం మాత్రమే కాదు! ఆలోచనతో మెప్పించాలి. దాన్ని విజయ తీరాలకు నడిపించాలి. దీనిలో ప్రధాన పాత్ర నాయకత్వానిదే. అలా తమ ఆలోచనను ముందుకు తీసుకెళ్లి విజయవంతమైన నాయకురాళ్లు వీళ్లు. హురున్ ఇండియా స్వశక్తితో ఎదిగిన మహిళల జాబితాకెక్కిన అతిపిన్న వ్యాపార సామ్రాజ్ఞులు.

**బిడ్డ కోసం ఆలోచిస్తే...** రోజుకు రూ.1200 ఒకప్పుడు గజల్ అలఘ్ జీతం. అప్పుడు అమ్మను ఆనందంగా షాపింగ్‌కు తీసుకెళ్లడం. భర్తతో సంతోషంగా జీవించడంపైనే దృష్టంతా. తనది హరియాణ. పంజాబ్ యూనివర్సిటీ నుంచి బిసిఎ, న్యూయార్క్ అకాడమీ ఆఫ్ ఆర్ట్ నుంచి మోడరన్ ఆర్ట్‌లో కోర్సునీ పూర్తిచేశారు. కార్పొరేట్ ట్రైనర్‌గా కెరియర్ ప్రారంభించారు. అప్పటిదాకా వ్యాపార ఆలోచనే లేదు. అమ్మయ్యాక మాత్రం తన ప్రపంచమంతా బాబే! వాడికేమో బేబీ ఉత్పత్తుల్లో రసాయనాల కారణంగా అలర్జీ మొదలైంది. ఎంత ప్రయత్నించినా సహజ ఉత్పత్తులే దొరకలేదు. దీంతో సొంతంగా పరిశోధించి రసాయనాల్లేని ఉత్పత్తుల తయారీ ప్రారంభించారు. తన పిల్లలు సరే.. ఇతరుల పరిస్థితును ఆలోచించాక 2016లో భర్తతో కలిసి 'మమా ఎర్త్' ప్రారంభించారు. తర్వాత స్కిన్‌కేర్, బ్యూటీ ఉత్పత్తులనూ అందుబాటులోకి తెచ్చారు. ఆసియాలోనే తొలి 'సేఫ్టీ మాన్యుఫాక్చర్డ్ సర్టిఫైడ్ బ్రాండ్'గా నిలిపారు. ఆన్‌లైన్ సేవలతోపాటు దేశవ్యాప్తంగా స్టోర్లనీ తెరిచారు. ' మా ప్రతి ఉత్పత్తినీ స్వయంగా ప్రయత్నిస్తా. నా పిల్లలకు ఉపయోగించను అన్న దేన్నీ మార్కెట్‌లోకి ప్రవేశపెటాన'నే 35 ఏళ్ల గజల్ పార్చ్యూన్, ఫోర్బ్స్ 'శక్తిమంతమైన మహిళ' జాబితాల్లో నిలిచారు. షార్క్‌ట్యాంక్ ద్వారా పలు సంస్థల్లో పెట్టుబడులూ పెట్టారు. తాజాగా ఐపిఓకి తన సంస్థ విలువ రూ.9800 కోట్లు.

**ఆటకు బాధ్యతను జోడించి...** ప్రముఖ సంస్థల్లో ఉద్యోగం.. మంచి సంపాదన ఉంటే స్థిరపడిపోయాం అనిపిస్తుంది. సామ్యసింగ్ రాథోడ్ మాత్రం ఎప్పుడూ కొత్తగా ప్రయత్నిం చాలంటారు. ఢిల్లీకి చెందిన ఈమె సైకాలజిస్ట్. యూనివర్సిటీ ఆఫ్‌మాంచెస్టర్ నుంచి పిజి పూర్తిచేశారు. మూడేళ్ల కార్పొరేట్ జీవితాన్ని కాదని.. జోరూమ్స్, జోస్టెల్ సంస్థల్లో భూగస్వామురాలయ్యారు. అప్పుడే కొత్తగా ప్రయత్నించా లంటారు. డిల్లీకి చెందిన ఈమె సైకాలజిస్ట్. యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్ నుంచి పిజి పూర్తిచేశారు. మూడేళ్ల కార్పొరేట్ జీవితాన్ని కాదని.. జోరూమ్స్, జోస్టెల్ సంస్థల్లో భాగ స్వాముురాలయ్యారు. అప్పుడే ఆమెను గేమింగ్ రంగం ఆకర్షించింది. దీంతో 2018లో స్నేహితుడితో కలిసి 'విన్‌జో' ప్రారంభించారు. నిజానికి దానికంటే ముందు.. దేశంలో ఎన్నో యాప్‌లున్నా కొద్దికాలానికే ఎందుకు వెనుదిరుగుతున్నాయని సౌమ్య పెద్ద పరిశోధనే చేశారు. భాషే పెద్ద అడ్డంకి అని తెలిశాక స్థానిక భాషల్లో ఆటలను అందుబాటులోకి తెచ్చారు. అదేమో విజయం సాధించి.. పెట్టుబడులను ఆకర్షించింది. మూడేళ్లలోనే ధోనీతో ప్రకటనలు చేయించే స్థాయికి ఎదిగారు. 'లాభాలే ప్రధానమని ఆలోచించలేదు. అందుకే గేమ్


సౌమ్య

ప్లాట్‌ఫామ్‌లో రకరకాల చెక్ పాయింట్స్‌ను ఏర్పాటు చేశాం. 2 గంటల కంటే ఎక్కువ సమయం కేటాయిస్తే హెచ్చరిస్తాం. ఉచిత ట్యూటోరియల్స్‌నీ అందించాం. అందుకే పది కోట్ల మందికి చేరువయ్యాల'నే 35 ఏళ్ల సౌమ్య లక్షలమంది ఇన్‌ఫ్లుయెన్సర్లకీ ఉపాధినిస్తున్నారు. హురున్, ఫోర్బ్స్ జాబితాల్లోనూ స్థానం సంపాదించారు. తన సంస్థ విలువ రూ.3వేల కోట్లకు పైమాటే.

**ఆహారం, అంత్రప్రెన్యూర్‌ని చేసింది...** 'ఓటమిని అంగీకరించ డానికి వెనకాడొద్దు.. అప్పుడే గెలుపు వరిస్తుందంటారు 36 ఏళ్ల రాజోషి ఘోష్, ఆ తీరే ఆమెను యూనికార్న్ సంస్థ


రాజోషి

'హసుర'కి అధినేత్రిని చేసింది. తనది బెంగళూరు. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ నుంచి కంప్యూటేషనల్ జీనోమిక్స్‌లో డిగ్రీ పూర్తయ్యాక రాజోషి బయోఇన్ఫర్మాటిక్స్ రిసెర్చర్‌గా చేరారు. కానీ అది తనకు ఆసక్తిగా అనిపించలేదు. దీంతో ఆదరణ పెరుగుతున్న టెక్నాలజీ, బిజినెస్ స్కిల్స్ కోర్సులు చేసి, చెన్నూ వచ్చారు .కొన్ని సంస్థలకు టెక్నికల్ సేవలందించారు. తను భోజన ప్రియురాలు. కానీ స్థానిక రుచులను ప్రయత్నించే వీలే చిక్కలేదు. ఆన్‌లైన్ సేవల కోసం వెదికినా దొరకలేదు. దీంతో తనే సొంతంగా 'ఫైండ్ ఎ కడాయి' ప్రారంభించారు. యాప్‌లో లోపాలను సరిదిద్దడానికి స్నేహితుడు తన్మయ్ సాయం కోరారు. అది విజయవంతం అవడంతో ఇద్దరూ కలిసి 34 క్రాస్ ప్రారంభించారు. దాని ద్వారా కొంత మొత్తం తీసుకొని ఎన్నో సంస్థలకు యాప్‌ల పరంగా సాయ మందించారు. దీన్నే వ్యాపారంగా మలిస్తే అన్న ఆలోచన వచ్చింది రాజోషికి. అలా 2017లో 'హసుర' ప్రారంభమైంది. స్టార్టప్‌లకు కన్సల్టేషన్ అప్లికేషన్ తయారీ వంటివన్నీ చేస్తుంది సంస్థ. కొత్త ఆలోచనతో పెట్టుబడులు ఆకర్షించడమే కాదు. గత ఏడాది 'హసుర' యూనికార్న్ హోదానీ దక్కించుకుంది. ❑

# 4వ పాశురం

**ఆళి మళైక్కణ్ణా! ఒన్రు నీ కూకరవేల్,**
**ఆళియుళ్ పుక్కుముకన్దు కొడార్తేఱి**
**ఊళిముత్వన్ ఉరువమ్బోల్ మెయ్‌కఱుత్తు**
**పాళియన్దోలుడైప్పఱ్పనాపన్‌కైయిల్**
**ఆళాపోల్ మిన్ని వలమ్బురిపోల్ నిన్డతిర్‌న్దు**
**తాళాదే శార్ఙ్గముదైత్త శరమళై పోల్**
**వాళవులకినిల్ పెయ్‌తిడాయ్, నాంగళుమ్**
**మార్గళి నీరాడ మకళ్‌న్దేలో రెమ్బావాయ్ .**



## తిరుప్పావై

**భావం :** వరుణదేవుడు గంభీరస్వభావము కలవాడు. సముద్రములోని నీటిని పీల్చుతాడు. ఆకాశమును అధిరోహిస్తాడు. నీలిమేఘశ్యాముడు సర్వవ్యాపి. విశాలమైన సుందర భుజములు గలవాడు. పద్మనాభుడు. అతని చేతిలోని చక్రమువలె ప్రకాశించునట్లుగా మెరయాలి. పాంచజన్యము చేయు శబ్దములా ఉరుమాలి. దక్షిణబాహువునగల సుదర్శన చక్ర మువలె మెరయాలి. శార్‌జ్ఞమునుండి వెలువడు బాణములవలె ఆలస్యముకాకుండ వర్షించాలి. లోకములు సుఖించాలి. సంతోషంగా ఆ వర్షములో మార్గ శిర స్నాముచేద్దాం అనుచు గోపికలను రండి అంటు కోరుతున్నది.

**ఫలం :** 'సత్సంగం లభిస్తుంది ' ❑

# ముందే మాట్లాడుకోవడం మంచిది

**భార్యాభర్తల మధ్య ఎంత ప్రేమైనా ఉండొచ్చు. కానీ కొన్ని హద్దులు మాత్రం తప్పనిసరిగా ఉండాలి. అవే భవిష్యత్తులో మీరు ఇబ్బందుల బారిన పడకుండా చూస్తాయి.**



- పెళ్లి నిశ్చయం అవగానే అతనితో ప్రతి చిన్న విషయాన్నీ చర్చించడం మొదలు పెడుతున్నారా? ఈ తీరు సరి కాదు. అప్పటికి అవి సంతోషంగా అనిపించినా తర్వాత అవే సమస్యలుగా మారతాయి. మన ఇష్టాయిష్టాలను పంచుకోవడంలో తప్పులేదు. కానీ మన గతం గురించి పూసగుచ్చినట్లు ప్రతిదీ చెబితే భవిష్యత్తులో వైవాహిక జీవితంలో సమస్యలు తతెత్తవచ్చు.
- మీ బలహీనతలను అవతలి వారితో విపులంగా పంచుకోవడమూ మంచిది కాదు. భవిషత్తులో అవే వారికి ఆయుధాలుగా మారతాయి.
- మనమధ్యలో డబ్బు ప్రస్తావన రాకూడదు లాంటి మాటలు పక్కనపెట్టి.. ఆర్థికాంశాల గురించి తప్పనిసరిగా మాట్లాడుకోవాలి. జీతం.. ఖర్చులు వంటివి ముందుగానే ప్రణాళిక వేసుకుంటే మంచిది. ఇద్దరూ ఉద్యోగస్థులైతే ఇంటిపని పంచుకోవడం వంటివి చర్చించుకోవడం తప్పనిసరి. అవతలి వ్యక్తి వీటికి సానూలంగానే ఉన్నారా తెలుసుకోండి. లేదంటే పెళ్లి తర్వాత చిన్న విషయాలు అనుకున్నవే పెద్దగా మారి ఇబ్బందులు తెచ్చిపెడతాయి. ❑

# మెనోపాజ్ దశలో బరువు తగ్గేందుకు !

చాలామంది మహిళలు మెనోపాజ్ దశలో బరువు పెరగడం సహజం. శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల స్థాయులు తగ్గిపోవడం, వయసు పెరిగే కొద్దీ కండరాల దారుఢ్యం తగ్గి.. శరీరంలో కొవ్వు పేరుకుపోవడం మొదలైన కారణాలే ఈ సమస్యకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. అలాగే వయసు పైబడే కొద్దీ శరీరంలో జీవక్రియల రేటు మందగించడం వల్ల క్యాలరీలు కరిగించే శక్తి కూడా రోజు రోజుకీ క్షీణిస్తుంది. అయినప్పటికీ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సరైన ఆహార నియమాలు పాటించడం.. వంటి వాటి వల్ల బరువు తగ్గే అవకాశం ఉంది. ఈ క్రమంలో మెనోపాజ్ దశలో బరువు తగ్గాలంటే ఎలాంటి విషయాలు దృష్టిలో ఉంచుకోవాలో తెలుసుకుందాం..

**సమతులాహారం..** మెనోపాజ్ దశలోకి చేరిన మహిళలు బరువు పెరగకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడంతో పాటు సమతులాహారం తీసుకోవడం కూడా ముఖ్యమే. దీనికోసం తాజా పండ్లు, కూర గాయలు, వంటి పోషకాలు ఎక్కువగా లభించే ఆహార పదార్థాల్ని తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే సంబంధత నిపుణులను సంప్రదించి వాళ్ల సలహా మేరకు ఆహారంలో మార్పులు చేసుకుంటే మెరుగైన ఫలితాలు పొందచ్చు.



**వ్యాయామం...** వయసు పైబడే కొద్దీ రకరకాల ఆరోగ్య సమస్యలతో పాటు బరువు పెరగడం కూడా ఒక పెద్ద సమస్యగా మారుతుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశలోకి చేరిన మహిళల విషయంలో పెరిగే బరువుతో పాటు పలు అనారోగ్యాలూ వేధిస్తాయి. వీటి నుంచి విముక్తి పొందాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ఓ మార్గం. ఇంట్లో రోజువారీ పనులతో పాటు ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేయడం, నిపుణుల సలహాతో జిమ్‌లో చేరడం, పలు వ్యాయామాలు చేయడం అవసరం. దీనివల్ల బరువు తగ్గడం మాత్రమే కాదు.. ఆరోగ్య సమస్యలకూ చెక్ పెట్టచ్చు.

**ఒత్తిడి నుంచి విముక్తికి ...** మెనోపాజ్ దశలో చాలామందికి ఎదురయ్యే రకరకాల ఒత్తిళ్ల వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. ఫలితంగా ఈ సమస్యలు బరువు పెరగడానికి దారితీస్తాయి. మరి దీన్నుంచి విముక్తి పొందాలంటే మెడిటేషన్, యోగా.. వంటి శిక్షణ తరగతుల్లో చేరడం ఉత్తమం. దీనివల్ల అటు ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత సొంతమవుతుంది. ఇటు రాత్రుళ్లు నిద్ర కూడా బాగా పడుతుంది. ఫలితంగా బరువు తగ్గచ్చు.

**సంకోచం వద్దు...** కొంతమంది మహిళలు కొన్ని రకాల ఆరోగ్య సమస్యల గురించి డాక్టర్ వద్ద చెప్పడానికి వెనకాడుతుంటారు. మెనోపాజ్ తర్వాత వచ్చే సమస్యల విషయంలోనూ అలాగే చేస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. మీ సమస్యలన్నింటినీ ఎటాంటి సంకోచం లేకుండా చెప్పగలిగినప్పుడే, ఒకవేళ ఈ దశలో అవసరమైతే.. హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ బ్యాలన్సింగ్ థెరపీ.. లాంటి చికిత్సల గురించి వైద్యులు సూచించే అవకాశం ఉంటుంది. ఆయా చికిత్సల వల్ల కూడా మెనోపాజ్ దశలో బరువు పెరగడాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. ❑

# చలికాలంలో స్నానం ఇలా ..

**చలి కాలంలో శరీరాన్ని స్వెటర్లు, క్యాప్‌లతో కప్పేసినా చర్మం పొడిబారి నిర్జీవంగా మారడం, పెదాలు, పాదాల పగుళ్లు, పొడిబారిన జుట్టు వంటి సమస్యలు ఎదురవుతుంటాయి మరి ఇలాంటి వాతావరణ పరిస్థితుల నుంచి మన చర్మాన్ని సంరక్షించుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోక తప్పదు.**

- ఎలాంటి రసాయనాలు లేకుండా సహజమైన పదార్థాలతో తయారు చేసే ఆర్గానిక్ సోప్‌ని మాత్రమే స్నానానికి ఉపయోగించాలి.
- అలాగే గోరు వెచ్చటి నీటిలో కొన్ని చుక్కల కొబ్బరి నూనె వేసుకుంటే చర్మం పొడిబారకుండా ఉంటుంది.
- స్నానం పూర్తయిన తర్వాత టవల్‌తో చర్మాన్ని మృదువుగా తుడవాలి. అదే పనిగా గట్టిగా రుద్దితే చర్మం పాడైపోతుంది.
- ఆ తర్వాత శరీరాన్ని మాయిశ్చరైజ్ చేయాలి.




ఇందుకోసం స్వచ్ఛమైన పాలను ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. ఈ క్రమంలో మృదువైన మస్లిన్ వస్త్రాన్ని తీసుకుని పాలలో ముంచి దానిని చర్మంపై మెల్లగా అద్దాలి. ఆ తర్వాత సుమారు 15 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ❑

# చర్మాన్ని సంరక్షించే మాస్క్!

**బొగ్గు పొడితో (యాక్టివేటెడ్ చార్‌కోల్) తయారుచేసిన కొన్ని పూతలు చర్మాన్ని తాజాగా ఉంచుతాయంటున్నారు నిపుణులు.**


- కాలమేదైనా చాలామందిని జిడ్డు చర్మం ఇబ్బంది పెడుతుంటుంది. ఇలాంటి వారు యాక్టివేటెడ్ చార్‌కోల్‌తో తయారుచేసిన మాస్క్ క్లెన్సర్‌ని వాడితే అతిగా విడుదలయ్యే నూనెలు తొగిపోతాయి. చర్మం మృదువుగానూ మారుతుంది. అలాగే ఈ మాస్క్ క్లెన్సర్ చర్మం సహజ నూనెల్ని కోల్పోకుండా చేస్తుంది.
- వాతావరణంలో ఉండే దుమ్మూ-ధూళి చర్మంపై చేరడం వల్ల స్వేద రంధ్రాలు మూసుకుపోయే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో కొద్ది బొగ్గుపొడి కలిసిన ఫేస్ మాస్క్ ఉపయోగిస్తే అది మృతకణాలను తొలగిస్తుంది. మురికి బయటకు వచ్చేలా చేస్తుంది.



అయితే ఈ మాస్కులు వాడే విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల సలహా మేరకు చర్మ తత్వాన్ని బట్టి ఎంచుకోవాల్సి ఉంటుంది. ❑

# మురికి దువ్వెనకి.. వెనిగర్ !

**దువ్వెనలో మురికి పేరుకుని నల్లగా కనిపిస్తే తప్ప దాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాసే ఉండదు కొందరికి. కానీ ఆ నిర్లక్ష్యం మనకి ఎంత చేటు చేస్తుందో తెలుసా? తల్లో చుండ్రు, ఇన్‌ఫెక్షన్లు రావడానికి ఈ మురికే కారణం. అందుకే ఎప్పటికప్పుడు దువ్వెనలని ఇలా శుభ్రం చేసేకుందాం...**



- బేకింగ్ సోడాలో కాసిని నీళ్లు కలిపి ఈ మిశ్రమంలో దువ్వెనను కనీసం అరగంట నాననివ్వాలి. ఆపై టూత్ బ్రష్‌తో తేలిగ్గా శుభ్రం చేసేయొచ్చు.
- వెడల్పాటి గిన్నెలో కొద్దిగా షాంపూ వేసి, తగినన్ని నీళ్లు కూడా వేసి ఆ నీటిలో హెయిర్ బ్రష్‌ను ఓ ఐదు నిమిషాలు ఉంచాలి. మురికంతా పోయి దువ్వెన శుభ్రపడుతుంది.
- వెనగర్ సహజ క్రిమిసంహారకం. ఒక బౌల్‌లో కొద్దిగా వెనిగర్ వేసి తగినన్ని నీళ్ల కలిపి దువ్వెనలని ఉంచాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడగాలి. వెనిగర్‌కి బదులుగా నిమ్మరసాన్నీ ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. ఇవి మురికిని తొలగించడంతోపాటు చక్కని పరిమళాన్ని కూడా ఇస్తాయి. ❑

# క్రిస్మమస్ స్పెషల్ కుకీస్

## సాఫ్ట్ కుకీస్..



**కావలసినవి :** మైదా-మూడున్నర కప్పులు, వంటసోడా - టీ స్పూను, ఉప్పు-అరటీస్పూను, పంచదార-ఒకటిన్నర కప్పులు, బటర్ కప్పు, గుడ్డు-రెండు, వెనీలా ఎసెన్స్-రెండు టీ స్పూన్లు.

**తయారీ విధానమిలా : ..**

- మైదా, వంటసోడా, ఉప్పుని ఒక గిన్నెలో వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. బటర్‌లోపి పంచదార వేసిక్రీమ్‌లా మారేంతవరకు బీటర్‌తో కలపాలి. తరువాత ఈ క్రీమ్‌ను రెండు గంటలు రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి. రెండు గంటల తరువాత బటర్ క్రీమ్‌లో గుడ్లసొన, వెనీలా ఎసెన్స్, మైదా మిశ్రమం వేసి ముద్దగా కలుపుకోవాలి పిండి ముద్దను రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి.
- రెండు గంటల తరువాత పిండి ముద్దను రొట్టెల్లా వత్తుకోవాలి. ఈ రొట్టెను క్రిస్మమస్ ట్రీ, స్టార్స్, బొమ్మల ఆకారంలో కట్ చేసి బేకింగ్ ట్రేలో పెట్టాలి. కుకీస్ ఆకారాన్ని బట్టి ఫుడ్ కలర్ వేసుకోవచ్చు. ఈ బేకింగ్ ట్రేను 400 డిగ్రీల ఫారిన్ హీట్ వద్ద పదినిమిషాలు బేక్ చేస్తే ఎంతో రుచికరమైన క్రిస్మమస్, సాఫ్ట్‌కుకీస్ రెడీ.

## సుగర్ కుకిస్

**కావలసినవి :** బటర్-పావు కప్పు, క్రీమ్ చీజ్-పావు కప్పు, పంచదార - ఒకటిన్నర కప్పులు, గుడ్లు-రెండు, వెనీలా ఎసెన్స్-ఒకటిన్నర టీస్పూన్లు, బాదం ఎసెన్స్-పావు టీస్పూను, మైదా-రెండున్న కప్పు, కార్న్‌స్టార్చ్-టేబుల్ స్పూను, వంటసోడా-టీస్పూను, ఉప్పు-పావుటీస్పూను, ఎరుపు, పచ్చరంగు కలిపిన పంచదార -గార్నిష్‌కు సరిపడా.

**తయారీ విధానమిలా :.....** ఒక పెద్దగిన్నెలో బటర్, క్రీమ్ చీజ్, పంచదార, గుడ్డుల, వెనీలా, బాదం ఎసెన్స్ వేసి హ్యాండ్ మిక్సర్‌తో ఐదు నిమిషాల పాటు కలపాలి. తరువాత మైదా, ఆర్న్ స్టార్స్, వంటసోడా, ఉప్పు వేసి పిండి ముద్దలా కలపాలి. ఈ పిండి ముద్దను రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి. రెండు గంటల తరువాత తీసి చిన్న చిన్న ఉండలుగా చేసి బేకింగ్ ట్రేలో పెట్టాలి. ఫోర్క్ సాయంతో ఉండపైన ఇంటూ ఆకారంలో ముద్ర పడేటట్లు వత్తాలి. ఇలా అన్నిటినీ వత్తుకున్నాక ఎరుపు, పచ్చరంగు పంచదారను ఈ కుకీస్‌పైన చల్లాలి. ఇప్పుడు బేకింగ్ ట్రేని అవెన్‌లో పెట్టి 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద పదిహేను నిమిషాలు బేక్ చేస్తే సుగర్ కుకీస్ రెడీ. ❑



# ముత్యాలముగ్గు


సి . రాజ్యలక్ష్మి
ఎస్ఆర్ నగర్


14 చుక్కలు
4 వరుసలు
4వరకు సరి చుక్కలు

# ముగ్గులకు ఆహ్వానం

☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి. ☛ పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి. ☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి. ☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి. ☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి. ☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం. ☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ☛ గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.




**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080. మెయిల్ : cheli@vaartha.com


# ఐపిఎల్ వేలంలో రికార్డు బ్రేక్

## రూ.24.75 కోట్లు కొల్లగొట్టిన స్పీడ్‌స్టర్ స్టార్క్

### కమిన్స్‌ను రూ.20.5 కోట్లకు దక్కించుకున్న హైదరాబాద్ సన్‌రైజర్స్







**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ 17వ సీజన్ మినీ వేలంలో ఆస్ట్రేలియా స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్ సంచలనం సృష్టించాడు. దుబాయ్ వేదికగా మంగళవారం జరిగిన 2024 ఐపీఎల్ వేలంలో గత రికార్డులన్నింటినీ స్టార్క్ బద్దలు కొట్టాడు. ఈ లెఫ్టార్మ్ పేసర్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికాడు. 24.75 కోట్ల రూపాయలతో తన సహచరుడు ప్యాట్ కమిన్స్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ వేలంలో ఇప్పటి వరకూ 20.5 కోట్ల రూపాయలతో ప్యాట్ కమిన్స్‌ను రికార్డును తాజాగా స్టార్క్ అధికమించాడు. 2 కోట్ల రూపాయల కనీస ధర ఉన్న ఈ యార్కర్ కింగ్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్, గుజరాత్ టైటాన్స్ నువ్వా నేనా అన్నట్లు పోటీ పడ్డాయి. ఈ రెండు ఫ్రాంచైజీలు తగ్గేదేలే అన్నట్లు స్టార్క్ కోసం ప్రయత్నించాయి. కానీ చివరకు కోల్‌కతా భారీ ధరకు స్టార్క్‌ను కొనుగోలు చేసింది. ఇదే వేలంలో ఆసిస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను 20.50 కోట్ల రూపాయలకు సన్ రైజర్స్ కొనుగోలు చేసింది. 2 కోట్ల రూపాయల బేస్ ప్రైజ్ వద్ద ప్రారంభమైన బిడ్డింగ్‌లో సన్‌రైజర్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు కమిన్స్‌ను దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించాయి. చివరకు ఈ బిడ్డింగ్ నుండి బెంగుళూరు డ్రాప్ అవ్వడం వల్ల కమిన్స్‌ను హైదరాబాద్ సొంతం చేసుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఐపీఎల్ హిస్టరీలోనే అత్యధిక ధరకి కొనుగోలైన ఆటగాళ్లుగా స్టార్క్, కమిషన్స్ నిలిచారు. కాగా వీరిద్దరూ ఆస్ట్రేలియా బౌలర్లే కావడం విశేషం. మరోపక్క న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ కూడా తొలిసారి వేలంలోనే భారీ ధరకు అమ్ముడయ్యాడు. అతడిని చెన్నై సూపర్ కింగ్స్ 14 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో మిచెల్ అద్భుతమైన ప్రదర్శన కనపర్చాడు. 9 ఇన్నింగ్స్‌లో 60 సగటుతో 552 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో టాప్ 5 భారీ కొనుగోళ్లలో స్టార్క్, కమిన్స్ కాకుండా ఇంగ్లాండ్‌కు చెందిన శామ్ కరన్ 18.50 కోట్ల రూపాయలతో పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేయగా, ఆస్ట్రేలియాకు చెందిన కామెరూన్ గ్రీన్‌ను 17.50 కోట్ల రూపాయలకు ముంబాయి ఇండియన్స్, ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ స్టోక్స్‌ను 16.25 కోట్ల రూపాయలకు చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకున్నాయి. అలాగే భారత్‌కు చెందిన హర్షల్ పటేల్‌ను 11.75 కోట్ల రూపాయలతో పంజాబ్ కింగ్స్, వెస్టిండీస్‌కు చెందిన అల్జారి జోసెఫ్‌ను 11.50 కోట్ల రూపాయలకు బెంగుళూరు రాయల్ ఛాలెంజర్స్ వేలంలో పాడుకున్నాయి. కాగా యువ ఆటగాళ్లు సమీర్ రిజ్వి, శుభమ్ దూబేలు జాక్ పాక్ కొట్టారు. జాతీయ జట్టుకు ఇంత వరకూ ఆడని ఈ అన్‌క్యాప్డ్ ప్లేయర్స్‌ను వేలంలో ఎవరూ ఊహించని ధర దక్కించుకున్నారు. ఫినిషర్ అయిన శుభమ్ దూబేను రాజస్థాన్ రాయల్స్ 5.8 కోట్ల రూపాయలతో దక్కించుకోగా, సమీర్ రిజ్వీని చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా 8.4 కోట్లతో సొంతం చేసుకుంది. దేశవాళీలో విదర్భకు ఆడే శుభమ్ దూబే ఎడమ చేతి వాటం బ్యాటర్‌గా గుర్తింపు ఉంది. ఫినిషర్‌గా గుర్తింపు దక్కించుకున్న దూబేను దక్కించుకోవడానికి రాజస్థాన్ రాయల్స్‌తో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్‌లు పోటీ పడ్డాయి. అయినా చివరకు రాయల్స్ అతడిని పాడుకుంది. అన్ క్యాప్డ్ బ్యాటర్ల జాబితాలో 20 లక్షల రూపాయల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన దూబే ఏకంగా 5.8 కోట్ల రూపాయలు దక్కించుకోవడం గమనార్హం. అతడి కనీస ధరకు ఇది 29 రెట్లు అధికం. మిడిలార్డర్‌లో మెరుపులు మెరిపించే దూబే ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో ఏడు ఇన్నింగ్స్‌లో 221 పరుగులు చేశాడు. ఇక ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన రిజ్వీ కోసం చెన్నై, గుజరాత్‌లు పోటీ పడ్డాయి. అన్‌క్యాప్డ్ లిస్ట్‌లో ఉన్న రిజ్వీ కూడా 20 లక్షల రూపాయలతో బరిలోకి దిగి ఏకంగా 8.4 కోట్ల రూపాయల ధర దక్కించుకున్నాడు. రిజ్వీ కోసం ఢిల్లీ కూడా పోటీలోకి వచ్చినా ఆల్ రౌండర్ కోసం చూస్తున్న సీఎస్‌కే అతడి కోసం భారీ ధరకు కూడా వెనుకాడ లేదు. ఇటీవలే ముగిసిన యూపీ టీ 20 లీగ్‌లో 9 ఇన్నింగ్స్‌లోనే 455 పరుగులు చేశాడు. అదే విధంగా వెస్టిండీస్ ఆటగాడు రోవ్‌మన్‌ను 7.4 కోట్ల రూపాయలకు ఢిల్లీ క్యాపిటల్స్, ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్‌ను 6.80 కోట్ల రూపాయలకు హైదరాబాద్ సన్‌రైజర్స్, భారత్ ఆటగాడు ఉమేశ్‌యాదవ్‌ను 5.8 కోట్ల రూపాయలకు గుజరాత్ టైటాన్స్, దక్షిణాఫ్రికాకు చెందిన గెరాల్డ్ కోయెట్జీను 5 కోట్ల రూపాయలకు ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది. అలాగే ఇంగ్లాండుకు చెందిన క్రిస్ వోక్స్‌ను 4.2 కోట్ల రూపాయలకు పంజాబ్ కింగ్స్, హ్యారీ బ్రూక్‌ను 4 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్, భారత్‌కు చెందిన శార్దూల్ ఠాకూర్‌కు 4 కోట్ల రూపాయలతో చెన్నై సూపర్ కింగ్స్, న్యూజిలాండ్ రచిన్ రవీంద్రను 1.8 కోట్ల రూపాయలకు చెన్నై సూపర్ కింగ్స్ వేలంలో దక్కించుకున్నాయి.

# వార్నర్‌ను బ్లాక్ చేసిన సన్ రైజర్స్

## అభిమానుల ఆగ్రహం




**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ అభిమానులంతా వార్నర్ బాయ్ అని పిలుచుకునే ఈ ఆసిస్ ఓపెనర్‌ను సన్ రైజర్స్ తన ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఖాతాలలో బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని స్వయంగా వర్నేరే స్క్రీన్ షాట్స్ తీసి మరీ వెల్లడించాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఏకైక ఇండియన్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీని అందించిన డేవిడ్ వార్నర్‌కు మరో అవమానం జరిగినట్లయింది. దీంతో హైదరాబాద్ అభిమానులు ఈ ఫ్రాంచైజీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2021లో అతడిన కెప్టెన్సీ నుండి తప్పించి దారుణంగా అవమానించిన హైదరాబాద్ సన్స్ రైజర్స్ మరోసారి ఇప్పుడు అదే పనిచేసింది. అసలేం జరిగిందనేఇ తెలుసుకుంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలం-2024 సందర్భంగా ఆసీస్ సూపర్ స్టార్స్ పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్‌లు భారీ ధర దక్కించుకున్న విషయం తెలిసిందే కమిన్స్‌కు 20.50 కోట్ల రూపాయలు వెచ్చించిన హైదరాబాద్ సన్ రైజర్స్ ట్రావిస్ హెడ్‌కు 6.8 కోట్ల రూపాయలకు పెట్టింది. ఈ ఇద్దరికీ శుభాకాంక్షలు చెప్పేందుకు గాను వార్నర్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాలని చూశాడు. కానీ సన్ రైజర్స్ మాత్రం వార్నర్‌ను బ్లాక్ చేసింది. సన్ రైజర్స్ తనను బ్లాక్ చేసిందని స్క్రీన్ షాట్స్ షేర్ చేస్తూ ట్రావిస్ హెడ్ షేర్ చేసిన పోస్టును రీపోస్ట్ చేయాలని ప్రయత్నిస్తే సన్ రైజర్స్ నన్ను బ్లాక్ చేసిందని ట్విట్టర్ వేదికగా వెల్లడించాడు. వార్నర్ ఈ పోస్టు చేసిన వెంటనే అతడి అభిమానులు హైదాబాద్ ఫ్రాంఛైజీపై తీవ్ర ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం వార్నర్‌ను సారధిగా తప్పించిన అతడిని అవమానించింది చాలక ఇప్పుడు ఇలా కూడా చేసి సన్ రైజర్స్ మరింత దిగజారిందని మండిపడుతున్నారు. తమ జట్టుకు ఆడి ట్రోఫీ కూడా అందించిన సారధిపై ఆ జట్టుకు ఏ మాత్రం గౌరవం లేదని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.


# బౌలర్లకు అనుకూలంగా క్రికెట్‌లో కొత్త రూల్

## బ్యాట్, బంతి మధ్య రసవత్తర పోరు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** టీ 20 క్రికెట్ అంటే సాధారణంగా బౌండరీల వర్షం కురుస్తుంది. ఎంతటి బౌలర్ అయినా 20 ఓవర్ల ఆటలో బ్యాటర్లపై ఆధిపత్యం చూపించడం చాలా అరుదు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అయితే బ్యాటర్ల దెబ్బకు బౌలర్లు బలవ్వాల్సిందే. ఫ్రీ హిట్, పవర్ ప్లే అంటూ బ్యాటర్లకు ఎన్నో అనుకూల మార్పులు చేయడం బౌలర్ల పాలిట శాపంగా మారింది. అయితే బౌలర్లకు ఊరటనిస్తూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) ఒక కొత్త రూల్‌ను ప్రతిపాదించింది. ప్రధానంగా బ్యాట్, బంతి మధ్య పోరు రసవత్తరంగా మార్చే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఇకపై ఒక ఓవర్లో ఫాస్ట్ బౌలర్లకు రెండు బౌన్సర్లు సంధించేందుకు అనుమతించారు. ఇప్పటి వరకూ ఫాస్ట్ బౌలర్లు క్రికెట్‌లో ఒక ఓవర్లో ఒక్క బౌన్సర్ మాత్రమే వేసే నిబంధన ఉంది. ఈ ఏడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ప్రతీ ఓవర్‌లో రెండు బౌన్సర్లకు చాన్స్ ఇచ్చారు. ఈ ప్రయోగాత్మక నిబంధన విజయవంతం కావడంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024కు ఈ నిబంధన కొనసాగనుందని బారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు స్పష్టం చేసింది. కాగా ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఇంపాక్ట్ రూల్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఫిట్ నెస్ లేని ఆటగాళ్లతో పాటు, విశ్రాంతి కావాలనుకున్న వారికీ ఈ రూల్ బాగా కలిసొచ్చింది. అయితే ఈ నిబంధన కారణంగా ఆల్ రౌండర్లకు అవసకాలు రావట్లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మరి ఓవర్‌కు రెండు బౌన్సర్ల నిబంధన బౌలర్లకు మారుతుందో లేదో చూడాల్సి ఉంది.

# అంతరిక్షం నుంచి తొలిసారి విడియో ప్రసారం

## లేజర్ కమ్యూనికేషన్‌తో సాధ్యం చేసిన నాసా!



**వాషింగ్టన్, డిసెంబర్ 19:** అంతరిక్ష పరిశోధనల్లో నాసా కీలక పురోగతిని సాధించింది. లేజర్ కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా అంతరిక్షం నుంచి తొలి అల్ట్రా హెచ్‌డీ వీడియోను భూమికి పంపింది. సుమారు 31 మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి ఈ వీడియో ప్రసారం కావడం విశేషం. ఇది భూమి, చంద్రుడి మధ్య దూరం కంటే 80 రెట్లు ఎక్కువ 15 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో అంతరిక్షంలోని వ్యోమనౌకలో ఉన్న టాటర్స్ అనే పిల్లి లేజర్ లైట్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. డీప్‌స్పేస్ ఆప్టికల్ కమ్యూనికేషన్ ప్రయోగం లో భాగంగా ఈ వీడియోను ప్రసారం చేసినట్లు ట్వీట్ చేసింది. ఈ సాంకేతికత ద్వారా భవిష్యత్తులో అంతరిక్షం నుంచి భూమి మీదకు డేటా, ఫొటో/వీడియోలు పంపేందుకు మానవుల అంగారక యాత్రకు ఉపయోగపడుతుందని తెలిపింది. అంతరిక్షంలో అంగారక -గురు గ్రహాల మధ్య ఉంటూ సూర్యుని కక్ష్యలో తిరుగుతున్న గ్రహ శకలం పైకి ఈ ఏడాది అక్టోబరులో నాసా సైక్లీ అనే వ్యోమనౌకను పంపింది. కొద్ది రోజుల క్రితం దీనిలో ట్రాన్సీవర్ భూమి మీదకు విజయవంతంగా లేజర్ సంకేతాన్ని పంపింది. వ్యోమనౌక నుంచి ఎన్‌కోడెడ్ ఇన్‌ఫ్రారెడ్ సిగ్నల్‌ను అమెరికాలోని శాన్ డియాగో కంటీలో ఉన్న కాల్‌టెక్ పలోమర్ అబ్జర్వేటరీ కేంద్రంలోని హాలే టెలిస్కోప్ అందుకుంది. ఆ తర్వాత దానిని కాలిఫోర్నియాలోని నాసా జెట్ ప్రొపల్షన్ పరిశోధనా కళాశాలకు పంపింది. అక్కడ వీకీడ్ చేసినట్లు డీకోడ్‌చేసినట్లు జేపీఎల్ ప్రాజెక్ట్ మేనేజర్ బిల్ క్లిప్ స్టేయిన్ తెలిపారు. దీంతో మిలియన్ మైళ్ల దూరం నుంచి బ్రాండ్ బ్యాండ్ వీడియోలను ప్రసారం చేయాలన్న తమ లక్ష్యం నెరవేరిందని వెల్లడించారు.

# 255 సార్లు ట్రాఫిక్ ఉల్లంఘించిన స్కూటీ!

## రూ. 1.34 లక్షల జరిమానా

**బెంగళూరు, డిసెంబరు 19:** వాహనాలు రోడ్డు ఎక్కుతున్నాయంటే చాలు.. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారిని ట్రాఫిక్ పోలీసులు నిఘా వేసి మరీ పట్టుకుంటారు. తమ వద్ద ఉన్న కెమెరాలతో నెంబర్ ప్లేట్లను క్లిక్‌మనించి చలాన్లు వేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే వాహనదారులు కూడా ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకునేందుకు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే ఓ వ్యక్తి మాత్రం ఏకంగా 255 సార్లు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. దీంతో అతడి స్కూటీపై భారీగా జరిమానాలు విధించారు. ఎంతలా అంటే ఆ స్కూటీ మీద ఉన్న ట్రాఫిక్ చలాన్ల మొత్తం చూసి పోలీసులే నోరెళ్ల బెట్టారు. ఎందుకంటే 255 చలాన్లకు మొత్తంగా రూ. 1.34 లక్షల జరిమానాలు వేశారు. ఈ సంఘటన కర్ణాటక రాష్ట్రంలో జరిగింది. బెంగళూరుకు చెందిన ఎలుమలై అనే వ్యక్తి పేరుమీద ఉన్న స్కూటీ గత రెండేళ్ల నుంచి 255 సార్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించింది. ఇందుకు ఆ వ్యక్తికి బెంగ ళూరు ట్రాఫిక్ పోలీసులు రూ. 1.34 లక్షల జరిమానా విధించారు. అయితే ఇటీవల పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల లెక్క తీసిన బెంగళూరు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సెంటర్.. ఈ వ్యక్తిపై నమోదైన చలాన్లను చూసి ఖంగుతిన్నారు. దీంతో వెంటనే బకాయిలు చెల్లించాలని ఎలుమలైకి నోటీసులు జారీ చేశారు.

# ఆర్థిక వ్యవస్థలను కుదిపేసిన ద్రవ్యోల్బణం!




**ముంబై, డిసెంబరు 19:** కేవలం భారత ఆర్థిక వ్యవస్థను మాత్రమే కాకుండా యావత్ ప్రపంచాన్ని ద్రవ్యోల్బణం కుదిపేసింది. ప్రజలు కూడా పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణ భారాన్ని మోశారు. అక్టోబరులో నాలుగు నెలల కనిష్ఠ స్థాయి అయిన 4.8శాతానికి పడిపోయింది. అయితే నవంబర్‌లో భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం పుంజుకుని 5.55 శాతానికి పెరిగింది. ముఖ్యంగా ఈ నెలలో ఆహార ద్రవ్యోల్బణం 8.70శాతంగా నమోదైంది. టోకు ద్రవ్యోల్బణం నవంబరులో పెరుగుదలకు యంత్రాలు, ఖనిజాలు, ఆహార వస్తువులతో పాటు ఇతర రంగాలు దోహదపడినట్లు ఇటీవల వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపింది. రిటైల్ ద్రవ్యోల్బణం కాకుండా ఆహార ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 2.53 శాతం నుంచి నవంబర్‌లో 8.18శాతానికి పెరిగింది. అంతే కాకుండా ఉల్లిపాయల ద్రవ్యోల్బణం నవంబర్‌లో 101.24శాతానికి పెరిగింది. వరి, పండ్ల ద్రవ్యోల్బణం వరుసగా 10.44 శాతం, 8.37శాతంగా ఉంది. నవంబర్‌లో బంగాళదుంపల ద్రవ్యోల్బణం 27.22శాతం వద్ద తక్కువగా ఉంది. ప్రస్తుతం దేశంలో రిటైల్ ఆహార ధరల కంటే హోల్‌సేల్ ఆహార ధరలలో పెరుగుదల ఎక్కువగా ఉందని బార్క్లేస్ పేర్కొంది. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ద్రవ్యోల్బణం ప్రజల జీవన వ్యయాన్ని ప్రభావితం చేసింది. దీని కారణంగా తరచుగా వస్తువులు, సేవల ధరలుపెరుగుదల నమోదైంది. తద్వారా ప్రజలు, కుటుంబాల జీవన వ్యయాలు అనూహ్యంగా పెరుగుతుంది. అలాగే వారి కొనుగోలు స్తోమత తగ్గుతుంది. పెరుగుతున్న ఇంధన ధరలు నేరుగా వస్తువులు, సేవల ధరలను పెంచడం ద్వారా ద్రవ్యోల్బణానికి దోహదం చేస్తాయి. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా వేతనాలు పెరగకపోతే ప్రజలు ఇబ్బందిపడతారని నిపుణులు అంటున్నారు.

# జెఎస్ లాజిస్టిక్స్ లిస్టింగ్ అదుర్స్




**ముంబై, డిసెంబరు 19:** లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ సొల్యూషన్ ప్రొవైడర్ ఎస్జె లాజిస్టిక్స్ ఐపిఒ మంగళవారం స్టాక్ మార్కెట్లలో విజయవంతంగా జాబితా చేయబడింది. ఈ క్రమంలో కంపెనీ గొప్ప లిస్టింగ్ నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ షేర్ల ఇష్యూ ధర కంటే 40 శాతం ప్రీమియం రేటు రూ.175 వద్ద ఎన్ఎస్ఇలో జాబితా చేయబడ్డాయి. లిస్టింగ్ అయిన వెంటనే స్టాక్ రూ.181 రేటుకు చేరాయి. అయితే ఐపిఒ లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే ఇన్వెస్ట ర్లు లాభాల స్వీకరణ కోసం అమ్మకాలకు దిగడంతో స్టాక్ ధర 4శాతం మేర తగ్గించి రూ.167.50 వద్దకు చేరుకుంది. ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఐపిఒ డిసెంబరు 12న ప్రారంభమై డిసెంబరు 14న ముగిసింది. ఈ క్రమంలో ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందనను పొందింది. బిడ్డింగ్ చివరి రోజున ఇష్యూ 316 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడి మంగళవారం ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో జాబితా చేయబడ్డాయి. దీని ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.48 కోట్లను సమీకరించింది. ఇష్యూ కోసం ప్రైస్ బ్యాండ్ ధరను 121-125 రూపాయలుగా కంపెనీ నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించింది. జెఎస్ లాజిస్టిక్స్ అనేది లాజిస్టిక్స్, సరఫరా గొలుపు పరిష్కారాలను అందించే వ్యాపారంలో నిమగ్నమైన మల్టీ మోడల్ ట్రాన్స్ పోర్ట్ ఆపరేటర్. సంస్థ ముఖ్య సేవల్లో ఫ్రైట్ ఫార్వార్డింగ్, కస్టమ్ క్లియరెన్స్, రవాణా నిర్వహణ సేవలు ఉన్నాయి. పైగా కంపెనీకి రెండు సబ్సిడరీ కంపెనీలు కూడా ఉన్నాయి.

# బియ్యం ధరలపై కేంద్రం కీలక నిర్ణయం..



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** బియ్యం ఎగుమతులపై కేంద్రం గతంలోనే ఆంక్షలు విధించింది. అయినా అంతకంతకూ పెరుగుతూ పోతున్న బియ్యం ధరలు సామాన్యుడికి షాక్ ఇస్తూనే ఉన్నాయి. ఈ పరిస్థితిని కంట్రోల్ చేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. బియ్యం రిటైల్ ధరను తక్షణమే తగ్గించాలని రైస్ ఇండస్ట్రీ అసోసియేషన్లను కేంద్రం ఆదేశించింది. బాస్మతీయేతర బియ్యం ధరలను సమీక్షించడానికి ప్రజా పంపిణీ శాఖ కార్యదర్శి సంజీవ్ చోప్రాను రంగంలోకి దింపింది. రైస్ ప్రాసెసింగ్ పరిశ్రమ ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ ఖరీఫ్‌లో మంచి దిగుబడి, ఎఫ్‌సిఐలో పుష్కలంగా నిల్వలు, ఎగుమతులపై పరిమితులు ఉన్నప్పటికీ బియ్యం ధరల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా బియ్యం వార్షిక ద్రవ్యోల్బణం దాదాపు 12శాతానికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశీయ మార్కెట్లో ధరలను సరైన స్థాయికి తగ్గించాలని కోరారు. ఈ ప్రయోజనాన్ని త్వరితగతిన వినియోగదారులకు అందచేయాలని సూచించారు. అదే సమయంలో లాభార్జనపై ఆచితూచి వ్యవహరించాలన్నారు. ఈ మేరకు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. తగినంత స్థాయిలో నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉన్నట్లు రైస్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ఎఫ్‌సిఐ స్పష్టం చేసింది. ఒఎంఎస్ఎస్ కింద రిజర్వ్ ధర కిలో 29 చొప్పున అందచేయగలమని వెల్లడించింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సహేతుకమైన మార్జిన్‌తో వినియోగదారులకు విక్రయించేలా చర్యలు చేపట్టాలని కోరింది. తద్వారా రాబోయే రోజుల్లో బియ్యం ధరలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, డిసెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన మిశ్రమ సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజందా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. రిలయన్స్, ఐటీసీ, నెస్లే ఇండియా వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 122.10 పాయింట్లు పెరిగి 71,437.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 34.45 పాయింట్లు పెరిగి 21,453.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.18గా ఉంది. నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. విప్రో, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మెటల్, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ఎఫ్ఎంసిజి వంటి షేర్లు రాణించగా, ఆయిల్, కేపిటల్ గూడ్స్, రియాల్టీ, ఐటి షేర్లు డీలాపడ్డాయి. దివాలా పరిష్కార ప్రక్రియలో ఉన్న విమానయాన సంస్థ గోఫస్ట్‌ను కొనుగోలు చేసేందుకు స్పైస్‌జెట్ ఆసక్తి చూపుతున్నట్లు ఆ సంస్థ ధృవీకరించింది. దీంతో మంగళవారం కూడా ఆ కంపెనీ షేర్లు లాభపడ్డాయి.

# వాణిజ్యం

# రెండవ డివిడెండ్‌ను ప్రకటించిన వేదాంత



**ముంబై, డిసెంబరు 19:** వేదాంత సంస్థ తాజాగా రెండవ మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. ఇన్వెస్టర్లకు కంపెనీ ఒక్కో షేరుపై ఏకంగా రూ.11 చొప్పున డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. దీని కోసం రికార్డు తేదీని ఫిక్స్ చేసింది. కంపెనీ చేసిన అతిపెద్ద ప్రకటనతో సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి స్టాక్ 1.34 శాతం పెరిగి రూ.260.60 వద్ద ఉంది. అయితే మంగళవారం ఎన్ఎస్ఇలో రూ.262.40 వద్ద స్టాక్ ట్రేడింగ్ కొనసాగించింది. కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం డిసెంబరు 18న మార్కెట్ ముగిసిన తర్వాత అర్హత గల పెట్టుబడిదారులకు రూ.1 ముఖ విలువ కలిగిన షేర్‌పై 1100శాతం డివిడెండ్ ఇవ్వబడనుంది. రెండవ మధ్యంతర డివిడెండ్ కోసంకంపెనీ డిసెంబరు 27, 2023ను రికార్డ్ డేట్‌గా నిర్ణయించింది. అంటే ఈ తేదీ నాటికి షేర్లు కలిగి ఉన్న అర్హులైన ఇన్వెస్టర్లకు డివిడెండ్ సొమ్ము చెల్లించబడుతుంది. దీనికి ముందర మే నెలలో కంపెనీ తన పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.18.50 డివిడెండ్ చెల్లించింది. పైగా ఏప్రిల్ నెలలో అర్హత గల ఇన్వెస్టర్లకు రూ.20.50 డివిడెండ్ ఒక్కో షేరుపై ప్రకటించింది. అంటే మొత్తంగా ఈ యేడాది ఇప్పటి వరకు కేవలం డివిడెండ్ రూపంలోనే ఒక్కో షేరుపై కంపెనీ రూ.50 పెట్టుబడిదారులు అందుకున్నారు. గత నెలలో వేదాంత షేరు ధరలు దాదాపు 9శాతం పెరిగాయి. అలాగే గత యేడాది కాలంలో ఈ షేరు 17శాతం పడి పోయింది. అయిదేళ్లలో వేదాంత కేవలం 30శాతం రాబడిని ఇవ్వడంలో విజయం సాధించింది. వేదాంతా యేడాది గరిష్ట ధర 340.75 రూపాయలుగా ఉండగా, యేడాది కనిష్ట ధర 207.85 రూపాయలుగా ఉంది.

# ‘గోఫస్ట్’ ఎయిర్‌లైన్స్‌పై స్పైస్‌జెట్ ఫోకస్




**ముంబై, డిసెంబరు 19:** బడ్జెట్ విమానసేవల సంస్థ గోఫస్ట్ నగదు కొరతతో ఈ యేడాది గ్రౌండ్ అయిన సంగతి విదితమే. అయితే దీనిని కొనుగోలు చేసేందుకు తాజాగా స్పైస్‌జెట్ చూస్తున్నట్లు మంగళవారం స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. బలమైన విమానయాన సంస్థను నిర్మించడంలో ఈ కొనుగోలు సహాయపడుతుందని స్పైస్‌జెట్ భావిస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ ఆర్థిక స్థితిని బలోపేతం చేసేందుకు అనుకూలంగా 270 మిలియన్ డాలర్ల మూలధనాన్ని సేకరించేందుకు డైరెక్టర్ల బోర్డు కూడా ఆమోదం తెలిపింది. ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్ల సరఫరాలో సమస్యల కారణంగా గో ఫస్ట్ మే 3 నుంచి విమాన సేవలను నిలిపి వేసింది. కంపెనీ ప్రస్తుతం దివాలా పరిష్కార ప్రక్రియను కొనసాగిస్తోంది. ఈ క్రమంలో స్పైస్‌జెట్ కాకుండా మరో రెండు సంస్థలు గో ఫస్ట్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తిని కనబరిచినట్లు వెల్లడైంది. వీటిలో ఆఫ్రికాకు చెందిన సఫ్రిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, షార్జాకు చెందిన స్పైవన్ ఉన్నాయి. గతంలో గోఫస్ట్ దివాలా ప్రక్రియ కింద ఆఫర్ చేయడానికి గడువు 22 నవంబరు 2023న ముగిసింది. అయితే ఇచ్చిన గడువు సమయంలో ఎవరూ గోఫస్ట్‌ను కొనుగోలుచేసేందుకు ఆసక్తి చూపలేదు. గడువు ముగిసిన తర్వాత రుణదాతలకు గడువును పొడిగించడానికి లేదా లిక్విడేషన్ మార్గంలో కొనసాగడానికి రెండు ఆప్షన్లు ఉన్నాయి. అయితే ఇప్పుడు స్పైస్‌జెట్ దీనిపై ఆసక్తి చూపింది. ఈ వార్తల నేపథ్యంలో గత రెండు రోజులుగా కంపెనీ షేర్లు 29శాతానికిపైగా పెరిగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.